PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 91 | విజయవాడ, ఆదివారం 3 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 3 November 2024 | Rs

అమెరికా అధ్యక్ష ఎన్నికలు- విజేత ఎవరో!

- ఎన్నికల ప్రక్రియ సంక్లిష్టం

4

సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం

- రెండేళ్ల తర్వాత కదిలిన పడవ

2

క్షమించు తల్లీ ...!

తిరుపతిలో మంటగలిసిన మానవత్వం

మూడేళ్ల చిన్నారిని కబళించిన మగోన్మాదం

పోలీసుల అదుపులో సుశాంత్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ (తిరుపతి జిల్లా)

తెల్లనివన్నీ పాలు కావని ఆ చిన్నారికి ఏం తెలుసు ? మురిపించే మాటల వెనుక మాటేసిన తోడేళ్లుంటాయని అర్థం చేసుకునే వయసు అసలే కాదు! మబ్బు పడితే... చినుకు రాలితే తన కోసమేనని మైమరిచిపోయే అభం.. శుభం తెలియని పసితనం! రోజూ ఆడుకునే మామే కదా అనుకుంది! కన్ను మిన్నూ కానని మగోన్మాదం కాటేస్తుందని ఆ మూడేళ్ల అమాయకత్వానికి ఎలా తెలుస్తుంది? ఇప్పుడేమనుకుని ఏం లాభం! రాష్ట్రంలో పెచ్చుమీరుతున్న పైశాచిక సంస్కృతికి మరో చిన్నారి బలైపోయింది. పోలీసులు.. చట్టాలు.. శిక్షలు, కన్నీటి రోదనలు... పరిహార ప్రకటనలు ఏవైనా, ఎన్నైనా తెగిపోయిన జీవితాన్ని మళ్లీ అతికించగలవా? 'గుండెలు పగిలేలా రోదిస్తున్న ఆ తల్లిదండ్రులకు ఊరటనియ్యగలవా? ' ఈ దుస్థితికి కారణమెవరని'... మట్టిపొరలను చీల్చుకుని ఆ చిన్నారి నిలదీస్తే ఏం జవాబుచెబుతాం? 'క్షమించు తల్లీ...' అన్న మాట తప్ప!

పుత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, నాయకులు

అడ్డూ, అదుపు లేకుండా రాష్ట్రంలో సాగుతున్న అమానుష కాండ కొనసాగింపునకు ఈసారి తిరుపతి జిల్లా వేదికైంది. ఆ జిల్లాలోని వడమాలపేట మండలం ఎఎంపురం (అబ్బికండ్రిగ) పంచాయతీ యానాది కాలనీలో ఈ ఘోరం చోటుచేసుకుంది. ఇంటి దగ్గర ఆడుకుంటున్న మూడు సంవత్సరాల చిన్నారిని 'చాక్లెట్ కొనిస్తా...' అంటూ తీసుకెళ్లి అత్యాచారం చేసి, ఉపిరి తీసిన దారుణ సంఘటన ఇది! రోజూ ఆ చిన్నారితో ఆడుకునే సమీప బంధువే ఈ ఘోరానికి పాల్పడ్డాడని తేలడంతో స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. బతకడానికి పొట్ట చేతపట్టుకుని వలస వచ్చిన వారిలో మృతి చెందిన చిన్నారి తల్లిదండ్రుల కుటుంబం కూడా ఒకటి! తల్లిదండ్రులు పనులకు వెళ్లినప్పుడు ఇరుగు, పొరుగు వారు పిల్లలను చూసుకోవడం సహజమే! శుక్రవారం మధ్యాహ్నం పనికోసం బయటకెళ్లిన తల్లిదండ్రులు తమ చిన్నారిని అలాగే ఇంటి దగ్గరే వదిలివెళ్లారు. ఇంత ఘోరం జరుగుతుందని ఏమాత్రం అనుమానమున్నా అలా వదిలివెళ్లే వారు కాదేమో! ఇంటి దగ్గరే ఆడుకుంటున్న ఆ పసిపాపను సుశాంత్ అలియాస్ నాగరాజు (21) అనే యువకుడు 'చాక్లెట్ కొనిస్తా' అంటూ తనతో తీసుకెళ్ళాడు. సమీప బంధువే కావడం, ఇరుగు పొరుగు వారికి కూడా బాగా తెలిసిన వాడే కావడంతో ఎవరికీ అనుమానం రాలేదు. అయితే, చిన్నారి ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెతుకులాట ప్రారంభించారు. రాత్రంతా గాలించినా ఫలితం కనిపించలేదు. దీంతో భోరుమంటూ పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల విచారణలో సుశాంత్ ఆ చిన్నారిని తీసుకెళ్లిన విషయం తెలిసింది. ఏమీ తెలియనట్టు ఇంటి వద్ద ఉన్న అతనిని శనివారం ఉదయం అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో గుండెలు పగిలే ఘోరం వెలుగులోకి వచ్చింది! సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడినట్టు, బాధ భరించలేక ఆ చిన్నారి ఏడుస్తుంటే, అందరికీ చెప్పేస్తుందని భయపడి ప్రాణం కూడా తీసినట్లు సుశాంత్ చెప్పినట్లు జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు విలేకరులకు తెలిపారు. ఊపిరి ఆగిందని మిగతా 7లో

ఎంపీల హక్కుల ఉల్లంఘన ఆపండి

- సిపిఎం డిమాండ్

న్యూఢిల్లీ : పార్లమెంట్ సభ్యుల హక్కుల ఉల్లంఘనను ఆపాలని సిపిఎం డిమాండ్ చేసింది. పార్టీ పొలిట్‌బ్యూరో శనివారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేస్తూ, వెనిజులా రాజధాని కారకస్‌లో ఫాసిజానికి వ్యతిరేకంగా పార్లమెంటేరియన్ల ఫోరం కార్యక్రమానికి హాజరయ్యేందుకు గానూ సిపిఎం రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి.శివదాసన్‌కు రాజకీయ అనుమతిని నిరాకరించిన కేంద్ర ప్రభుత్వ చర్యను పొలిట్‌బ్యూరో ఖండించింది. పాలక పార్టీ అభిప్రాయాలకు అనుగుణంగా లేని వాణిని అణచివేసేందుకు జరిగిన యత్నమే ఇది అని విమర్శించింది. వెనిజులా నేషనల్ అసెంబ్లీ నిర్వహిస్తున్న పార్లమెంటేరియన్ల ఫోరం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా సిపిఎంకు వెనిజులా పార్లమెంట్ నుండి ఆహ్వానం అందింది. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు డాక్టర్ వి.శివదాసన్‌ను పార్టీ నామినేట్ చేసింది. ఈ కార్యక్రమంలో పలు దేశాలకు చెందిన పార్లమెంటేరియన్లు పాల్గొంటున్నారు.

ఎఫ్‌సిఆర్ఎ అనుమతి లభించినా విదేశాంగ శాఖ, శివదాసన్‌కు రాజకీయ అనుమతిని నిరాకరించడం తీవ్ర విచారకరమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇది ఒక పార్లమెంట్ సభ్యునిగా ఆయనకు గల హక్కులను ఉల్లంఘించడమేనని విమర్శించింది. రాజకీయ వివక్ష విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని సిపిఎం విమర్శించింది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా లేని వ్యక్తులు తమ అభిప్రాయాలు తెలియజేయకుండా వారి నోరు నొక్కడమే కాగలదని పేర్కొంది. ఈ అంశం ప్రతిపక్షాలకు, పార్లమెంట్ సభ్యులకు తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

విదేశాంగ మంత్రికి సిపిఎం ఎంపి లేఖ

నవంబరు 4-6 తేదీల్లో కారకస్‌లో జరిగే కార్యక్రమానికి తనకు రాజకీయ అనుమతి నిరాకరించడంపై ఎంపి వి.శివదాసన్ విదేశాంగ మంత్రి జై శంకర్‌కు ఒక లేఖ రాశారు.

'యురేనియం' వద్దు!

రాస్తారోకో చేస్తున్న ప్రజలు

- కప్పట్రాళ్లలో భారీ రాస్తారోకో
- జెఎసి ఆధ్వర్యంలో కదిలిన ప్రజలు
- ఎంఎల్ఎ మద్దతు.... బైఠాయింపు
- టిడిపి, వైసిపి నేతల గృహ నిర్బంధం

ప్రజాశక్తి- దేవనకొండ (కర్నూలు జిల్లా)

యురేనియం తవ్వకాల వ్యతిరేక నినాదాలతో కర్నూలు జిల్లాలోని కపట్రాళ్ల శనివారం మారుమ్రోగింది. తవ్వకాలకు వ్యతిరేకంగా జెఎసి ఆవిర్భవించిన 24 గంటల్లోపే ఇచ్చిన పిలుపునకు పరిసర ప్రాంతాల్లోని 12 గ్రామాల ప్రజలు భారీగా స్పందించారు. కప్పట్రాల గ్రామం స్టేజి వద్ద కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిపై నిర్వహించిన రాస్తారోకో, బైటాయింపులు పెద్ద ఎత్తున కదిలారు. ప్రతి గ్రామంనుండి యురేనియం వ్యతిరేక నినాదాలు చేస్తూ గుంపులు,గుంపులుగా స్టేజి వద్దకు చేరుకున్నారు. వీరిని గ్రామాల్లోనే అడ్డుకోవడానికి పోలీసులు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. మరోవైపు పలువురు ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్ట్ చేశారు. సర్పంచ్‌లను గ్రామాల్లోనే అడ్డుకున్నారు. వైసిపి నాయకులతో పాటు, పలువురు టిడిపి నాయకులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. తమను నిర్బంధించడంపై టిడిపి నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేసినప్పటికి పోలీసులు పట్టించుకోలేదు. పోలీసులు హౌస్ అరెస్ట్ చేసిన వారిలో టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు ఉన్నారు. గ్రామాల్లో చోటుచేసుకున్న ఈ నిర్బంధాన్ని అధిగమించి వందలాది మంది ఉదయం ఎనిమిది గంటలకే కప్పట్రాళ్లకు చేరుకున్నారు. మరోవైపు వైసిపికి చెందిన ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరూపాక్షిని అడ్డుకునేందుకు ఆస్పరి, దేవనకొండ క్రాస్ రోడ్ల వద్ద పెద్ద ఎత్తున మొహరించారు. పోలీసుల కళ్లు గప్పి బైక్‌పై ఆయన వచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, ఎపి రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు

మధ్యాహ్నం 12.30 వరకు..

వందలాది మంది కప్పట్రాళ్ల స్టేజి వద్దకు చేరడంతో ఉయదం 9.30కు రాస్తారోకో ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 మిగతా 7లో

చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో

విషవాయువు లీక్

- 200 మందికి అస్వస్థత
- నలుగురి పరిస్థితి విషమం

ప్రజాశక్తి- నిజాంపట్నం (బాపట్ల జిల్లా)

రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో విషవాయువులు లీకై ఆ యూనిట్‌లో పనిచేస్తున్న కార్మికులు సుమారు 200 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో వంద మంది ఆస్పత్రి పాలయ్యారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. నిజాంపట్నం పంచాయతీ పరిధి గోకర్ణమఠంలోగల రాయల్ మెరైన్ సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో శనివారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి బాధితుల కథనం ప్రకారం... రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో సుమారు 400 మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. ప్రాసెసింగ్ యూనిట్లో విషవాయువు ఒక్కసారిగా లీక్ అవడంతో దీనిని పీల్చిన కార్మికులు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై స్పృహ కోల్పోయారు. సుమారు 200 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో వంద మంది నిజాంపట్నం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి మిగతా 7లో

గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరిలో నిర్వహించాలి

- డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) నిర్వహించే గ్రూప్-2 మెయిన్ పరీక్షలను ఫిబ్రవరిలో నిర్వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగులు చాలా కాలం నుంచి ఆశగా ఎదురుచూస్తున్న గ్రూప్-2 పరీక్షలను జనవరి 5న నిర్వహిస్తామని ఎపిపిఎస్‌సి ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ప్రకటన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. చదువుకునేందుకు కనీసం 90 నుంచి 120 రోజుల గడువు ఇవ్వాలని కోరారు. డిసెంబరులో కానిస్టేబుల్ ఈవెంట్స్, రైల్వే పరీక్షలు వంటివి ఉండటం వల్ల సమయం సరిపోదని తెలిపారు. ఇంకా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టకుండా ఎపి అర్థశాస్త్రం ఎలా చదవగలరని ప్రశ్నించారు. ఎపిపిఎస్‌సి పరీక్ష గడువును రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి వివాదాలు, కోర్టు జోక్యం లేకుండా పరీక్ష నిర్వహణ దగ్గర నుంచి మూల్యాంకనం వరకు చిత్తశుద్ధి, నిజాయతీతో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

పి-4తో అభివృద్ధి

- విశాఖ మెట్రో, మాస్టర్ ప్లాన్, గ్రోత్ హబ్, రోడ్ల అనుసంధానం..
- రుషికొండ ప్యాలెస్.. ఖరీదైన ప్రయోగం
- ప్రజల్లో చర్చకు పెట్టి జగన్‌కు శిక్ష వేస్తాం
- విశాఖ, అనకాపల్లి పర్యటనలో సిఎం చంద్రబాబు

అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెం కూడలిలో రోడ్డు గుంతల కప్పివేత పనులను ప్రారంభిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి ప్రతినిధి

విశాఖ మెట్రో ప్రాజెక్టు, మాస్టర్ ప్లాన్, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో గ్రోత్ హబ్, రోడ్ల అనుసంధానం తదితర అన్ని అభివృద్ధి పనుల్లో పి-4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్ పార్టనర్‌షిప్) విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అన్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శనివారం ఆయన పర్యటించారు. విశాఖ కలెక్టరేట్‌లో పలు విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం 15 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని చెప్పారు. అధికారులు హార్డ్ వర్క్ కాదు... స్మార్ట్ వర్క్ చేయాలని అన్నారు. విశాఖలో పర్యాటకాభివృద్ధికి పెద్దపీట వేయాలన్నారు. విజయనగరం, నెల్లిమర్ల, భోగాపురం, అనకాపల్లి ప్రాంతాలను విశాఖకు అనుసంధానం చేస్తూ ఔటర్ రింగ్ రోడ్డు వేసేందుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. 2025 లేదా 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వచ్చే సమయానికి అన్ని అభివృద్ధి ప్రాజెక్టులూ పూర్తి చేయాలని చెప్పారు. టాటా, జిఎంఆర్ వంటి సంస్థలను మెంటార్లుగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. రియల్ టైమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అరకు కాఫీ, మిరియాలు, పసుపు పంటలకు మరింత బ్రాండింగ్, మార్కెట్ వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. గోదావరి/పోలవరం నీటిని తీసుకొచ్చి తాగునీటి కష్టాలు తీర్చాలని, పోర్టుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

రోడ్ల గుంతలు పూడ్చేందుకు రూ.860 కోట్ల పనులకు శ్రీకారం

రాష్ట్రంలో సంక్రాంతి నాటికి రహదారుల గుంతలు పూడ్చే పని పూర్తవుతుందని చంద్రబాబు అన్నారు. గుంతల రహిత రహదారుల మిగతా 7లో

జమ్ముకాశ్మీర్‌లో జంట ఎన్‌కౌంటర్లు

- ముగ్గురు ఉగ్రవాదుల హతం
- నలుగురు భద్రతా సిబ్బందికి గాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో శనివారం జరిగిన జంట ఎన్‌కౌంటర్లలో లష్కరే తోయిబా కమాండర్ సహా ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. నలుగురు భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. శ్రీనగర్ జిల్లా ఖన్యార్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్‌లోని లష్కరే తోయిబా కమాండర్ ఉస్మాన్ లష్కరీ హతమైనట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ వికె బర్డి చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు, ఇద్దరు పోలీసులు గాయపడినట్లు పేర్కొన్నారు. ఖన్యార్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారన్న సమాచారంతో భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారని, దీంతో భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. అనంతనాగ్ జిల్లా హల్కన్‌గలి ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. వీరిలో ఒకరు విదేశీయుడని అధికారులు తెలిపారు.

క్యూబాపై దిగ్బంధనం తొలగించాల్సిందే!

- ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం
- 187 దేశాలు మద్దతు
- వ్యతిరేకించిన అమెరికా, ఇజ్రాయిల్

న్యూయార్క్ : క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, ద్రవ్య ఆంక్షలకు స్వస్తి చెప్పాలంటూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ బుధవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 187 దేశాలు ఈ తీర్మానానికి మద్దతునివ్వగా అమెరికా, ఇజ్రాయిల్ వ్యతిరేకించాయి. మాల్డోవా ఓటింగ్‌కు గైర్హాజరైంది. మిగిలిన దేశాలన్నీ క్యూబాకు అనుకూలంగా ఓటు వేశాయి. 1991 నుండి ప్రతీ సంవత్సరం ఐరాస జనరల్ అసెంబ్లీ అత్యధిక మెజారిటీతో ఇటువంటి తీర్మానాన్ని ఆమోదిస్తూ వస్తున్నది. కోవిడ్ వల్ల 2020లో మాత్రమే తీర్మానం పెట్టలేదు. తీర్మానం పెట్టిన ప్రతిసారి ఇజ్రాయిల్, అమెరికా ఒక వైపు, మిగతా ప్రపంచమంతా ఒక వైపు ఉంటున్నాయి. జనరల్ అసెంబ్లీలో ప్రతినిధులనుద్దేశించి క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రొడ్రిగజ్ మాట్లాడారు. అమెరికా అమలు చేస్తున్న ఆర్థిక దిగ్బంధనం వల్ల క్యూబాకు అత్యంత కీలకమైనటువంటి ఉత్పత్తుల రవాణా ఎలా నిలిచిపోతోందో వివరించారు. ఈ ఆంక్షల వల్ల అంతర్జాతీయ ఆర్థిక వనరులు అందుబాటులోకి రాకుండా పోతున్నాయన్నారు. ఉత్పత్తులు, ఆర్థిక వనరుల కొరత కారణంగా క్యూబన్ల జీవితాలకు సంబంధించిన ప్రతీ అంశమూ దెబ్బతింటోందని చెప్పారు. ఈ ఆంక్షల వల్ల జరుగుతున్న ప్రతికూల ప్రభావాలపై క్యూబా విదేశాంగ శాఖ సెప్టెంబరు 12న సమగ్ర సమీక్ష ఇచ్చింది. అయితే ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి జనరల్ మిగతా 7లో

25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. వీటిల్లో పలు కీలక అంశాలపై లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. వక్ఫ్ సవరణ బిల్లుపై జెపిసి నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లు కూడా తీసుకురావడానికి ప్రభుత్వం యోచిస్తోంది. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ తీర్మానం ఈ సమావేశాల్లో ప్రవేశపెడతారా అనేది స్పష్టత లేదు. 18వ లోక్‌సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి.

లెబనాన్‌పై తాజా దాడుల్లో 52 మంది మృతి

- దీటుగా జవాబిస్తాం : ఖమేని
- ఎర్ర సముద్ర తీరంలో ఇరాక్ డ్రోన్ దాడులు
- కంటి తుడుపు చర్చలేనన్న హమాస్

గాజా/ బీరుట్ : తాజాగా లెబనాన్‌పై ఇజ్రాయిల్ ఆర్మీ జరిపిన దాడుల్లో 52మంది మరణించగా, 72మంది గాయపడ్డారు. లెబనాన్‌లోని ఈశాన్య ప్రాంతంలోని గ్రామాల్లో ఇజ్రాయిల్ ముమ్మరంగా వైమానిక దాడులకు పాల్పడింది. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడింది. ఖాన్ యూనిస్ పట్టణంలో 20మంది వున్న ఇంటిపై దాడి జరగడంతో తొమ్మిది మంది మరణించారు. అమజ్ పట్టణంలో జరిగిన దాడిలో 12మంది మరణించారు. ఈశాన్య ప్రాంతంలోని 12కి పైగా గ్రామాల్లో జరిగిన పలు దాడుల్లో 31మంది చనిపోయారు. మొత్తంగా ఈ దాడుల్లోనే 52మంది మరణించారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. దాంతో కుటుంబాలకు కుటుంబాలు చేతికందిన దాన్ని పట్టుకుని భయంతో దట్టమైన ఆ పొగలు, విధ్వంసం మధ్యనే ఆ ప్రాంతాన్ని వీడి వచ్చేస్తున్నారు. ఇప్పటివరకు లెబనాన్‌పై దాడులతో దాదాపు 14లక్షల మంది నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి సంస్థలు అంచనా వేశాయి.

కంటి తుడుపు చర్చలు : హమాస్

కాల్పుల విరమణ చర్చలు కంటి తుడుపు చర్య మాత్రమేనని హమాస్ విమర్శించింది. గాజాపై దాడులు కొనసాగించేందుకు అవసరమైన సమయం కోసం ఈ చర్చల పేరుతో నెతన్యాహు తమకు కావాల్సిన సమయాన్ని తీసుకుంటున్నారని హమాస్ ప్రతినిధి సామి అబూ జుహారీ విమర్శించారు. ఇజ్రాయిల్ దురాక్రమణను నిలువరించడం, బలగాల ఉపసంహరణ, నిర్వాసితులైన పాలస్తీనియన్లను తిరిగి మాతృ దేశానికి రప్పించడం వంటి ప్రతిపాదనలేవీ కాల్పుల విరమణ ప్రతిపాదనల్లో లేవని ఆయన విమర్శించారు. పాలస్తీనియన్లకు ఎంతగానో అవసరమైన భద్రత, మిగతా 7లో

బాలికపై అత్యాచారం

- యువకునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతిలో ఓ మైనర్ బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నిందితుని పోలీసులు అదుపులోకి తీసుకొని పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు... తిరుపతికి చెందిన ఓ మైనర్ బాలిక నగరంలోని ఓ విద్యాలయంలో తొమ్మిదవ తరగతి చదువుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన సతీష్ (22) చెన్నైలో పనిచేస్తూ ఆన్‌లైన్‌లో తిరుపతికి చెందిన మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. అక్టోబర్ 28న తిరుపతికి వచ్చిన యువకుడు ఓ ప్రయివేటు లాడ్జిలో బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక అనారోగ్యంతో ఉండడంతో పాటు ప్రవర్తనలో తేడా ఉండడంతో ఆమె తల్లిదండ్రులు గట్టిగా ప్రశ్నించడంతో జరిగిన విషయాన్ని బాలిక చెప్పింది. దీంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. నవంబర్ ఒకటిన అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం

- రెండేళ్ల తర్వాత కదిలిన పడవ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రెండేళ్ల తర్వాత నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ ప్రయాణాన్ని ప్రారంభించింది. శనివారం ఉదయం పది గంటలకు 40 మంది ప్రయాణికులతో బయల్దేరిన లాంచీని నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ జెండా ఊపి ప్రారంభించారు. సాయంత్రం నాలుగు గంటలకు లాంచీ శ్రీశైలం చేరుకుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు తిరిగి శ్రీశైలం నుంచి బయలుదేరి సాయంత్రం నాలుగు గంటలకు నాగార్జునసాగర్ చేరుకోనుంది. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. దానిలో భాగంగా టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల నాగార్జునసాగర్‌ను సందర్శించి పరిశీలించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింహ, లాంచీ యూనిట్ మేనేజర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓ చేత్తో ఇస్తూ.. మరో చేత్తో లాక్కుంటున్నారు

- పిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం, మరోవైపు విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలకు వాతలు పెడుతోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో లాక్కోవడమంటే ఇదేనంటూ 'ఎక్స్' వేదికగా శనివారం టిడిపి కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉచిత సిలిండర్ల రూపంలో రూ.2,685 కోట్లు ఇస్తూ, మరోవైపు విద్యుత్ సర్దుబాటు ఛార్జీల రూపంలో రూ.6 వేలకోట్లు వసూలు చేస్తుందన్న విషయాన్ని మహిళలు గమనించాలని కోరారు. సుమారు రూ.3 వేలకోట్లు ప్రజలపై భారం వేస్తోందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి భారం వేయబోమని, ఛార్జీలను అవసరమైతే 35 శాతం తగ్గిస్తామన్న చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రూ.35 వేలకోట్లు భారం ప్రజలపై మోపితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే దారిలో పయనిస్తున్నదని, రెండింటికీ మధ్య తేడా లేదని విమర్శించారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను నిరసిస్తూ.. ఈ నెల 5న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తల నియామకం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి భలోపేతం చేసేందుకు, ప్రజ లకు అండగా ఉండేందుకు 62 నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లను నియమిస్తూ పిసిసి అధ్యక్షులు వై ఎస్ షర్మిల ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన నియోజకవర్గాలకు మరో విడతలో సమన్వయకర్తలను నియమిస్తామని తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసులు

- డిజిపికి కెవిపిఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట గ్రామ దళితులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ కోరింది. ఈ మేరకు డిజిపికి ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి శనివారం లేఖ రాశారు. మండపేటలోని ఏడిద గ్రామంలో దళిత యువకులు బొత్స మోహన్‌కిరణ్, కొల్లి చంటి, పాలపర్తి చంద్రశేఖర్‌పై కోడి వీరబాబు మిత్రులు, బంధువులు దాడి చేశారని తెలిపారు. వినాయకుడి గుడిలో చేతులు, కాళ్లు కట్టేసి కులం పేరుతో తిట్టి, దారుణంగా దాడి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల అనేక గ్రామాల్లో దళితులపై కులహంకార దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని నిరోధించేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులు చేస్తున్న వారికి చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు. బాధితులకు రక్షణ కల్పించి చట్టం దళితుల వైపు ఉందనే భరోసా ఇవ్వాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ సమావేశాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో నిర్వహించాలని కోరారు.

వెలిగొండకు మరో రూ.2,500 కోట్లు అవసరం

- నిర్వాసితులకు దక్కని ప్యాకేజీ
- రెండేళ్లలో నీరిస్తామన్నా ఇరిగేషన్ మంత్రి

వెలిగొండ టన్నెల్‌ను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం తర్వాత వెలిగొండ ప్రాజెక్టుకే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించింది. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే ప్రారంభించారు. నిర్వాసితులకు ప్యాకేజీలు, పునరావాసం, కాలువల పనులతో పాటు సొరంగాల నిర్మాణాలు అనేకం అసంపూర్తిగానే ఉన్నాయి. వాటిని పక్కనబెట్టి హడావుడిగా ప్రారంభించారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కనీసం రూ.2500 కోట్లకుపైగానే నిధులు అవసరమవుతాయని అంచనా.

ఇటీవల వెలిగొండ ప్రాజెక్టును, దోర్నాల మండలం కొత్తూరు సమీపంలోని రెండో టన్నెల్‌ను ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ప్రత్యేక వాహనాల్లో సొరంగం లోపలికి వెళ్లి ప్రాజెక్టు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టును గత ప్రభుత్వాలు జలయజ్ఞం పేరుతో ధన యజ్ఞంగా మార్చుకున్నాయని విమర్శించారు. ఇప్పటి వరకూ ఖర్చు చేసింది పోను ఇంకా రూ.2500 కోట్ల వరకూ నిధులు అవసరమవుతాయని తెలిపారు. ప్రాజెక్టుకు 2014-19 మధ్య రూ.1373 కోట్లు కేటాయించారు. రూ.1319 కోట్లు ఖర్చుపెట్టారు. గత వైసిపి ప్రభుత్వంలో 2019-24 మధ్య రూ.3 వేల కోట్లు కేటాయించి రూ.174 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. గతంలో ఉన్న పెండింగ్ పనులకు చేసిన చెల్లింపులను చెల్లించలేదు. దీంతో, చేసిన ఖర్చు తక్కువగా ఉంది. ఈ విషయాన్ని చూపేందుకు పాత పనులకు చేసిన చెల్లింపులను వ్యూహాత్మకంగా ఖర్చులో కలపలేదు. ఇక నిర్వహణకు ఏటా రూ.980 కోట్లు కేటాయించాల్సి ఉండగా ఐదేళ్లలో రూ.225 కోట్లు కేటాయించారు. దీంతో నిధుల సమస్యతోనే ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది.

ప్యాకేజీ కోసం నిర్వాసితుల ఎదురుచూపులు

11 ముంపు గ్రామాల్లో నిర్వాసితులు 7 వేల మంది వరకూ ఉన్నారు. ఒక్కొక్కరికి వన్‌టైమ్ సెటిల్‌మెంటు కింద రూ.12.50 లక్షలు ఇస్తామని ప్రకటించారు. నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే అప్పటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పటికీ నిర్వాసితులు తమకు ప్యాకేజీలు ఇస్తే అక్కడ నుంచి బయటకు వస్తామని అంటున్నారు. వీరికి సుమారు రూ.900 కోట్ల వరకూ అవసరమవుతాయి.

అసంపూర్తిగా ప్రాజెక్టు పనులు

వెలిగొండ ప్రాజెక్టులో అనేక పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. వాటిని పూర్తిచేయడానికి కనీసం ఏడాదికి పైగానే పడుతుందని సమాచారం. ప్రధానంగా చూస్తే హెడ్ రెగ్యులేటర్ గోడ నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. సొరంగాలను మిషన్‌తో కాకుండా మాన్యువల్‌గా తవ్వకాలు చేశారు. మట్టిని సొరంగాల్లోనే చివర పోశారు. 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి అక్కడుంది. దీన్ని బయటకు తరలించాల్సి ఉంది. మొదటి సొరంగంలోనే 6.80 కిలో మీటర్ల పొడవున లైనింగ్ వేయాల్సి ఉంది. ఈ పనులు ఎంత వేగంగా చేపట్టినా ఏడాదికి పైగానే సమయం పడుతుంది. పునరావాసానికి రూ.880 కోట్లు కేటాయించాలి. 11 ముంపు గ్రామాలున్నాయి. వాటిలో కేవలం 5 గ్రామాల నిర్వాసితులకు చెందిన పునరావాసం కాలనీల్లోనే కనీస సౌకర్యాలు కల్పించారు. మిగతా 6 కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. కాలువలు ఎప్పుడో పదేళ్ల క్రితం తవ్వారు. అవన్నీ శిథిలమయ్యాయి. నిర్మాణాలు సరిగా లేవు. వాటిని సరిచేయాల్సి ఉంది.

సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుపోతాం : మంత్రి స్వామి

వెలిగొండ ప్రాజెక్టుపై మరోసారి సమీక్ష చేసి ఎన్ని నిధులు అవసరమవుతాయో తేల్చాక సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుపోతామని జిల్లా మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయస్వామి తెలిపారు. వెలిగొండ పూర్తి చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు.

విమానాశ్రయం వద్దని రైతుల నిరసన

పొలాల వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి-తొండంగి

కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి, చిన్నయ్యపాలెం పరిధిలో విమానాశ్రయం నిర్మించాలనే యోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా బాధిత రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. విమానాశ్రయం వద్దని, ఆహార భద్రత ముద్దని, రెండు పంటలు పండే పచ్చని పొలాలు కాపాడాలని తమ పొలాల గట్ల వద్ద శనివారం రైతులు నినాదాలు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం పోలవరం పుష్కర జాతీయ రహదారుల అభివృద్ధి నిర్మాణాలకంటూ తమ నుంచి వేల ఎకరాల భూములు తీసుకుందని వాపోయారు. ఉన్న అరకొర భూమిని కోల్పోతే వీటిపైనే ఆధార పడ్డ తమ కుటుంబాలు జీవనాధారం కోల్పోతాయని, కౌలు రైతుల ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. నిస్సారవంతమైన భూములను లేదా ప్రభుత్వ భూమి ఉన్నచోట విమానాశ్రయం కోసం భూసేకరణ చేపట్టాలని రైతులు కోరారు.

చట్ట విరుద్ధమైన డ్యూటీలు రద్దు

- ఎపి విఆర్‌ఎ సంఘం డిమాండ్
- పేస్కేల్ జీతాలు ఇవ్వాలి
- 18న సిసిఎల్‌ఎ కార్యాలయం ముందు నిరసన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విఆర్‌ఎలకు నిబంధనలకు విరుద్ధమైన డ్యూటీలు వేసిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు షేక్ మొఘలాబీ, గుంటూరు జిల్లా నాయకులు సాంబశివరావు మాట్లాడారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 4న కలెక్టరేట్లు, 18న మంగళగిరిలోని సిసిఎల్‌ఎ ప్రధాన కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో విఆర్‌ఎల జీతాల పెంపు, ప్రమోషన్ల అమలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక కష్టాలు తీరుతాయని విఆర్‌ఎలు ఆశించారని, ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగకపోవడంతో రూ.10,500 వేతనంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డిఎను వైసిపి ప్రభుత్వం కోతపెట్టిందన్నారు. దీనివల్ల రూ.15 వేలు నష్టపోయారని తెలిపారు. రాత్రి సమయాల్లో ఆఫీసుల వద్ద కాపలా కాస్తున్న వారికి ప్రభుత్వం కనీస భద్రత, రక్షణ సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. నైట్ డ్యూటీలు రద్దు చేయాలని మూడు నెలలుగా ముఖ్యమంత్రికి, రెవెన్యూ మంత్రికి వినతిపత్రాలు సమర్పించినా స్పందించడం లేదని వివరించారు. అలాగే ఇటీవల కాలంలో రైసు మిల్లులు, ఇసుక క్యాంపుల వద్ద కూడా అదనపు డ్యూటీలు వేస్తున్నారని వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఓ, అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్ తదితర ఖాళీ పోస్టులు ఏళ్ల తరబడి భర్తీకి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. అర్హులైన విఆర్‌ఎలకు ప్రమోషన్లు అమలు చేయకపోవడంతో వందలాది మంది ప్రమోషన్ అర్హత వయసును దాటిపోతోందని వివరించారు. వారికి ప్రమోషన్లు ఇచ్చి ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా ఆ పనులు విఆర్‌ఎలతో అదనపు జీతభత్యాలు చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీ పోస్టుల భర్తీలో 70 శాతం పోస్టులను విఆర్‌ఎలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో విఆర్‌ఎల కుటుంబాలు గడవడం లేదని, వేతనాలు పెంచాలని కోరారు.

బుడమేరు ముంపు పరిష్కారానికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి : సిపిఎం

వరద బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

వచ్చే బడ్జెట్ సమావేశంలో బుడమేరు ముంపు శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. బుడమేరు, కృష్ణానది వరద బాధితులతో కలిసి శనివారం నగరంలోని శ్రీశ్రీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నష్టపరిహారం అందని బాధితులు వేలల్లో ఉన్నారని తెలిపారు. వరద సహాయం కింద కేంద్ర ప్రభుత్వం రూ. ఏడు వేల కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బాధితులు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన బాట పట్టినప్పుడు అందరికీ నష్టపరిహారం అందిస్తామని చెబుతున్నారని, కానీ ఆచరణలో మాత్రం సాయం అందడం లేదని అన్నారు. టిడిపి కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు ఇసుక, మద్యం వ్యవహారాల్లో బిజీగా ఉంటూ బాధితులను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీమా కంపెనీల వారు వరద బాధితులను మోసం చేస్తున్నారని, వన్ టైం సెటిల్‌మెంట్ పేరుతో బాధితులపై ఒత్తిడి తెస్తున్నారని వివరించారు. వరద బాధితులందరికీ వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, ఇంటి పన్నులు, రెండు నెలలు కరెంటు బిల్లులు పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థల ఫీజులను ప్రభుత్వమే భరించాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిటీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి బి.రమణారావు తదితరులు పాల్గొన్నారు.

గాడినపడని ఖజానా

- ఆదాయం రూ.68 వేల కోట్లు వ్యయం రూ.1.27 లక్షల కోట్లు
- చేసిన అప్పు రూ.57,152 కోట్లు
- అర్ధ సంవత్సర ఆర్థిక గణాంకాలు విడుదల చేసిన కాగ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అర్ధ సంవత్సర ఆర్థిక గణాంకాలు ఆందోళనకరంగానే కనిపిస్తున్నాయి. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు రెండు త్రైమాసికాల ఆదాయ వ్యయ వివరాలను తాజాగా కాగ్ ప్రకటించింది. ఇందులో ఆదాయం కన్నా వ్యయం రెట్టింపుగా నమోదుకావడం గమనార్హం. దీంతో ఆదాయ లోటు కూడా భారీగానే రికార్డయ్యింది. ఎప్పటి మాదిరిగానే రెవెన్యూ వ్యయం కూడా 90 శాతం వరకు నమోదుకావడంతో పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. ఈ ఆరు నెలల గణాంకాల్లో ఆదాయం రూ.68,463 కోట్లుగా సమకూరింది. ఇందులో పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం రూ.61,327 కోట్లు ఉంది. ఇందులో కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులు రూ.14,503 కోట్లు రాగా, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు కేవలం రూ.4,844 కోట్లు ఉన్నట్లు తేలింది. మిగిలిన ఆదాయంలో జిఎస్‌టి ద్వారా రూ.23,541 కోట్లు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.3,978 కోట్లు, అమ్మకపు పన్ను ద్వారా రూ.8,587 కోట్లు, రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీగా రూ.8.079 కోట్లు సమకూరాయి. దీంతో నెలకొన్న లోటును భర్తీ చేసేందుకు రూ.57,152 కోట్లు రుణాలుగా సేకరించారు. ఇందులో ఎక్కువ భాగం మార్కెట్ రుణాల ద్వారానే సేకరించడం గమనార్హం.

విభాగం	రూ.కోట్లలో
జిఎస్‌టి ద్వారా	23,541
రిజిస్ట్రేషన్లు	3,979
సేల్స్ ట్యాక్స్	8,587
ఎక్సయిజ్	8,079
పన్నుల్లో వాటా	14,504
గ్రాంట్ల ద్వారా	4,845
నాన్ ట్యాక్స్	2,292
ఇతర పన్నులు	2,442
రుణాల ద్వారా	57,160
మొత్తం ఆదాయం	1,25,623
మొత్తం వ్యయం	1,27,637
రెవెన్యూ వ్యయం	1,23,024
పెట్టుబడి వ్యయం	4,613

వ్యయం భారీగానే..

గతేడాది మాదిరి ఈ ఏడాది కూడా వ్యయం భారీగానే నమోదైంది. తొలి ఆరు నెలల్లో రూ.1.27 లక్షల కోట్ల వరకు ఖర్చు జరిగింది. ఆదాయం రూ.68 వేలకోట్లుగా ఉంటే, వ్యయం రూ.1.27 లక్షల కోట్లు దాటిపోయింది. ఇందులో ఒక్క రెవెన్యూ వ్యయమే రూ.1.23 లక్షల కోట్లు కావడం గమనార్హం. ఈ మొత్తంలో గత రుణాలపై చెల్లించాల్సిన వడ్డీలకే రూ.15 వేల కోట్లు వరకు వ్యయం చేయగా, జీత భత్యాలకు రూ.31 వేలకోట్లు, పింఛన్లకు రూ.12 వేల కోట్ల వరకు ఖర్చు చేశారు. పలు రంగాల్లో సబ్సిడీల కింద రూ.15 వేల కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కల్లో తేల్చారు. పెట్టుబడి వ్యయం కింద కేవలం రూ.4,600 కోట్లు ఖర్చు చేశారు.

లోటు పోటు

ఆదాయ, వ్యయాల మధ్య భారీ అంతరం నెలకొనడంతో భారీ లోటు కనిపిస్తోంది. తాజా నివేదిక మేరకు ఆదాయ లోటు రూ.54,560 కోట్లుగా తేలింది. అలాగే ద్రవ్య లోటు కూడా రూ.59,399 కోట్లకు చేరుకుంది. అదే గతేడాది (2023-24లో) ఆదాయ లోటు రూ.38,644 కోట్లుగా ఉండగా, ద్రవ్య లోటు రూ.55,567 కోట్లుగా ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో భారీగా రుణాలు చేయాల్సి వచ్చింది. ఈ ఆరు నెలల కాలంలో రూ.57,152 కోట్లు రుణాలుగా సేకరించడం గమనార్హం.

దీక్షల్లో కూర్చున్న సిఐటియు నాయకులు

'ఉక్కు' పరిరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఎన్.రామారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1360వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు, ప్లాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఎంతో ముఖ్యమైందని తెలిపారు. దాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఉత్తరాంధ్రలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో అతి పెద్దదైన స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. ఈ క్రమంలోనే సొంత గనులు కేటాయించడం లేదని, తగినంత ముడిసరుకును ఇవ్వడం లేదని తెలిపారు. ఉద్యోగులకు ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తోందని పేర్కొన్నారు. ఐక్య పోరాటాలతో ఉక్కు ప్రయివేటీకరణ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భానుమూర్తి, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

రాజధాని నిర్మాణానికి సహకరిస్తాం

- రాజధాని రైతులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ
- రుణమా? గ్రాంటా అనేది కేంద్రం నిర్ణయం : సిఆర్‌డిఎ కమిషనర్

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని రైతులతో ప్రపంచ బ్యాంకు, ఎడిబి ప్రతినిధులు భేటీ అయ్యారు. రాజధానిలో చేపట్టే పలు ప్రాజెక్టులపై తుళ్లూరులోని హెచ్‌ఎస్‌ఆర్ కల్యాణ మండపంలో శనివారం రైతులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి నిర్మాణానికి తమ సహకారం ఉంటుందని చెప్పారు. సిఆర్‌డిఎ కమిషనర్ కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు నుంచి రుణం పొందాలంటే కనీసం ఏడాదిన్నర సమయం పడుతుందని, కేవలం నాలుగు నెలల్లో అమరావతి నిర్మాణానికి రుణం పొందే అవకాశం కలిగిందని చెప్పారు. 11న ఢిల్లీలో ప్రపంచ బ్యాంకుతో అగ్రిమెంట్ చేసుకోనున్నామని, ప్రపంచ బ్యాంకు ఇచ్చే రూ .15 వేల కోట్లతో పాటు వివిధ సంస్థల నుంచి మరో రూ.15వేల కోట్లు రుణం పొందనున్నామని తెలిపారు. రహదారులు, భవన, గృహ నిర్మాణాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువత, మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన లాంటి చర్యలు తీసుకుంటామని, తద్వారా బ్యాంకుల నుంచి దశల వారీగా సాయం అందుతుందని చెప్పారు. కేటాయించే సొమ్ము రుణమా, గ్రాంటా అనేది కేంద్ర ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. రుణాలు రాగానే రాజధాని నిర్మాణ పనులు మొదలవుతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రపంచబ్యాంకు ప్రతినిధులు వారెన్‌పాల్, గెరల్డ్ పాల్, సుదీప్ మోజుందార్, సోనా ఠాకూర్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎడిబి) ప్రతినిధులు ప్రవాష్‌కుమార్ మిశ్రా, హర్షవర్ధన్ సింగ్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలుపార్టీల నాయకులు, రాజధాని జెఎసి నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు.

అప్పుకాదు.. గ్రాంటుగా ఇవ్వాలి : బాబూరావు

రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు అప్పుకాదు.. రూ.15వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. రాజధాని రైతులపై కేసులు ఎత్తివేయాలని, రైతులకు కౌలు, కూలీల పెన్షన్ మరో పదేళ్లు పొడిగించాలని కోరారు. దళిత, బలహీన వర్గాల అసైన్డ్ భూములకు సమాన ప్యాకేజీ ఇవ్వాలని, భవిష్యత్తులో రాజధానిపై అనిశ్చితి లేకుండా చట్టబద్ధ వ్యవస్థీకృతమైన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలని, రాజధాని ప్రాంతంలో టిడ్కో, తదితర గృహ నిర్మాణ పథకాలు అమలు చేయాలని కోరారు. రాజధానిలో 42 కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని, ఉపాధి కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంస్థలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కమిటీలు ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

యువత, మహిళలకు ప్రాధ్యాన్యం ఇవ్వాలి : జెఎసి నాయకులు

రాజధాని ప్రాంతంలో యువత, మహిళల ఉపాధి, ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని రాయపూడి గ్రామానికి చెందిన జెఎసి నాయకులు కంభంపాటి శిరీష, జొన్నలగడ్డ కిరణ్ కుమార్ కోరారు. సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

- రూ.44 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

అంతర్రాష్ట్ర దొంగలను ఏలూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి దాదాపు రూ.44 లక్షల విలువైన బంగా రు, వెండి ఆభరణాలను స్వాధీ నం చేసుకున్నారు. ఈ వివరా లను ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ శనివారం విలేకర్లకు వెల్లడించా రు. ఆయన వివరాల మేరకు.. ఏలూరు జిల్లా నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో, నూజివీడు రూరల్ పరిసర ప్రాంతాల ఇళ్లల్లో ఇటీవల దొంగతనాలు జరిగాయి. పెదవేగి పోలీస్‌స్టేషన్ పరిధిలో, చాట్రాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీలు చోటు చేసుకున్నాయి.

కేసులు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చింతలపూడి ప్రాంతానికి చెందిన యువకుడు కొప్పుల నాగపుల్లారావు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా అశ్వరావుపేట ప్రాంతానికి చెందిన యువకుడు బేలూరి హిమకర్ (చైతన్య)ను పోలీసులు నిందితులుగా గుర్తించారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 28 కేసులు నమోదయ్యాయి. వీరి నుంచి 590 గ్రాముల బంగారు ఆభరణాలు, 1630 గ్రాముల వెండి వస్తువులు, మూడు ద్విచక్ర వాహనాలు, రూ.60 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా వీటి విలువ రూ.44.20 లక్షలు ఉంటుందని, అత్యాధునిక పరిజ్ఞానం ఆధారంగా ఇరువురు నిందితులను అరెస్టు చేశామని ఎస్‌పి తెలిపారు.

సెజ్‌లు సరే... పరిశ్రమలేవీ?

- రాష్ట్రంలో 30 ఆమోదిత ప్రత్యేక ఆర్థిక మండళ్లు
- సేకరించిన భూమి 18,242 ఎకరాలు
- రెండు దశాబ్దాల్లో వినియోగించిన భూమి 7,355 ఎకరాలే...

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

రాష్ట్రంలో ప్రత్యేక ఆర్థిక మండళ్ల (సెజ్‌ల) కోసం ప్రభుత్వం తీసుకున్న భూముల్లో సగం విస్తీర్ణం కూడా వినియోగంలోకి రాలేదు. రైతుల నుంచి తీసుకున్న భూమిలో సగం కంటే ఎక్కువగానే ఖాళీగా ఉంది. 2005 సెజ్ చట్టానికి ముందు ఉన్న విఇపిజడ్‌లతో కలుపుకొని ప్రస్తుతం రాష్ట్రంలో ఆమోదం పొందిన సెజ్‌లు 30 ఉన్నాయి. మల్టీ ప్రొడక్ట్, ఫార్మాస్యూటికల్స్, ఫుట్‌వేర్, టెక్స్‌టైల్స్ అండ్ అపెరల్, లెదర్, అల్యూమినా రిఫైనింగ్, బిల్డింగ్ ప్రొడక్ట్స్, కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్, ఆగ్రోబేస్డ్ ఫుడ్ ప్రాసెసింగ్, బయోటెక్నాలజీ, రైటింగ్ అండ్ ప్రింటింగ్ పేపర్ మిల్, మల్టీ సర్వీస్, ఐటి సెజ్‌ల నిమిత్తం ప్రభుత్వం 18,242 ఎకరాల భూమిని 2018 వరకూ కేటాయించింది. అందులో కొంత ప్రభుత్వ భూమి కూడా ఉంది. 2003 జనవరి ఒకటిన నోటిఫై చేసిన విఇపిజెడ్ (ప్రస్తుత విసెజ్) మొదలుకొని 2018 అక్టోబర్‌లో నోటిఫై చేసిన సెజ్ వరకు ఆమోదిత 30 సెజ్‌లకు కేటాయించిన 18,242 ఎకరాల్లో 7,355 ఎకరాలు మాత్రమే వినియోగంలోకి వచ్చాయి. ప్రభుత్వం నుంచి వివిధ రూపాల్లో కోట్ల రూపాయల విలువైన రాయితీలు, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు పొందినా సెజ్‌లు ఆశించిన స్థాయిలో వినియోగంలోకి రాలేదు. సెజ్‌లో రైతులు భూమి కోల్పోవడం, పరిశ్రమల ప్రోత్సాహం పేర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఆదాయం కోల్పోవడం మినహా రాష్ట్ర ప్రజలకు కలిగిన ప్రయోజనం పెద్దగా ఏమీలేదు. భూములు కోల్పోయిన ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి లేదు. స్థానికులకు గౌరవప్రదమైన ఉపాధి లభించలేదు. ప్రభుత్వ రాయితీలు, కార్మిక చట్టాల నుంచి మినహాయింపు వంటి వాటితో కొంతమంది పరిశ్రమాధిపతులు లాభపడ్డారు తప్పితే, భూములిచ్చిన రైతు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లేదు. సెజ్‌ల ఆరంభమైన ఉమ్మడి, విభజిత ఆంధ్రప్రదేశ్ వరకు ఆరు ప్రభుత్వాలు, ఎనిమిది మంది ముఖ్యమంత్రులు మారినా ఎగుమతి ఆధారిత పరిశ్రమలను రాబట్టడంలోనూ, పరిశ్రమలను నెలకొల్పడంలోనూ వైఫల్యం చెందారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రవాహంలా వచ్చి చేరుతాయని ప్రతి ప్రభుత్వంలోనూ చెప్తూ వచ్చారు తప్ప పరిశ్రమలు రాబట్టలేకపోయారు.

అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా స్యూటికల్స్ సెజ్ (ఫైల్ ఫొటో)

భూముల కేటాయింపులు... వినియోగం ఇలా...

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురంలో పదిహేనేళ్ల క్రితం టెక్స్‌టైల్ సెజ్ కింద నోటిఫై అయిన శ్రీలంకకు చెందిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ప్రయివేట్ లిమిటెడ్‌కు ఎకరా రూపాయి చొప్పున వెయ్యి ఎకరాలు ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పటికి 490 ఎకరాల్లో మాత్రమే పరిశ్రమలు వచ్చాయి. పరవాడలో 2007లో నోటిఫై అయిన ఫార్మా స్యూటికల్స్ సెజ్ నిమిత్తం ర్యాంకీకి కేటాయించిన 617 ఎకరాల్లో 440 ఎకరాలే పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. శ్రీ సిటీ ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన మల్టీ ప్రొడక్ట్ సెజ్‌కు కేటాయించిన దాదాపు 842 ఎకరాల్లో 537 ఎకరాలు, నెల్లూరు జిల్లాలోని టెక్స్‌టైల్ అండ్ అపెరల్‌కు చెందిన మాస్ ఫ్యాబ్రిక్ పార్క్‌కు ఇచ్చిన 587 ఎకరాల్లో 32 ఎకరాలు మాత్రమే వినియోగంలోకి వచ్చాయి. 2009లో అనంతపురం జిల్లాలో 915 ఎకరాలకు ఆమోదం పొందిన నాలెడ్జ్ పార్క్స్ ఇంతవరకు వినియోగంలోకి రాలేదు. ఐటి, ఇతర ఉత్పత్తులకు కేటాయించిన సెజ్ భూముల్లో కొన్ని వినియోగంలోకి రాగా, చాలా విస్తీర్ణం ఖాళీగానే ఉంది. సెజ్‌లకు కేటాయించిన భూమిని సంపూర్ణంగా వినియోగంలోకి తీసుకురావడానికి ప్రయత్నించకుండా నూతన సెజ్‌ల ఏర్పాటుకు భూమి సేకరించాలన్న ప్రభుత్వ ఆలోచన విమర్శలకు తావిస్తోంది.

ఆటోను ఢీకొన్న కారు

- ముగ్గురు మహిళలు మృతి

ప్రజాశక్తి - నందవరం (కర్నూలు)

కర్నూలు జిల్లా నందవరం మండలం ధర్మాపురం వద్ద ఆటోను కారు ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు మృతి చెందారు. ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు... మంత్రాలయానికి చెందిన గని బాష, అతని భార్య బీబీ(32), కుమార్తె నాజియా, కుమారుడు ఖాజావలీ... ఎమ్మిగనూరు మండలంలో సుల్తాన్‌పూర్ దర్గాను దర్శించుకుని ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. దారి మధ్యలో హాలహర్వి గ్రామానికి చెందిన వీరనాగమ్మ(60), గౌరమ్మ (50)లు ఆటో ఎక్కారు. ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కారు ధర్మాపురం గ్రామం వద్దకు రాగానే వెనుక నుంచి ఆటోను ఢీకొట్టింది. ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. వీర నాగమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ బీబీ, కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే గౌరమ్మ మరణించారు. నాజియా, ఖాజావలీకి గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బోధనేతర పనుల నుంచి మినహాయింపు

- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి మినహాయింపు ఇచ్చి, బోధనపై దృష్టి పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయులు, తక్కువ మంది ఉపాధ్యాయులున్న పాఠశాలల్లో ఆపార్ కార్డులు, ఇతర బోధనేతర పనులకు ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం వెంటనే నిలిపేయాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. కొన్ని జిల్లాల్లో టార్గెట్లు పెట్టి ఆపార్ ఐడిలు రూపొందించమంటున్నట్లు తెలిపారు. మరో మూడు రోజుల్లో పరీక్షలు ఉండటంతో ఉపాధ్యాయులు బోధనేతర పనులు చేయడం వల్ల విద్యార్థులు పరీక్షల్లో తీవ్ర ఒత్తిడికి లోనవుతారన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అపనమ్మకం కలిగేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ఎక్కువగా యాప్‌లు, బోధనేతర పనులకు ఉపాధ్యాయులను ఇబ్బందిపెడుతుందని పేర్కొన్నారు.

కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

విద్యా, వసతి దీవెన బకాయిల కోసం రిలే దీక్షలు

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న విద్యా, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజు, డి.పండు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యా, వసతి దీవెన నిధులు రూ. 3,480 కోట్లు పెండింగ్‌లో ఉంచిందని, చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. ఏ ప్రభుత్వమైనా బకాయిలు ఉంచితే కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని, కానీ టిడిపి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా జాప్యం చేస్తోందన్నారు. జిఒ నంబర్ 77 అమలుతో ప్రయివేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపివేసిందన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు పెంచాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. దీక్షల్లో ఎస్‌ఎఫ్ఐ నాయకులు హెచ్. సింహాచలం కె. డేవిడ్ జి. సురేష్, రాజేష్ శ్రీను, అభిరామ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్ సిద్ధం

- న్యూయార్క్ పెట్టుబడిదారులతో మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఏర్పాటు చేసిందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. యువతకు పెద్దయెత్తున ఉద్యోగాలు కల్పించే భారీ పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందజేస్తోందని తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా చివరిరోజు న్యూయార్క్‌లోని విట్‌బై హోటల్‌లో పారిశ్రామికవేత్తలతో లోకేష్ శనివారం సమావేశమయ్యారు. బ్లూప్రింట్‌తో వచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఎపి ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందన్నారు. రాబోయే 18 నెలల్లో విశాఖ సమీపంలోని భోగాపురం వద్ద జిఎంఆర్ సంస్థ నేతృత్వంలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కాబోతుందని, దీనివల్ల ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారిపోతుందని వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్రంలో మూలపేట, కాకినాడ గేట్‌వే, మచిలీపట్నం, రామాయపట్నంలలో నాలుగు కొత్త పోర్టులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో అభివృద్ధి దిశగా ఎపి పరుగులు పెడుతోందని తెలిపారు. పెట్టుబడులకు అన్ని విధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఎపిని ఒకసారి సందర్శించాలని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పారిశ్రామిక వేత్తలు టామ్ ఫ్రాంకో, టాడ్ రప్పర్ట్, ఎరిక్ గెర్టర్, రాబర్ట్ టిచియో తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ భాస్కరరావు

ఎరుకొండలో మరో ముగ్గురికి డయేరియా

ప్రజాశక్తి -పూసపాటిరేగ (విజయనగరం)

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం ఎరుకొండలో తాజాగా మరో ముగ్గురు డయేరియా బారినపడ్డారు. వీరు పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నారు. అందరి ఆరోగ్యం నిలకడగానే ఉందని పూసపాటిరేగ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజేష్ వర్మ తెలిపారు. బాధితులతో డిఎంహెచ్ఒ డాక్టర్ భాస్కరరావు మాట్లాడారు. మూడురోజుల నుంచి డయేరియా బారిన పడి పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న తొమ్మిది మంది శనివారం డిశ్చార్జి అయ్యారు. దీంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతోంది. ఎరుకొండతో పాటు పసుపు కొల్లవలస గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు.

పారిశ్రామిక కారిడర్లతో ఒరిగేదేముంది?

- రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విస్మరించడం విచారకరం
- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

పారిశ్రామిక కారిడర్ల ఏర్పాటుతో వెనుకబడిన శ్రీకాకుళం ప్రజలకు ఒరిగేదేముందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ ప్రశ్నించారు. శనివారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఒక లేఖ రాశారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల ఒకటో తేదీన పర్యటించిన సందర్భంగా జిల్లాలో విమానాశ్రయం, మూలపేట వద్ద పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు వంటివి హామీ ఇచ్చారని, ఇవేవీ అక్కడి ప్రజలు కోరుకున్నవి కావని తెలిపారు. ఇవి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేవి కావని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అనకాపల్లి, కాకినాడ, నెల్లూరు వంటి జిల్లాల్లో పారిశ్రామిక కారిడార్ల పేరుతో రైతుల నుంచి వేలాది ఎకరాల భూమిని బలవంతంగా సేకరించారని తెలిపారు. అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం గానీ, ఉపాధి కల్పించింది గానీ ఏమి లేదన్నారు. పైగా రైతులకు ఉన్న ఉపాధే పోయిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి వంశధార, నాగావళి నదులపై ప్రాజెక్టులు, ఆఫ్‌షోర్ ప్రాజెక్టు వంటివి అత్యవసరమని పేర్కొన్నారు. వాటిని పూర్తి చేయడంపై దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఆ రాష్ట్రం లేవనెత్తుతున్న అభ్యంతరాలను పరిష్కరించి, వంశధారపై నేరడి ప్రాజెక్టుతో సహా పెండింగ్ నీటి ప్రాజెక్టులన్నింటినీ సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పలాసలోని కిడ్నీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్‌లో పూర్తిస్థాయి శాశ్వత సిబ్బందిని నియమించడంతోపాటు మౌలిక వసతులను సమకూర్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రిమ్స్‌ను అభివృద్ధితోపాటు అంబేద్కర్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటిలో అధ్యాపకులను, సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్‌ను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించాలని, జీడి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరారు.

నవంబరు ఒకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రభుత్వం విస్మరించడం విచారకరమని పేర్కొన్నారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, హోంమంత్రి, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, వైసిపి నేత జగన్, బిజెపి జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు వంటి వారు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి కనీసం అది కూడా లేకపోయిందని పేర్కొన్నారు. నవంబరు ఒకటో తేదీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కాకపోతే రాష్ట్రం ఎప్పుడు ఏర్పడిందో సిఎం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎంతోమంది త్యాగాలు, పొట్టి శ్రీరాములు అమరత్వంతో ఏర్పడిన మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం మనకు గర్వ కారణమన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం విషయంలో మీరు వ్యవహరించిన తీరు అర్థం కావడం లేదని పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు వివరణ ఇచ్చే బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని తెలిపారు.

11 ఏళ్లుగా బెయిల్‌పైనే జగన్

- అక్రమాస్తుల కేసు జాప్యంతోనే జగన్, షర్మిల ఆస్తి పంచాయితీ
- సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ సిఎం వైఎస్ జగన్ 11 ఏళ్లుగా బెయిల్‌పైనే ఉన్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ గుర్తు చేశారు. ఒక వ్యక్తి ఇన్నేళ్లుగా బెయిల్‌పై బయట ఉండటం దేశ చరిత్రలోనే ఇది తొలిసారని అన్నారు. శనివారం నాడిక్కడ అజోయ్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ అక్రమాస్తుల కేసు 11 ఏళ్లుగా తేలలేదు కాబట్టే.. జగన్, షర్మిల మధ్య ఇప్పుడు ఆస్తుల పంచాయతీ వచ్చిందని విమర్శించారు. జగన్ విషయంలో దర్యాప్తు సంస్థలు ఏళ్ల తరబడి విచారణ చేస్తూనే ఉన్నాయని, ఇంకెంతకాలం ఇలా కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అండదండలతోనే జగన్ స్వేచ్ఛగా ఏళ్ల తరబడి బయట తిరుగుతున్నారని విమర్శించారు. జగన్ కేసుల వ్యవహారం బిజెపి చేతిలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకుండా రాజకీయం చేస్తుందన్నారు. తమిళనాడు, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలను లెఫ్ట్‌నెంట్ గవర్నర్ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీసేలా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక దేశం - ఒకే ఎన్నిక అనేది దేశానికి మంచిది కాదని అన్నారు. అధికారం కోసం దేశం వినాశనమైనా ఫర్వాలేదనేలా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు బలపడేకొద్దీ జాతీయ పార్టీలు నష్టపోతున్నాయని అభిప్రాయపడ్డారు. సిపిఐ క్షేత్ర స్థాయిలో బలపడటానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. జార్ఖండ్‌లో తొమ్మిది స్థానాల్లో సొంతంగా పోటీ చేస్తున్నామని, మహారాష్ట్రలో ఇండియా బ్లాక్ పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీలో ఉన్నామని వివరించారు.

నిరుద్యోగ రహిత రాష్ట్రమే లక్ష్యం

- టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు రాకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నిరుద్యోగ రహిత రాష్ట్రమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యాన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆపిన కానిస్టేబుల్ ఉద్యోగాలనూ భర్తీ చేస్తున్నామని తెలిపారు.

గ్రీవెన్స్ నిర్వహించిన దేవినేని, కొనకళ్ల

ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

మున్సిపాల్టీ ఉద్యోగోన్నతుల్లో సవరణలు

- ఎపిటిఎఫ్ అమరావతి విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపాల్టీ ఉద్యోగోన్నతుల్లో సవరణలు తేవాలని ఎపిటిఎఫ్ అమరావతి విజ్ఞప్తి చేసింది. జిఓ 74లో సవరణలు తెచ్చి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. కేడర్ స్ట్రెంత్‌లో 70 శాతం ఉద్యోగోన్నతులు ఇవ్వాలన్నారు. రెక్టిఫికేషన్ ఉద్యోగోన్నతి ఇచ్చిన సందర్భంలో సీనియార్టీకి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హెచ్ఎం ఉద్యోగోన్నతుల ద్వారా ఏర్పడే స్కూల్ అసిస్టెంట్ ఖాళీలకు కూడా ఉద్యోగోన్నతులు ఇవ్వాలని కోరారు. అభ్యంతరాలు తెలిపేందుకు మరో రెండు రోజులు అవకాశం కల్పించాలన్నారు.

కార్మికులున్న ఆటోపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

ఏనుగుల దాడిలో ధ్వంసమైన ఆటోను పరిశీలిస్తున్న ఎస్ఐ సంతోషికుమారి

పార్వతీపురం మన్యం జిల్లా పెదబొండపల్లి సమీపంలో శనివారం ఏనుగులు బీభత్సం సృష్టించాయి. భవన నిర్మాణ పనుల నిమిత్తం కార్మికులు వెళ్తున్న ఆటోపై దాడి చేశాయి. అప్రమత్తమైన కార్మికులు ఆటో దిగి పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పుట్టూరుకు చెందిన భవన నిర్మాణ కార్మికులు సీతానగరం మండలం అంకలాం గ్రామంలో భవన నిర్మాణ పనుల నిమిత్తం ఆటోలో వెళ్తున్నారు. గజబవలస కూడలిలో హఠాత్తుగా ఏనుగుల గుంపు ఎదురైంది. దీంతో కార్మికులంతా ప్రాణభయంతో ఆటోను వదిలి పరుగులు తీశారు. ఆ శబ్దానికి ఏనుగుల గుంపు పరుగెత్తుకుంటూ ఆటోను, దానికి కట్టి ఉన్న కాంక్రీట్ మిల్లర్‌ను ధ్వంసం చేశాయి. ఎస్ఐ సంతోషి కుమారి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పెద్ద బొండపల్లి నుండి నర్సిపురం వెళ్లే రహదారిలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నందున పాదాచారులు, వ్యవసాయ కార్మికులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రుణ ఎగవేతదారు శ్రీమతి సిహెచ్. వరలక్ష్మి యొక్క విషయానికి సంబంధించి ఆస్తి యొక్క విక్రయ తేది : 19.10.2024 కొరకు పొడగింపు నోటీసు

నోటీసు తేది : 19.10.2024కి కొనసాగింపుగా సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీమతి సిహెచ్. వరలక్ష్మి (రుణ ఎగవేతదారు) యొక్క ఆస్తులు ఇ-వేలము ప్లాట్ ఫారం https://bankeauction.com ద్వారా IBC, 2016 క్రింద విక్రయించుటకు ప్రతిపాదించబడినది.
బయానాతో పాటుగా EOI యొక్క దాఖలు కొరకు చివరి తేది : 11.11.2024న సా.5.00 గం. వరకు సైట్ తనిఖీ తేది : 11.11.2024న సా.5.00 గం. వరకు మరియు ఇ-వేలము తేది : 13.11.2024న ఉ.10.00 గం.ల నుండి మ.1.00 గం.లకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో). ఇతర నియమనిబంధనలన్ని ప్రచురణ తేది : 19.10.2024 ప్రకారం ఉంటాయి.

మలిగి మధుసూదన్ రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది : 03.11.2024, ప్రదేశం : హైదరాబాద్

రుణ ఎగవేతదారు శ్రీ సిహెచ్. ఆదెయ్య యొక్క విషయానికి సంబంధించి ఆస్తి యొక్క విక్రయ తేది : 19.10.2024 కొరకు పొడగింపు నోటీసు

నోటీసు తేది : 19.10.2024కి కొనసాగింపుగా సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీ సిహెచ్. ఆదెయ్య (రుణ ఎగవేతదారు) యొక్క ఆస్తులు ఇ-వేలము ప్లాట్ ఫారం https://bankeauction.com ద్వారా IBC, 2016 క్రింద విక్రయించుటకు ప్రతిపాదించబడినది.
బయానాతో పాటుగా EOI యొక్క దాఖలు కొరకు చివరి తేది : 11.11.2024న సా.5.00 గం. వరకు సైట్ తనిఖీ తేది : 11.11.2024న సా.5.00 గం. వరకు మరియు ఇ-వేలము తేది : 13.11.2024న ఉ.10.00 గం.ల నుండి మ.1.00 గం.లకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో). ఇతర నియమనిబంధనలన్ని ప్రచురణ తేది : 19.10.2024 ప్రకారం ఉంటాయి.

మలిగి మధుసూదన్ రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది : 03.11.2024, ప్రదేశం : హైదరాబాద్

రుణ ఎగవేతదారు ఎం హర్నాధ బాబు యొక్క విషయానికి సంబంధించి ఆస్తి యొక్క విక్రయ తేది : 19.10.2024 కొరకు పొడగింపు నోటీసు

నోటీసు తేది : 19.10.2024కి కొనసాగింపుగా సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీ హర్నాధ బాబు (రుణ ఎగవేతదారు) యొక్క ఆస్తులు ఇ-వేలము ప్లాట్ ఫారం https://bankeauction.com ద్వారా IBC, 2016 క్రింద విక్రయించుటకు ప్రతిపాదించబడినది.
బయానాతో పాటుగా EOI యొక్క దాఖలు కొరకు చివరి తేది : 11.11.2024న సా.5.00 గం. వరకు సైట్ తనిఖీ తేది : 11.11.2024న సా.5.00 గం. వరకు మరియు ఇ-వేలము తేది : 13.11.2024న ఉ.10.00 గం.ల నుండి మ.1.00 గం.లకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో). ఇతర నియమనిబంధనలన్ని ప్రచురణ తేది : 19.10.2024 ప్రకారం ఉంటాయి.

మలిగి మధుసూదన్ రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది : 03.11.2024, ప్రదేశం : హైదరాబాద్

భారత ప్రభుత్వం
పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
విజయవాడలోని ఉప కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, చెన్నై
గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్, ఇమెయిల్: iro.vijayawada-mefcc@gov.in
ప్రాంతీయ కార్యాలయం, చెన్నై

సత్యమేవ జయతే

ఆన్‌లైన్ ప్రతిపాదన నం.: FP/AP/ROAD/446298/2023 తేదీ: 15/08/2024

ది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణం, అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గది సంఖ్య 268, 1వ అంతస్తు, 4వ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ సచివాలయం. వెలగపూడి, అమరావతి గుంటూరు జిల్లా-522503

విషయం: 2.09 హెక్టార్ల మళ్లింపు ప్రతిపాదన. Sy లో అటవీ భూమి (RSR ప్రకారం భూమి రిజర్వ్ ఫారెస్ట్‌గా వర్గీకరించబడింది) దామగట్ల గ్రామంలో No.332 & 333, నందికొట్కూరు మండలం, రోల్పాడు బీట్, సెక్షన్, రోళ్లపాడు రేంజ్, PT ఆత్మకూర్ డివిజన్, నంద్యాల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI, PIU కర్నూలు నుండి NH-340C పునరావాసం మరియు అప్‌గ్రేడేషన్ (Km000 నుండి NH-340C. NH-40 / డిజైన్ కిమీ 0.000) నుండి మాండ్లెం నుండి (ప్రస్తుత కిమీ 38.000 / డిజైన్ కిమీ 30.600) (PKG-1) నుండి 4 లేన్‌లు సుగమం చేసిన భుజాలతో (డిజైన్ పొడవు 30.600 కిమీ) హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో NH(O) కింద ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI PIU-కర్నూల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

విషయం: 2.09 హెక్టార్ల మళ్లింపు ప్రతిపాదన. Sy లో అటవీ భూమి (RSR ప్రకారం భూమి రిజర్వ్ ఫారెస్ట్‌గా వర్గీకరించబడింది) దామగట్ల గ్రామంలో No.332 & 333, నందికొట్కూరు మండలం, రోల్పాడు బీట్, సెక్షన్, రోళ్లపాడు రేంజ్, PT ఆత్మకూర్ డివిజన్, నంద్యాల జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI, PIU కర్నూలు నుండి NH-340C పునరావాసం మరియు అప్‌గ్రేడేషన్ Km000 నుండి NH-340C. NH-40 / డిజైన్ కిమీ 0.000) నుండి మాండ్లెం నుండి (ప్రస్తుత కిమీ 38.000 / డిజైన్ కిమీ 30.600) (PKG-1) నుండి 4 లేన్‌లు సుగమం చేసిన భుజాలతో (డిజైన్ పొడవు 30.600 కిమీ) హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో NH(O) కింద ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI PIU-కర్నూల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

సర్/మేడమ్

సెక్షన్ '2 (1) ప్రకారం అటవీ భూమి మళ్లింపు కోసం కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి కోరుతూ పరివేష్ 2.0లో 1/8/2024న స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన నెం. FP/AP/ROAD/446298/2023ని సూచించాల్సిందిగా నేను ఆదేశించబడ్డాను.)' వాన్ (సంరక్షన్ ఇవాన్ సంవర్ధన్) అధినియం, 1980 పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, 2.09 మళ్లింపు కోసం వాన్ (సంరక్షన్ ఇవాన్ సంవర్ధన్) అధినియం, 1980లోని సెక్షన్ '2 (1)' కింద కేంద్ర ప్రభుత్వ సూత్రప్రాయ ఆమోదం (స్టేజ్-I)ని తెలియజేయవలసిందిగా నేను ఆదేశించబడ్డాను. హా ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAIకి అనుకూలంగా నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, రోళ్లపాడు బీట్, సెక్షన్, రోళ్లపాడు రేంజ్, రోల్‌పాడు బీట్, సెక్షన్, దామగట్ల గ్రామంలోని సై.నెం.332 & 333లో అటవీ భూమి (RSR ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్‌గా వర్గీకరించబడింది) , పునరావాసం మరియు NH-340C అప్‌గ్రేడేషన్ కోసం PIU కర్నూలు (ప్రస్తుత కిమీ 5.400 NH- 40 /డిజైన్ కిమీ 0.000) నుండి మాండ్లెం వరకు (ప్రస్తుత కిమీ 38.000 /డిజైన్ కిమీ 30.600 పొడవుతో (P4 నుండి 30.600 వరకు ఉండాలి) కింది షరతులకు లోబడి ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NHAI, PIU-కర్నూల్‌కు అనుకూలంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో NH(O) కింది షరతులకు లోబడి:-

సాధారణ పరిస్థితులు

క్ర.సం	షరతులు
1.1	మళ్లించిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితి మారదు
1.2	భారతదేశం యొక్క నికర ప్రెజెంట్ విలువ (NPV)ని అప్పటి అమలులో ఉన్న రేటుతో చెల్లించే సమయంలో, గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ తుది నిర్ణయం ప్రకారం, NPV యొక్క అదనపు మొత్తాన్ని చెల్లించడానికి వినియోగదారు ఏజెన్సీ హామీని ఇస్తుంది.
1.3	అటవీ భూమిలో లేబర్ క్యాంపు ఏర్పాటు చేయరాదు
1.4	సమీపంలోని అటవీ ప్రాంతాలపై ఎటువంటి నష్టం మరియు ఒత్తిడిని నివారించడానికి, సైట్‌లో పనిచేసే కార్మికులు మరియు సిబ్బందికి వినియోగదారు ఏజెన్సీ ఇంధనాలను అందించాలి.
1.5	అటవీ భూమిని ప్రతిపాదనలో పేర్కొన్నది కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు
1.6	కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ప్రతిపాదన యొక్క లేఅవుట్ ప్లాన్ మార్చబడదు
1.7	మళ్లించడానికి ప్రతిపాదించబడిన అటవీ భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఏ ఇతర ఏజెన్సీకి, శాఖకు లేదా వ్యక్తికి బదిలీ చేయరాదు.
1.8	ప్రక్కనే ఉన్న వృక్షజాలం మరియు జంతుజాలానికి ఎటువంటి నష్టం జరగదు
1.9	ప్రాజెక్ట్ పనిని అమలు చేయడానికి నిర్మాణ సామగ్రిని రవాణా చేయడానికి అటవీ ప్రాంతం లోపల అదనపు లేదా కొత్త మార్గాలు నిర్మించబడవు.
1.10	ప్రాజెక్ట్ కోసం వినియోగించబడిన మొత్తం అటవీ ప్రాంతం 2.09 హెక్టార్లకు మించకూడదు.
1.11	సంబంధిత డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, పరిసర ప్రాంతంలోని అడవిపై ఎటువంటి దుష్ప్రభావం చూపకుండా పర్యవేక్షించి అవసరమైన ఉపశమన చర్యలు తీసుకుంటారు.
1.12	వినియోగదారు ఏజెన్సీ ప్రతి సంవత్సరం మార్చి చివరి నాటికి పైన పేర్కొన్న షరతులకు సంబంధించి వార్షిక స్వీయ-సమ్మతి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ప్రాంతీయ కార్యాలయానికి సమర్పించాలి.
1.13	ప్రాజెక్ట్‌కి వినియోగదారు ఏజెన్సీ ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు, మార్గదర్శకాలు, గౌరవనీయమైన కోర్ట్ ఆర్డర్ (లు) మరియు NGT ఆర్డర్ (ల) యొక్క అన్ని నిబంధనలకు లోబడి ఉండాలి, ఏదైనా ఉంటే, ప్రస్తుతానికి అమలులో ఉంది.
1.14	అటవీ హక్కుల చట్టం, 2006 ప్రకారం వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980 కింద జారీ చేయబడిన నియమాలు/మార్గదర్శకాల ప్రకారం కట్టుబడి ఉండాల్సిన షరతులు ఖచ్చితంగా పాటించబడతాయి.
1.15	రక్షణ మరియు అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా ఇతర షరతుల తో పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణ.
1.16	ఈ షరతుల్లో దేనినైనా ఉల్లంఘిస్తే వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980 ఉల్లంఘనగా పరిగణించబడుతుంది మరియు సంబంధిత చట్టం, నియమాలు మరియు మార్గదర్శకాల ప్రకారం సూచించిన విధంగా చర్య తీసుకోబడుతుంది.

ప్రామాణిక పరిస్థితులు

క్ర.సం	షరతులు
2.1	వినియోగదారు ఏజెన్సీ వాలును స్థిరంగా ఉంచడానికి అవసరాన్ని బట్టి రిటైనింగ్ వాల్స్, బ్రెస్ట్ వాల్స్ మరియు డ్రైనేజీని అందిస్తుంది.
2.2	రోడ్డు వెడల్పు వెలుపల ఓవర్ బర్డెన్ వేయకూడదు. భూమి కోతలలో ఉత్పన్నమయ్యే చెత్తను నిర్దేశించిన డంపింగ్ ప్రదేశాలలో పారవేస్తారు మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ బురద/శిధిలాలు కొండ వాలులపైకి వెళ్లడానికి అనుమతించబడవు.
2.3	IRC స్పెసిఫికేషన్ ప్రకారం, 7-10 సంవత్సరాల నిర్వహణతో, ప్రాజెక్ట్ వ్యయంతో రోడ్డుకు ఇరువైపులా మరియు మధ్య అంచున స్ట్రిప్ ప్లాంటేషన్‌ను పెంచడానికి వినియోగదారు ఏజెన్సీ ఏర్పాట్లు చేస్తుంది. IRC-SP-21-2009 (ల్యాండ్‌స్కేపింగ్ & చెట్ల పెంపకంపై మార్గదర్శకాలు) ప్రకారం, చివరి క్లియరెన్స్‌కు ముందు రహదారికి ఇరువైపులా, తాజా 2-3 వరుసల పొడవైన భ్రమణ స్వదేశీ చెట్లను అందించే డిజైన్‌ను వినియోగదారు ఏజెన్సీ సమర్పించాలి.
2.4	వినియోగదారు ఏజెన్సీ రాష్ట్ర అటవీ శాఖతో సంప్రదించి ప్రాజెక్ట్ వ్యయంతో సమగ్ర నేల సంరక్షణ చర్యలను చేపడుతుంది.

నిర్దిష్ట పరిస్థితులు

క్ర.సం	షరతులు
3.1	వినియోగదారు ఏజెన్సీ ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తుంది, అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV) ఈ ప్రతిపాదన కింద మళ్లించబడుతుంది, మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకం ప్రకారం 06/01/2022 నాటి ఉత్తరం నం.5-3/2011-FC (Vol-I). అవసరమైన నిధులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్ర సంబంధిత CAMPA ఖాతాలోకి బదిలీ చేయబడతాయి.
3.2	నందికొట్కూరు మండలం రోళ్లపాడు గ్రామంలోని Sy No132/B2లో గుర్తించబడిన 2.19 హెక్టార్ల అటవీయేతర భూమిని పరిహార అడవుల పెంపకం కోసం రాష్ట్ర అటవీ శాఖకు అనుకూలంగా బదిలీ చేసి మార్చాలి.
3.3	రాష్ట్ర అటవీ శాఖకు అనుకూలంగా బదిలీ చేయబడిన మరియు మార్చబడిన అటవీయేతర భూమిని భారత అటవీ చట్టం, 1927లోని సెక్షన్ 29 లేదా స్థానిక అటవీ చట్టంలోని సంబంధిత సెక్షన్(ల) కింద రాష్ట్ర ప్రభుత్వం రక్షిత అడవులుగా ఆధినియం కింద తుది ఆమోదం తెలియచేయాలి. నోడల్ అధికారి ఈ విషయంలో సమ్మతిని నివేదిస్తారు, అలాగే అటవీయేతర భూమిని రక్షిత అడవిగా ప్రకటించే అసలు నోటిఫికేషన్ కాపీతో పాటు 'సూత్రం' ఆమోదానికి అనుగుణంగా ఉండాలి.
3.4	పథకం ప్రకారం ముస్లమడుగు సెక్షన్‌లోని ఆత్మకూర్ రేంజ్, ఆత్మకూర్ రేంజ్‌లోని గుమ్మడాపురం బీట్‌కు చెందిన గువ్వలకుంట్ల - బి ఆర్‌ఎఫ్‌లోని కాంప్ నెం 828లో గుర్తించబడిన క్షీణించిన అటవీ భూమిలో 4.18 హెక్టార్లలో (గుర్తించిన 5.03 హెక్టార్లలో) నష్టపరిహార అడవుల పెంపకాన్ని (సిఎ) పెంచాలి. రాష్ట్ర అటవీ శాఖ ద్వారా. రాష్ట్ర అటవీ శాఖ ప్రతిపాదించిన విధంగా CA పథకం అమలు ఖర్చు వినియోగదారు ఏజెన్సీ నుండి గ్రహించబడుతుంది.
3.5	మళ్లించాల్సిన అటవీ ప్రాంతం మరియు CA ప్రాంతం యొక్క KML ఫైల్ అన్ని అవసరమైన వివరాలతో e-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది మరియు GPS idలతో పాటు సమర్పించబడుతుంది.
3.6	ప్రతిపాదిత అటవీ ప్రాంతం యొక్క సరిహద్దును వినియోగదారు ఏజెన్సీ ఖర్చుతో 4 అడుగుల ఎత్తైన సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను 20 మీటర్ల ఎడముగా సరిగ్గా నంబరుతో ఏర్పాటు చేయడం ద్వారా నిర్వహించబడుతుంది.

పైన పేర్కొన్న షరతుల నెరవేర్పుపై సమ్మతి నివేదిక అందిన తర్వాత, వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) ఆదిహినియం 1980లోని సెక్షన్-2 (1) ప్రకారం తుది ఆమోదం కోసం ప్రతిపాదన పరిగణించబడుతుంది. తుది ఆమోదం వరకు అటవీ భూమి బదిలీ అమలు చేయబడదు. ఈ విషయంలో ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

ఇంకా, ఈ లేఖను జారీ చేసిన తేదీ నుండి 2 సంవత్సరాల కాలానికి ఈ సూత్రప్రాయ ఆమోదం చెల్లుబాటు అవుతుందని కూడా గమనించవచ్చు. 2 సంవత్సరాలలోపు పైన పేర్కొన్న షరతులను పాటించని సందర్భంలో, సూత్రప్రాయ ఆమోదం శూన్యమైనది మరియు శూన్యమైనదిగా పరిగణించబడుతుంది.

తమ విశ్వాసపాత్రుడు (యువర్స్ ఫెయిత్ ఫుల్లీ)
(బాలాజీ కరి)
అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ (సెంట్రల్), IRO

సంపాదకీయం

కూతురు

"ఉదయమెప్పుడూ/ కూతురు లానే/ అందంగా, ఆప్యాయంగా వస్తుంది/ ఉన్నంతసేపూ ఉత్సాహమే/ చీకటిలో కూరుకు పోకుండా/ చంద్రుడ్ని వెలిగించి/ లోనున్న నక్షత్రాల్ని బయటకులాగి/ కనుమరుగవుతున్న సూర్యుడిలా/ తనింటికి అమ్మాయి" అంటారో కవి. అమ్మ ఎంత కష్టమైనా తనే పడుతుందిగానీ.. కూతురికి పని చెప్పదు. కూతురంటే అంత మురిపెం. భార్య ఎంత కష్టపడుతున్నా చూసీచూడనట్లుండే భర్త... కూతురు చిన్న పనిచేసినా తట్టుకోలేడు. భార్య బిర్యానీ చేసినా చిన్న కాంప్లిమెంట్ కూడా ఇవ్వడుగానీ, కూతురు మ్యాగీ చేసినా... అదో గిన్నిస్‌బుక్ రికార్డులా గొప్పగా చెప్పుకుని సంతోషపడతారు పిచ్చినాన్నలు. ఏ కష్టం తన కూతురి దరిచేరనివ్వని అడ్డుగోడ నాన్నయితే, కూతురు మనసులోని కష్టాన్ని కూడా కనిపెట్టి... భరోసానిచ్చేది, నీడలా నిలిచేది అమ్మ. అందుకే ఏ ఇంట్లోనైనా గారం చేసేది, మారాం పెట్టేది కూతురే. కూతురికి ప్రేమను పంచడంలో రాజు-పేద తేడా వుండదు. జార్ఖండ్‌లో ఓ వ్యక్తి కూతురికి అంగరంగ వైభవంగా వివాహం చేస్తాడు. ఏడాదికూడా గడవకుండానే అత్తింటి వేధింపులు భరించలేని కూతురి కన్నీళ్లు చూడలేకపోతారు. వివాహం ఎంత ఘనంగా చేశారో అంతే ఘనంగా అత్తింటి నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొస్తారు. తమ కుమార్తెకు విముక్తి కలిగిందని సంబరాలు చేసుకుంటారు. అందరు తల్లిదండ్రులు ఇంత సాహసం చేయలేకపోవచ్చుగాని... ఇంతకంటే ఎక్కువ మానసిక క్షోభనైతే అనుభవిస్తారు.

వివాహమైనా...కాకున్నా-కుటుంబంతో పెనవేసుకున్న బంధం ఆడపిల్లది. తల్లిదండ్రుల కుటుంబంలో కొడుకుతోపాటు కూతురు కూడా ఎప్పటికీ భాగమే. చాలా కుటుంబాల్లో వివాహం కాగానే... ఆ కుటుంబంతో తనకేమీ సంబంధం లేదని, చుట్టం చూపుగా రావడం మినహా మరేమీ సంబంధం లేదన్నట్లు వుంటుంది. కానీ, ఇదంతా తప్పని... ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల స్పష్టం చేసింది. జగదీష్ అనే వ్యక్తి విజయవాడ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో స్వీపర్‌గా పనిచేస్తూ 2013లో మరణించారు. కారుణ్య నియామకం కింద తండ్రి ఉద్యోగం తనకివ్వాల్సిందిగా ఆయన కుమార్తె దేవస్థానం ఈవోకు వినతిపత్రం సమర్పించారు. రకరకాల కారణాలు చూపిన అధికారులు స్పందించకపోగా, ఆమె అభ్యర్థన తిరస్కరిస్తున్నట్లు 2018లో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో 2021లో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల... ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి... వివాహిత కుమార్తె కారుణ్య నియామకానికి అర్హురాలని స్పష్టం చేశారు. 'కారుణ్య నియామక పథకం అమలులో వివాహం చేసుకున్న కుమార్తెల విషయంలో వివక్ష చూపేలా షరతులు విధించడం చట్టవిరుద్ధం. వివాహమైన కుమారుడి విషయంలో లేని అనర్హత, వివాహమైన కుమార్తె విషయంలో చూపడం వివక్షే. పెళ్లయినా, కాకపోయినా... కుమార్తె, కుమారుడు జీవితాంతం తల్లిదండ్రుల కుటుంబంలో భాగమే. పెళ్లి కారణంతో కుమార్తెను ఆమె తల్లిదండ్రుల కుటుంబంలో సభ్యురాలు కాదనడం దుర్మార్గం' అని జస్టిస్ మన్మథరావు తీర్పులో పేర్కొన్నారు.

ప్రతి తల్లీదండ్రీ తమ కుమార్తెలను అల్లారు ముద్దుగా పెంచుకుంటారు. ఆడంబరంగా వివాహం చేస్తారు. అయితే, జీవిత భాగస్వామి, కుటుంబం ఆమె పట్ల తప్పుగా ప్రవర్తిస్తే... అక్కడే వుండి బాధలుపడి, చివరికి ప్రాణాలు తీసుకుంటే... దానికి బాధ్యులు ఎవరు? అలాంటి పరిస్థితిలో అమ్మాయిలు గౌరవంగా తమ పుట్టింటికి తిరిగొచ్చే అవకాశం వుండాలి. పురుషాధిక్య సమాజం సృష్టించిన అంతులేని అణచివేత, వివక్ష... ఆడపిల్ల హక్కులను, స్వేచ్ఛను హరించివేసింది. 'అవనిలో సగం... ఆకాశంలో సగం' అని ఎన్ని కబుర్లు చెప్పినా, గర్భం దాల్చడం, అబార్షన్ తన హక్కు అని అమెరికా ఎన్నికల్లో సైతం చర్చ నడుస్తోన్నా, పెదాలు పలికే పదాలు...ఆచరణలో అవహేళనకు గురవుతున్నాయి. ఆడపిల్ల అని గర్భ విచ్ఛిత్తికి పాల్పడుతున్న వారినీ చూస్తున్నాం. 'కంటే కూతుర్నే కనాలి రా/ మనసుంటే మగాడిలా పెంచాలి రా' అంటారో సినీ కవి. కొడుకే కాదు... కుమార్తె కూడా తన తల్లిదండ్రుల కుటుంబంలో ఎప్పటికీ భాగమే. 'మగకీ ఆడకీ/ శీలాన్నీ, ఆస్తినీ/ సమంగా వర్తింపించండి' అంటారు కవయిత్రి రేవతీదేవి. ఆడపిల్లల హక్కుల పట్ల సానుకూలంగా, సాధికారంగా స్పందించాలి. ఆ దిశగా ఈ తీర్పు ఒక ముందడుగు.

మహనీయుల మాట



దేవుడు ఒక్కడే అయితే... మానవులందరూ దేవుడి బిడ్డలే అయితే...ఇన్ని మతాలెందుకు? వీటి మధ్య ఇంత హింసాకాండ ఎందుకు? ప్రతి మతస్తులూ తమ దేవుణ్ణి నమ్మితేనే మోక్షం, ఇతర దేవుళ్లను నమ్మడం దైవ ద్రోహం అని కత్తులు నూరడం ఏమిటి?

- గోరా,
ఆధునిక నాస్తికోద్యమ నిర్మాత.

మోహన్ భగవత్ టు మోడీ...అదే దాడి!

ప్రస్తుతం


తెలకపల్లి రవి

మోడీ ఆరోపించిన మరో అంశం దేశానికి వ్యతిరేకంగా రకరకాల శక్తులు అర్బన్ నగ్జల్స్ రూపంలో పని చేస్తున్నారట. దీపావళికి ముందు మోడీ ఈ మాటలు చెప్పారు గానీ దసరా సందేశంలోనే ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ మార్క్సిస్టులు సాంస్కృతిక రంగంలో చొరబడుతున్నారని హెచ్చరించారు. మీడియా విద్యా సంస్థలూ మేధావులు వారి గుప్పిట్లోనే వున్నారని వాపోయారు. హిందూమతం వల్లనే దేశం ఐక్యంగా వుందని ఆ ప్రాతిపదికనే ఏకీకృతం చేయాలని పిలుపునిస్తూ మార్క్సిస్టులు, వోకిజం (మేల్కొల్పు) వాదులు ఇందుకు అడ్డు తగులుతూ దేశానికి ముప్పు తెస్తున్నారని భగవత్ వ్యాఖ్యానించారు. ఇటీవలనే యు.పి ముఖ్యమంత్రి యోగి కూడా హిందువులు ఏకం కావాలని పిలుపునివ్వడం ఇప్పుడు మోడీ మాటలు ఒకే వ్యూహంలో భాగమే.

తనకు తానే తుమ్మి చిరంజీవ అనుకున్నారని సామెత. ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన ఎన్డీయే కూటమి పరిస్థితి అలాగే వుంటుంది. తమ హయాంలో జరిగిన ప్రగతికి ప్రపంచం దిగ్భ్రాంతి చెందుతోందని, ప్రపంచం భారత దేశం వంక చూస్తున్నదని అహోరాత్రులు చెబుతూనే వుంటారు. ఇందుకు ఆధారాలు చూపుతారా అంటే అదీ వుండదు. అంతర్జాతీయ మీడియాలో విమర్శలు వస్తే వెంటనే కట్ట కట్టుకుని దాడి చేస్తారు. సోషల్ మీడియాలో మొదలై కేంద్ర మంత్రుల దాకా ఆ పవిత్ర ఖండనలో పాలు పంచుకుంటారు. ఈ ప్రహసనం పదేళ్లుగా సాగుతూనే వుంది. తాజాగా అక్టోబరు 31వ తేదీన ప్రధాని మోడీ సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం తతంగంలో ఇదే చేశారు. సర్దార్ పటేల్ విగ్రహం దగ్గర ప్రసంగిస్తూ ఏకపక్ష వ్యాఖ్యానాలు గుప్పించారు. అసలు ఆ రోజును పటేల్‌తో ముడి పెట్టి ఈ ఉత్సవం జరపాలని నిర్ణయించడమే పెద్ద రాజకీయం. ఎందుకంటే దీర్ఘకాలం దేశాన్ని పాలించిన ప్రధాని ఇందిరా గాంధీ అధికార నివాసంలోనే కుట్రపూరితంగా హత్యకు గురైన రోజు అది. రాజకీయ విభేదాలు, ఎవరి తప్పొప్పులు ఎలా వున్నా దేశ చరిత్ర మారదు. అందులోనూ అత్యున్నత పదవిలో వున్న ప్రధాని హత్యకు గురైన ఘటన ఉద్వేగంతో ముడిపడి వుంది. అదే రోజున సిక్కులపై ఊచకోత కూడా జరిగింది. బిజెపి వ్యూహంలో ఈ రెండో అంశాన్నే చెబుతూ ప్రధాని ఇందిర హత్యను విస్మరించే విధానం మొదలుపెట్టారు. ఎక్కడో అమెరికాలో కెనడీ హత్య గురించి దశాబ్దాల తరబడి చెప్పే బడా మీడియా కూడా నాటి చరిత్రను పూర్తిగా వదిలేసింది. ఎందుకంటే ఏ ప్రముఖ పత్రికలోనూ ఛానల్‌లోనూ ఆమె గురించిన రాతలు లేవు. ఒక పెద్ద పత్రిక సిక్కులపై హత్యాకాండ గురించి మాత్రం రాసింది. మీడియా పాలకుల చెప్పుచేతల్లో ఎంతగా చిక్కుకుపోయింది దీన్నిబట్టే తెలుస్తుంది. సర్దార్ పటేల్ నామస్మరణతో నాటి అత్యున్నత నాయకుడు నెహ్రూను మరుగుపర్చడం మోడీ వ్యూహం. అయితే పార్టీలు ఏవైనా హత్యలకు గురైన కీలక నాయకులను కూడా విస్మరించడం మొదలు పెడితే చరిత్రకే అపచారం తప్పదు.

370 రద్దు రాజ్యాంగ రక్షణా?

వర్తమానానికి వస్తే మోడీ ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలలో తలకిందులు తర్కం, రాజకీయ వ్యూహం దిగ్భ్రాంతి కలిగిస్తాయి. మొదటే చెప్పినట్టు దేశం అమోఘంగా పురోగమించిందని తనకు తనే కితాబులిచ్చుకోవడం ఒకటి. అంతకు మించింది రాజ్యాంగ రక్షకుడుగా తనను తాను చెప్పుకున్న తీరు. దేశంలో రాజ్యాంగ మూల సూత్రాలపై జరుగుతున్న దాడి గురించి దేశమంతా ఆందోళన చెందుతున్నది. మొన్నటి ఎన్నికల్లో ప్రజల తీర్పులోనూ ఆ విషయం ద్యోతకమైంది. 400 సీట్ల కోతల నుంచి సగానికి కొంచెం ఎక్కువగా మాత్రమే తెచ్చుకున్న మోడీ కూడా దీన్ని గుర్తించి రాజ్యాంగ పటానికి పూజలు ప్రారంభించారు కూడా. అంతకు ముందు రెండు సార్లు గెలిచినప్పుడు ఈ షో లేదే మరి? రాజ్యాంగ రక్షణ గురించి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా పదే పదే ప్రస్తావించడం, విచారణలో వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఇవేవీ గమనించకుండా మోడీ రాజ్యాంగ గ్రంథం పట్టుకున్నారనుకుంటే పొరబాటే. కానీ మొన్నటి ప్రసంగంలో ఆయన తీసుకున్న వాదనే వింతగా వుంది. రాజ్యాంగం పేరుతో తమకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆయన ఆరోపణ! ఒకే దేశం ఒకే పన్ను, ఒకే కార్డు వంటి వాటిని ఏకరువు పెట్టిన తర్వాత ఒకే దేశం ఒకే రాజ్యాంగం వుండేలా తాము కీలక చర్యలు తీసుకున్నామని కొత్త పాట ఆలపించారు. కాశ్మీర్ 370వ అధికరణం రద్దుకు సమర్థన ఇది. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక నిబంధనలు ఇవ్వడం వేరే రాజ్యాంగం అవుతుందా? ఇప్పటికీ అనేక రాష్ట్రాలకు కొన్ని విషయాల్లో ప్రత్యేక నిబంధనలు వున్నాయి. 370 అధికరణం రద్దు నిజానికి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీసిన చర్య. ఇటీవలి ఎన్నికలలో కాశ్మీర్ ప్రజలు ఆ చర్యను తిరస్కరించారు కూడా. అయినా అదే తమ విజయమైనట్టు, ఒకే రాజ్యాంగం అమలులోకి తెచ్చినట్టు చెప్పుకోవడం మోడీ గడుసుతనం తప్ప ఇసుమంత నిజం లేదు. రాజ్యాంగ మూల సూత్రాలైన లౌకికతత్వం, సమాఖ్యతత్వం, ప్రజాస్వామ్య భావప్రకటనా స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సార్వభౌత్వం కీలకమైనవి. ఇందులో ప్రతిదానిపైన పనిగట్టుకుని దాడి చేసిన, చేస్తున్న మోడీ అదేదో రాజ్యాంగ రక్షణగా చెప్పుకోవడం వింతల్లో వింత.

కాశ్మీర్ పరిస్థితే అన్ని రాష్ట్రాలకీనా?

మోడీకి గడుసుతనం ఎక్కువే కావొచ్చుగానీ ప్రజల తెలివిని మరీ తక్కువ అంచనా వేస్తే చెల్లుతుందా? ఉన్న ఒక రాజ్యాంగ స్ఫూర్తిని భగ్నం చేసే మహత్కార్యంలో ఆయన 370 అధికరణం రద్దు తర్వాత దేశంలోని రాష్ట్రాలన్నిటికీ ఎసరు పెట్టడం యాదృచ్ఛికం కాదు. ఈ జాతీయ సమైక్యతా ప్రసంగంలోనే ఒకే దేశం ఒకే ఎన్నిక మంత్రోచ్ఛారణలో మర్మం అదే. మిగిలిన రాష్ట్రాలకూ అదే గతి పట్టిస్తానని ఆయన సందేశం సంకేతం కూడా. ఎందుకంటే రాజ్యాంగం రెండవ అధికరణం దేశాన్ని రాష్ట్రాల సమాఖ్య (యూనియన్ ఆఫ్ స్టేట్స్) అని నిర్వచిస్తున్నది. అమెరికాలో లాగా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో లాగా రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాంగాలు లేకున్నా స్వయం ప్రతిపత్తి వుండాలని రాజ్యాంగం అభిలషించింది గనకే ఇలా స్పష్టంగా పేర్కొంది. కానీ 'ఒకే దేశం, ఒకే కార్డు, ఒకే పన్ను, ఒకే రేషన్, ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే నేత...' ఇలా ఒన్ మానియా పట్టిన మోడీజీ ఒకే ఎన్నిక వుంటేనే ఒకే దేశం అంటున్నారు. ఇది అక్షరాలా ఆరెస్సెస్ తరహా కేంద్రీకృత పెత్తనాన్ని, కార్పొరేట్ తరహా ఒకే మార్కెట్ వ్యూ వ్యూహాన్ని కలగలపిన ఆరెస్సెస్ మాజీ ప్రచారక ప్రావీణ్యమే.

పంజాబ సింధు గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కళ వంగ..అంటూ రవీంద్రనాథ్ టాగూర్ పాడినప్పటికి దేశ స్వాతంత్ర్యం కనుచూపు మేరలో లేదు. రాష్ట్రాలూ ఈ విధంగా లేవు. దక్షిణాది రాష్ట్రాలూ భాషలన్నిటినీ కలిపి ద్రావిడ అన్నారు. సింధ్ ప్రాంతం ఇప్పుడు ఇండియా లోనే లేదు. అయినా ఈ దేశ చరిత్రను, స్వభావాన్ని ఆయన గానం చేశాడు గనక దాన్నే జాతీయ గీతంగా పాడుకుంటున్నాం. విభిన్న భాషా సంస్కృతుల సమ్మేళనమైన భారత దేశం వైవిధ్య వైభవానికి సంకేతంగా గౌరవించుకుంటున్నాం. అందులోంచి పుట్టిన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి దేశాన్ని ఒక్క తాటిపై నడిపింది. ఒకే దేశం, ఒకే కార్డు, ఒకే పరీక్ష, ఒకే పన్ను, ఒకే భాష, ఒకే మతం, ఒకే నాయకుడు వంటి నినాదాలూ విధానాలూ ఇందుకు పూర్తి విరుద్ధమైనవి. కేంద్రం లోని మోడీ ప్రభుత్వం బలవంతంగా ముందుకు తెస్తున్న ఒకే దేశం ఒకే ఎన్నిక (వన్ కంట్రీ వన్ ఎలక్షన్) పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తిని తోసిపుచ్చే కేంద్రీకృత పెత్తనానికి బాట వేస్తుంది. రాజ్యాంగంలో 83,85 అధికరణాలు లోక్‌సభకు, 172, 174 అధికరణాలు శాసనసభకు సంబంధించిన ఏర్పాటు ముగింపు వంటి అంశాలలో దిశానిర్దేశం చేస్తున్నాయి. 356వ అధికరణం శాసనసభ రద్దుకు ఉద్దేశించింది. రాజ్యాంగ నిర్మాతలు దూరదృష్టితోనూ ప్రజాస్వామిక చైతన్యంతోనూ ఈ నిర్దేశం చేశారు. అనుభవంలోనూ అనేక గుణపాఠాలున్నాయి. ప్రజల తీర్పుతో ప్రాతినిధ్యం పొందిన వారే పాలించాలన్నది ప్రజాస్వామ్య రాజ్యాంగంలో మూల సిద్ధాంతం. రెండు సభా సమావేశాల మధ్య ఆరు నెలలకు మించి వ్యవధి వుండకూడదనే కీలక సూత్రంతో ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నాయి తప్ప అయిదేళ్లు వుండాలన్న షరతు కూడా లేదు. ఆ స్ఫూర్తికి భంగం కలిగించే వాదనలు పైకి ఎంత ఆకర్షణగా వినిపించినా దురుద్దేశపూరితమైనవే.

ప్రజా తీర్పు లేని పెత్తనమా?

నిబంధనలు మార్చేసి ఒకే దేశం ఒకే ఎన్నికకు నిర్ణయాలు చేయడమే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తి తీర్పునకూ విరుద్ధం. వేర్వేరు సభల సమస్యల వల్ల ఇతర సభల రద్దు లేదా పొడగింపు చేస్తే దానివల్ల ఎన్నికల ఖర్చు తగ్గకపోగా పెరుగుతుంది. ఈ విధానంతో సభలను ముందుగా రద్దు చేయడం లేదా పొడిగించడం కేంద్రం ఇష్ట ప్రకారం పాలించడానికి దారి అవుతుంది. 1990లో చంద్రశేఖర్ ప్రభుత్వం పడిపోయాక అప్పటి రాష్ట్రపతి వెంకట్రామన్ జాతీయ ప్రభుత్వం అంటూ అనేక పార్టీలతో చర్చలు జరపడం తీవ్ర విమర్శకు గురైంది. ఇక రాష్ట్రాల ఎన్నికల మధ్య తేడా రావడానికి కారణమే కేంద్రం నిరంకుశంగా ఆ ప్రభుత్వాలను రద్దు చేయడం లేదా ఫిరాయింపులతో కూలదోసుకోవడం. ఇలాంటి ప్రతి సందర్భంలోనూ కృత్రిమంగా పొడిగించడమంటే ప్రజల ఎన్నికతోనే పాలన జరగాలన్న సూత్రాన్ని మంటగలపడమే. సమాఖ్య సూత్రాలు, భాషా సాంస్కృతిక వైవిధ్యం, ప్రతిపత్తి అసలే దెబ్బతినిపోతాయి. మరో ముక్కలో చెప్పాలంటే కాశ్మీర్‌కు 370 రద్దుతో జరిగిందే దేశంలోని 28 రాష్ట్రాలకూ జరుగుతుందన్నమాట. నిజానికి ఒకే ఎన్నికలకు సంబంధించి కేంద్ర క్యాబినెట్ ముందే ఒక నిర్ణయం చేసి దాన్ని అమలు పర్చే విధానాన్ని నిర్ణయించడం కోసం ఒక మాజీ రాష్ట్రపతికి ఇలా ఒక కమిటీ బాధ్యత అప్పగించడం కూడా గతంలో జరగలేదు. అయినా దీనివల్ల ఒకే రాజ్యాంగం అమలు చేస్తామంటూ ప్రధాని చెప్పుకుంటున్నారంటే ఏమనుకోవాలి?

మోహన్ భగవత్ టు మోడీ

మోడీ ఆరోపించిన మూడో అంశం దేశానికి వ్యతిరేకంగా రకరకాల శక్తులు అర్బన్ నగ్జల్స్ రూపంలో పని చేస్తున్నారట. దీపావళికి ముందు మోడీ ఈ మాటలు చెప్పారు గానీ దసరా సందేశంలోనే ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ మార్క్సిస్టులు సాంస్కృతిక రంగంలో చొరబడుతున్నారని హెచ్చరించారు. మీడియా విద్యా సంస్థలూ మేధావులు వారి గుప్పిట్లోనే వున్నారని వాపోయారు. హిందూ మతం వల్లనే దేశం ఐక్యంగా వుందని ఆ ప్రాతిపదికనే ఏకీకృతం చేయాలని పిలుపునిస్తూ మార్క్సిస్టులు, వోకిజం (మేల్కొల్పు) వాదులు ఇందుకు అడ్డు తగులుతూ దేశానికి ముప్పు తెస్తున్నారని భగవత్ వ్యాఖ్యానించారు. ఇటీవలనే యు.పి ముఖ్యమంత్రి యోగి కూడా హిందువులు ఏకం కావాలని పిలుపునివ్వడం ఇప్పుడు మోడీ మాటలు ఒకే వ్యూహంలో భాగమే. భగవత్ మార్క్సిస్టు పదం వాడితే మోడీ అర్బన్ నగ్జల్స్ పదం తీసుకురావడంలోనూ చాలా రాజకీయం వుంది. వాస్తవానికి ఇవి రెండూ ఒకటి కాదని అందరికీ తెలుసు. అడవుల్లో నగ్జల్స్ అంతరించారు గనక పట్టణాల్లో చొరబడ్డారంటూ కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టులు, కళాకారులు, రచయితల వరకూ అందరినీ అదే ముద్రతో చిత్రించడం వ్యూహాత్మకమే. మావోయిస్టులను ఎన్‌కౌంటర్లతో తుడిచిపెట్టడం సాధ్యమా అనేది ఒకటైతే సైద్ధాంతికంగా వారితో ఏ సంబంధం లేని వారందరినీ ఆ పేరుతో చూపడం అతి తెలివి మాత్రమే. అభిప్రాయాల తేడాలేవైనా ప్రగతిశీలవాదులు, ప్రజాస్వామిక శక్తులూ ఎప్పుడూ రాజ్యాంగ విలువల కోసం పోరాడుతూనే వుంటారు. విమర్శలూ ఉద్యమాలు లేకుంటే ప్రజాస్వామ్యం అన్నదానికే అర్థం లేదు. రాజ్యాంగం ఇస్తున్న భావప్రకటనా స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు కాలరాచేస్తూ విమర్శించే మీడియాను జర్నలిస్టులను వేటాడుతున్న మోడీ ఒక దేశం ఒకే రాజ్యాంగం నినాదాన్ని వల్లించడం హాస్యాస్పదం. స్వాతంత్ర్య యోధుడైన సర్దార్ పటేల్ 150 జయంతిని ఈ విధంగా రాజ్యాంగ వ్యతిరేకమైన భాషణకు మోడీ వినియోగించడం రాబోయే పరిణామాలకు ఒక సంకేతం.

అమెరికా అధ్యక్ష ఎన్నికలు-విజేత ఎవరో!

విశ్లేషణ

కె.యస్.లక్ష్మణరావు

అధ్యక్షుడిని ఎన్నుకోవటానికి ఒక "ఎలక్టొరల్ కాలేజి" ఏర్పడుతుంది. ఈ కాలేజీలో 538 మంది ఎలక్టొరేట్లు ఉంటారు. ఒక్కో రాష్ట్రం నుండి కాంగ్రెస్‌లో సభ్యుల సంఖ్యకు సరిపడా ఎలక్టొరల్ కాలేజీలో ప్రాతినిధ్యం వుంటుంది. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగిన తరువాత ఏ రాష్ట్రంలోనైనా పాపులర్ ఓటు ఏ అభ్యర్థికి ఎక్కువగా వస్తే, ఆ రాష్ట్రంలోని ఎలక్టొరల్ ఓట్లన్నీ అతనికే చెందుతాయి. ఉదాహరణకు కాలిఫోర్నియా రాష్ట్రంలో నవంబర్ 5న జరిగే ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి హారిస్‌కు మెజారిటీ పాపులర్ ఓట్లు వస్తే ఎలక్టొరల్ కాలేజి లోని 54 ఓట్లు ఆమెకే లభిస్తాయి. అనగా 50 రాష్ట్రాలలో ఏ రాష్ట్రం లోనైనా పాపులర్ ఓటు పొందిన అభ్యర్థి ఆ రాష్ట్రానికి చెందిన ఎలక్టొరల్ ఓట్లన్నీ పొందుతాడు. ఆ విధంగా 538 ఎలక్టొరల్ కాలేజీ ఓట్లలో మెజారిటీ (270కి పైగా) పొందిన వారిని విజేతగా ప్రకటిస్తారు.

అమెరికా అరవయ్యవ అధ్యక్ష ఎన్నికల్లో 47వ అధ్యక్షుడిని ఎన్నుకోవటానికి నవంబర్ ఐదవ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయి. అమెరికాలో ఉన్న వెసులుబాటు దృష్ట్యా ఇప్పటికే పోలింగ్ కేంద్రాలు, మెయిల్ ద్వారా దాదాపు 5.3 కోట్ల మందికి పైగా ఓటు వేశారు. పదిహేడేళ్ల కిందట ప్రారంభమైన ఆర్థిక మాంద్యం నుంచి అమెరికా ఇప్పటికీ కోలుకోలేదు. నిరుద్యోగం పెరిగిపోయింది. ఈ పరిస్థితులలో ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాన పార్టీలైన రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి పోటీ చేస్తుండగా, డెమొక్రటిక్ పార్టీ తరపున ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తలపడుతున్నారు. వచ్చే వారంలో విజేత ఎవరో ప్రజలు తేలుస్తారు.

అమెరికాలో అధ్యక్ష పాలనా విధానం

అమెరికా రాజ్యాంగం దేశంలో అధ్యక్ష పాలనా విధానం ప్రవేశ పెట్టింది. జాతీయ స్థాయిలో అధ్యక్షుడు, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ నిజమైన అధికారాలు కలిగి ఉంటారు. అధ్యక్షుని పదవీ కాలం 4 సంవత్సరాలు. ప్రతి లీపు సంవత్సరంలో నవంబర్ మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం నాడు ఎన్నిక జరుగుతుంది. ఎన్నికైన అభ్యర్థి మరుసటి సంవత్సరం జనవరి 20న ప్రమాణ స్వీకారం చేస్తారు. అధ్యక్షుడిగా పోటీ చేయటానికి 35 ఏళ్ల వయసు కలిగి, అమెరికాలో జన్మించిన అమెరికా పౌరుడై, కనీసం 14 ఏళ్ల పాటు అమెరికాలో నివశించి వుండాలి.

1850 నుండి అమెరికాలో డెమొక్రటిక్ పార్టీ, రిపబ్లికన్ పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నది. లిబర్టేరియన్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ, గ్రీన్స్ పార్టీ, కాన్‌స్టిట్యూషన్ పార్టీ తదితర పార్టీలు ఉన్నప్పటికి వాటి ప్రాబల్యం నామమాత్రమే. గత 180 ఏళ్లుగా ఈ రెండు పార్టీల అభ్యర్థులే అధ్యక్షులుగా గెలుపొందుతున్నారు. డెమొక్రటిక్ పార్టీ చిహ్నం గాడిద కాగా, రిపబ్లికన్ పార్టీ చిహ్నం ఏనుగు. అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షుడు కూడా ఎన్నికవుతారు. ఏ కారణం వల్లనైనా అధ్యక్ష పదవి ఖాళీ అయితే మిగిలిన కాలం ఉపాధ్యక్షులే అధ్యక్షులుగా కొనసాగుతారు.

పార్టీల అభ్యర్థుల ఎన్నిక

అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రెండు పార్టీల అభ్యర్థుల ఎన్నిక ప్రక్రియ నవంబర్ నెలకి 8 నెలలు ముందే ప్రారంభం అవుతుంది. రిపబ్లికన్ లేదా డెమొక్రటిక్ పార్టీల తరపున అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే అభిలాష, ఆలోచన అనేక మందికి ఉండవచ్చు. కాని చివరకు ఒక్కొక్క పార్టీ తరపున ఒక్కరే రంగంలో ఉండాలి. అభ్యర్థి ఎన్నిక ప్రక్రియ దాదాపు 6 నుండి 8 నెలల పాటు కొనసాగుతుంది. ఈసారి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి బైడెన్ తిరిగి పోటీ చేయడానికే నిర్ణయించుకున్నప్పటికీ వయసు మీద పడడంతో మతిమరుపు, తూలడం వంటి సమస్యల వల్ల సొంత పార్టీ నుంచే తప్పుకోమని డిమాండ్ వచ్చింది. దీంతో ఆయన తప్పుకుని ఉపాధ్యక్షురాలు హారిస్‌ను డెమొక్రటిక్ అభ్యర్థిగా ప్రకటించారు. హారిస్ డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వాన్ని దక్కించుకోడానికి 1976 డెలిగేట్ల మద్దతు అవసరం కాగా, ఆమెకు కాకసస్, ప్రైమరీస్‌లో 4,567 మంది డెలిగేట్ల మద్దతు లభించింది. అలాగే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం చేజిక్కించుకోడానికి ట్రంప్‌కు 1215 మంది డెలిగేట్ల మద్దతు అవసరం కాగా, 2,243 మంది డెలిగేట్ల మద్దతు లభించింది. తొలుత ఒక రాష్ట్రంలో ఒక జిల్లాకు లేదా ఒక ప్రాంతానికి సంబంధించిన ఒక పార్టీ నాయకులు తమ పార్టీ తరపున ఏ అభ్యర్థిని బలపరుచుదామనే విషయాన్ని చర్చించటానికి ఏర్పాటు చేసుకునే సమావేశాన్ని "కాకసస్" అంటారు. కొన్ని కాకసస్‌లు కలిసి 'కౌంటీ'గాను, కొన్ని కౌంటీలు కలసి స్టేట్ గ్రూప్ గాను ఏర్పడతాయి. రెండో దశలో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థి పార్టీకి చెందిన రిజిస్టర్ ఓటర్లు పాల్గొనే సమావేశాన్ని "ప్రైమరీలు" అంటారు. ఈ సమావేశాలలో ఒక పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధానాలు, ఇతర అంశాలు వివరిస్తారు. రహస్య ఓటింగ్ జరుగుతుంది. ప్రైమరీలలో తమకు వచ్చే ఓట్లను బట్టి అభ్యర్థులు పోటీలో కొనసాగడమో, విరమించుకోవడమో చేస్తారు. మూడవ దశలో ఆ పార్టీ జాతీయ సదస్సు జరిగి ఎక్కువ మంది డెలిగేట్లు మద్దతు పొందిన వారికి పార్టీ అభ్యర్థిగా నామినేట్ చేస్తారు.

అమెరికన్ కాంగ్రెస్ - నిర్మాణం

అమెరికాలో పార్లమెంట్‌ను కాంగ్రెస్ అంటారు. దీనిలో ఎగువసభ పేరు సెనేట్. ఆ సభలో 100 మంది సభ్యులు వుంటారు. 50 రాష్ట్రాల నుండి సమానంగా రాష్ట్రానికి ఇద్దరు చొప్పున సెనేట్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు.

వీరి పదవీ కాలం 6 సంవత్సరాలు. ప్రతి రెండేళ్లకు 1/3 వంతు చొప్పున పదవీ విరమణ చేసి ఎన్నికలు జరుగుతాయి. దిగువసభ పేరు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్). దీనిలో 438 మంది సభ్యులుంటారు. వీరి ఎన్నిక అధ్యక్ష ఎన్నికలతో పాటే జరుగుతాయి. 50 రాష్ట్రాలకు ఆయా రాష్ట్రాల జనాభాను బట్టి ప్రతినిధుల సభలో ప్రాతినిధ్యం వుంటుంది. ఉదాహరణకు పెద్ద రాష్ట్రమైన కాలిఫోర్నియా నుండి ప్రతినిధుల సభలో 52 మంది ఉండగా టెక్సాస్ నుండి 36 మంది, చిన్న రాష్ట్రాలైన వెర్మాంట్, నెవడా, నార్త్ డకోటాల నుండి ఒక స్థానం మాత్రమే ఉన్నది.

అధ్యక్ష ఎన్నిక - ఎలక్టొరల్ కాలేజి పాత్ర

ప్రపంచంలో అధ్యక్ష పాలనా విధానం అనేక దేశాలలో ఉన్నది. ఆయా దేశాల అధ్యక్షులు ఎన్నికలలో ప్రజలు వేసిన "పాపులర్ ఓటు" ఆధారంగా గెలుపొందుతారు. అనగా మెజారిటీ ఓట్లు పొందినవారు గెలుస్తారు. కాని అమెరికా అధ్యక్ష ఎన్నిక భిన్నంగాను, సంక్లిష్టంగాను ఉంటుంది. అధ్యక్షుడిని ఎన్నుకోవటానికి ఒక "ఎలక్టొరల్ కాలేజి" ఏర్పడుతుంది. ఈ కాలేజీలో 538 మంది ఎలక్టొరేట్లు ఉంటారు. ఒక్కో రాష్ట్రం నుండి కాంగ్రెస్‌లో సభ్యుల సంఖ్యకు సరిపడా ఎలక్టొరల్ కాలేజీలో ప్రాతినిధ్యం వుంటుంది. ఉదాహరణకు కాలిఫోర్నియా రాష్ట్రానికి ప్రతినిధుల సభలో 52, సెనేట్‌లో 2, మొత్తం 54 మంది సభ్యులుంటారు. ఆ రాష్ట్రానికి ఎలక్టొరల్ కాలేజీలో 54 మంది ఉంటారు. నార్త్ కరోలినా రాష్ట్రానికి ప్రతినిధుల సభలో 12 మంది, సెనేట్‌లో 2, మొత్తం 14 మంది ఉంటే, ఎలక్టొరల్ కాలేజీలో 14 మంది ప్రాతినిధ్యం పొందుతారు. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగిన తరువాత ఏ రాష్ట్రంలోనైనా పాపులర్ ఓటు ఏ అభ్యర్థికి ఎక్కువగా వస్తే, ఆ రాష్ట్రంలోని ఎలక్టొరల్ ఓట్లన్నీ అతనికే చెందుతాయి. ఉదాహరణకు కాలిఫోర్నియా రాష్ట్రంలో నవంబర్ 5న జరిగే ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి హారిస్‌కు మెజారిటీ పాపులర్ ఓట్లు వస్తే ఎలక్టొరల్ కాలేజి లోని 54 ఓట్లు ఆమెకే లభిస్తాయి. అనగా 50 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలోనైనా పాపులర్ ఓటు పొందిన అభ్యర్థి ఆ రాష్ట్రానికి చెందిన ఎలక్టొరల్ ఓట్లన్నీ పొందుతాడు. ఆ విధంగా 538 ఎలక్టొరల్ కాలేజీ ఓట్లలో మెజారిటీ (270కి పైగా) పొందిన వారిని విజేతగా ప్రకటిస్తారు. నవంబరు 5న ఎన్నికలు జరిగినా అధ్యక్షుడి ఎన్నిక లాంఛనంగా జరిగేది డిసెంబరు17, వచ్చే ఏడాది జనవరి 6 తేదీల్లో. ఆ రెండు రోజుల్లో ఎలక్టొరల్ కాలేజి ఓటు చేస్తుంది. అధ్యక్ష పదవికి ఎన్నికైనవారు జనవరి 20న ప్రమాణ స్వీకారం చేస్తారు.

పై విధానంలో కొన్నిసార్లు పాపులర్ ఓట్లు మెజారిటీ పొంది కూడా...ఎలక్టొరల్ కాలేజీలో మెజారిటీ పొందలేక ఓడిపోయిన సందర్భాలున్నాయి. 2016 ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి హిల్లరీ క్లింటన్ పాపులర్ ఓటు మెజారిటీ పొంది కూడా, ఎలక్టొరల్ కాలేజీలో తగినంత మెజారిటీ రాక ఓటమి పాలయ్యారు. 2000 ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అల్‌గొరేకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జార్జి బుష్ కంటే పాపులర్ ఓట్లు 5 లక్షల 40 వేలు అధికంగా వచ్చినప్పటికీ, ఎలక్టొరల్ కాలేజి ఓట్లు జార్జ్ బుష్‌కు 271, అల్‌గొరేకు 267 వచ్చి బుష్ గెలుపొందాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల విధానం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమైనదని రాజ్యాంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

రెండు పార్టీల విధానాలు

అమెరికాలో రెండు ప్రధాన పార్టీలైన డెమొక్రటిక్ పార్టీ, రిపబ్లికన్ పార్టీలు ఆంతరంగిక విధానాలతో తేడాలు ఉన్నప్పటికీ, విదేశాంగ విధానంలో అంతర్జాతీయ వ్యవహారాలలో ఒకే రకమైన విధానాలు కలిగి ఉంటాయి. రెండు పార్టీలు "ద్రవ్య పెట్టుబడి" ప్రతినిధులే. భారత దేశంలో పని చేసిన అమెరికన్ మాజీ రాయబారి కెన్నెత్ గాల్ బ్రెయిత్ చెప్పినట్లు "అమెరికాలో అసలు అధికారం వ్యక్తుల చేతుల్లో ఉండదు. బహుళజాతి, కార్పొరేట్ కంపెనీల... చేతుల్లో ఉంటుంది. అమెరికా ఆర్థిక ప్రయోజనాల కోసం ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సిరియా, లిబియా మొదలైన దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవటంలో రెండు పార్టీలు ఒకటే. బ్రిటీష్ మాజీ ప్రధాని పాల్మర్‌స్టన్ చెప్పినట్లు "ఏ దేశానికి శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలు మాత్రం ఉంటాయి". ఈ సూత్రాన్ని అమెరికా పూర్తిగా పాటిస్తుంది. తాను ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటూ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి నిరోధక, నియంతృత్వ ప్రభుత్వాలను బలపరుస్తుంది.

అదే సమయంలో రెండు పార్టీల మధ్య ఆంతరంగిక విధానాల్లో తేడాలు ఉన్నాయి. పన్నుల విధానం, హెల్త్ కేర్, గే వివాహాలు, అబార్షన్లు, ప్రభుత్వ నియంత్రణలు, ఇమ్మిగ్రేషన్, వర్ణ వివక్షత మొదలైన అనేక అంశాలలో రెండు పార్టీల మధ్య భేదాలు ఉన్నాయి.

ఈసారి విజేత ఎవరో?

నవంబర్ ఐదున జరిగే అధ్యక్ష ఎన్నికల ఫలితాల కోసం ప్రపంచం ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నది. ట్రంప్- హారిస్ మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ నెలకొందని పలు సర్వేలు తెలుపుతున్నాయి. గత నాలుగేళ్లుగా బైడెన్ అనుసరించిన విధానాలపై ముఖ్యంగా పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమానికి ఆయుధాలు, డబ్బు ఇచ్చి మరింత ఎగదోస్తున్న బైడెన్ ప్రభుత్వ వైఖరిపై అమెరికన్లు ఆగ్రహంతో వున్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతోంది. జిడిపి క్షీణత మొదలైన అంశాలు డెమొక్రటిక్ అభ్యర్థికి మైనస్ పాయింట్లు. కమలా హారిస్‌ను సోషలిస్ట్ విధానాల అనుకూల వ్యక్తిగా ట్రంప్ చిత్రీకరించడం ఓటమి భయంతోనే. ఎన్నికల ప్రచారంలో భారత ఆంతరంగిక వ్యవహారాలను కూడా ప్రస్తావించి మోడీతో తన దోస్తీ గురించి వెల్లడించుకోవడం కోసం హిందూత్వకు అనుకూలంగా ట్రంప్ మాట్లాడారు. ట్రంప్, మోడీలు ఇద్దరూ మితవాద విధానాలు అనుసరించేవారే. అయితే తెల్ల జాతీయులలో ఎక్కువ మంది ట్రంప్ అనుసరించే "రక్షిత విధానాలు" బలపరుస్తున్నట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. భారతీయ సంతతివారు మెజారిటీ డెమొక్రటిక్ అభ్యర్థిని బలపరుస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. చివరి రోజులలో 'స్వింగ్ స్టేట్స్' అనుకూలిస్తే హారిస్‌నే గెలిచే అవకాశమున్నది.

(వ్యాసకర్త శాసనమండలి సభ్యులు, సెల్: 9440262072)

వేర్వేరు ప్రమాదాల్లో రైలు కిందపడి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

పార్వతీపురం పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం జరిగిన వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు రైలు కింద పడి మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. తెర్లాం మండలం తూడి గ్రామానికి చెందిన కొరాడ శివ (27) మానసికస్థితి సరిగ్గా లేనందున పార్వతీపురం పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిందని రైల్వే హెచ్‌సి దేశాబత్తుల రత్నకుమార్ తెలిపారు. పార్వతీపురం పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు దాటే క్రమంలో రాయగఢ్ పాసింజర్ రైలు ఢీ కొని బలిజిపేట మండలం నారాయణ పురం గ్రామానికి చెందిన ఇప్పిలి అప్పలరాజు (64) మృతి చెందారు. కూనేరు సంతకు వెళ్లేందుకు రైలు ఎక్కాలని వస్తుండుగా ప్రమాదం జరిగి ఉంటుందని రైల్వే పోలీసులు చెబుతున్నారు. బొబ్బిలి రైల్వే హెచ్‌సి ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, VIJAYAWADA -520002 (A.P)

E PROCUREMENT SHORT TENDER NOTICE

NIT No. 11/ MAU61-ADMN0IS(INAN)/7/2024-IS Dated: 01.11.2024
Name of Work: APCRDA - **"Providing Active + Passive Networking Services @ AP Secretariat and AP Legislature, Amaravati" ECV: 10,17,678/-.**
The bid can be downloaded on AP e-procurement portal from **04.11.2024** to **07.11.2024** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **07.11.2024** up to **15.00 Hrs,** Technical bid opening **07.11.2024 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**
Sd/- Commissioner, APCRDA, Vijayawada

इंडियन बैंक — ఇండియన్ బ్యాంక్ — इलाहाबाद ALLAHABAD

ఉయ్యూరు బ్రాంచి : ఉయ్యూరు, కృష్ణా జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A" (రూల్ 8 (6) కి గాను నిబంధనతో చూచుట)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి వారికి **శ్రీమతి కోపూరి సౌజన్య (ఋణగ్రహీత) 2) శ్రీమతి మట్టా ప్రేమలీల (సహ ఋణగ్రహీత) 3) శ్రీ కనకమేడల శ్రీకృష్ణ (హామీదారు)** వారు ది. 30-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ. 27,40,008/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల నలభై వేల ఎనిమిది రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా / నిర్మాణాత్మకంగా / లాంఛనాత్మకంగా (ఏది వర్తించితే అది) స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతిపై తేది **22-11-2024**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఇందుమూలముగా సూచించడమైనది.

స్థిరాస్తి వివరము

షెడ్యూల్-1 : మొత్తం 1389.9 చ॥గ॥లు లేదా 1161.95 చ॥మీ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి నందలి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 20 చ॥గ॥లు లేదా 16.72 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలంతో పాటు అందలి నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ 'రత్న రెసిడెన్సీ' నందు ప్లింత్ ఏరియా 800 చ॥అ॥లు, 170 చ॥అ॥ కామన్ ఏరియా మరియు 30 చ॥అ॥లు టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో పాటు మొత్తం కాంప్లెక్స్‌కు చెందిన అన్ని జాయింట్ వాడుక హక్కులు, కామన్ సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులతో సహా. **హద్దులు : ఉత్తరం :** నూకల వెంకట శేషగిరిరావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** వల్లభనేని తులసమ్మ గారికి చెందిన ఆస్తి, **తూర్పు :** పంచాయితీ బజారు, **పడమర :** సత్రం కాంపౌండ్ వాల్.
ఐటమ్ నెం. 2 : షెడ్యూల్-1 ఆస్తి, ఉయ్యూరు ఎస్.ఆర్.ఓ, ఉయ్యూరు నగర పంచాయితీ, వద్ద రత్న రెసిడెన్సీ నందు నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401. **హద్దులు : ఉత్తరం :** మెట్లు మరియు కామన్ పాసేజ్, **దక్షిణం :** శూన్యాకాశము, **తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** లిఫ్ట్ మరియు కామన్ పాసేజ్.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వుధర : రూ. 17,00,000/-
బయానా మొత్తం : 1,70,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఈ-వేలం తేది & సమయం : 22-11-2024 - ఉ. 10 గం. నుండి సా. 05.00 గం.లకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6573810599	

బిడ్డరు దారులు సంబంధిత ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB alliance Pvt. Ltd.,** వారి వెబ్‌సైట్ **(https://www.ebkray.in)** ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి **82912 20220**కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి,బయానా స్థితిని తెలుసుకొనుటకు **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ లో సంప్రదించగలరు.
ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు **https://www.ebkray.in** మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB alliance Pvt.Ltd., కి చెందిన కాంటాక్ట్ నెంబర్ : 8291220220 ను సంప్రదించగలరు.**
బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఆస్తి ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ **https://www.ebkray.in** నందు సంప్రదించగలరు.

తేది : 01-11-2024 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ఉయ్యూరు — **ఇండియన్ బ్యాంక్**

QR Code

బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఈ-వేలం వెబ్‌సైట్	ఆస్తి లోకేషన్	ఆస్తికి చెందిన వీడియోలు	ఆస్తికి చెందిన ఫోటోలు

సంప్రదించు వ్యక్తులు : 1) అధీకృత అధికారి - **మనోజ్ కుమార్ మనుజ్- 9795199711**
2) బ్రాంచి మేనేజర్ - **ఎస్.ఎల్. నారాయణ - 83740 92254**

इंडियन बैंक — ఇండియన్ బ్యాంక్ — इलाहाबाद ALLAHABAD

ఉయ్యూరు బ్రాంచి : ఉయ్యూరు, కృష్ణా జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A" (రూల్ 8 (6) కి గాను నిబంధనతో చూచుట)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి వారికి **శ్రీ వీరంకి నాగ మాణిక్యం** మరియు **శ్రీమతి వీరంకి భాగ్యలక్ష్మి (ఋణగ్రహీత / హామీదారు)** వారు ది. 30-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ. 16,63,793/- (అక్షరాల పదహారు లక్షల అరవై మూడు వేల ఏడు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా / నిర్మాణాత్మకంగా / లాంఛనాత్మకంగా (ఏది వర్తించితే అది) స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతిపై తేది **22-11-2024**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఇందుమూలముగా సూచించడమైనది.

స్థిరాస్తి వివరము

మొత్తం 3291.44 చ॥గ॥లు లేదా 2751.64 చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి అందలి మొత్తం 1051.59 చ॥గ॥లు లేదా 879.12 చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు అవిభక్త మరియు పేర్కొనబడని జాయింట్ వాటా 25 చ॥గ॥లు లేదా 20.92 చ॥మీ॥ల విస్తీర్ణంలోని నివాస భూమితో పాటు అందలి నిర్మించిన 'సుబ్బలక్ష్మి ఇంపీరియల్' అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 700 చ॥అ॥లు, 120 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 80 చ॥అ॥ల ఫోర్ వీలర్ పార్కింగ్ ఏరియాతో మొత్తం కాంప్లెక్స్ నందు అన్ని జాయింట్ వాడుక హక్కులు మరియు కామన్ సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులతో సహా మొత్తం కాంప్లెక్స్
షెడ్యూల్ -1 : 3291.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : కంకిపాటి రాములు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** పారుపూడి ధర్మరాజు, రాజులపాటి మాణిక్యాలరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర :** మెటల్ రోడ్డు, **ఉత్తరం :** అబ్దుల్ అల్లాం, రాజులపాటి కృష్ణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి కొంత వరకు మరియు 12 అ॥ వెడల్పు బజారు కాబట్టి కొంత వరకు.
షెడ్యూల్ -2 : 1051.59 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : సుబ్బలక్ష్మి హైట్స్‌కి చెందిన ఆస్తి, **దక్షిణం :** పారుపూడి ధర్మరాజు, రాజులపాటి మాణిక్యాలరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర :** సుబ్బలక్ష్మి రెసిడెన్సీకి చెందిన ఆస్తి, **ఉత్తరం :** అబ్దుల్ అల్లాం, రాజులపాటి కృష్ణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి కొంత వరకు మరియు 12 అ॥ వెడల్పు బజారు కాబట్టి కొంత వరకు.
సి-షెడ్యూల్ : (3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 305) : కృష్ణా జిల్లా, ఉయ్యూరు, ఉయ్యూరు నగర పంచాయితీ, అసిస్‌మెంట్ నెం. 9044 వద్ద సుబ్బలక్ష్మి ఇంపీరియల్ నందు మూడవ అంతస్తు లోని ఫ్లాట్ నెం. 305కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** మెట్లు మరియు కామన్ పాసేజ్, **ఉత్తరం :** కామన్ పాసేజ్.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వుధర : రూ. 17,00,000/-
బయానా మొత్తం : 1,70,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఈ-వేలం తేది & సమయం : 22-11-2024 - ఉ. 10 గం. నుండి సా. 05.00 గం.లకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6619878924	

బిడ్డరు దారులు సంబంధిత ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB alliance Pvt. Ltd.,** వారి వెబ్‌సైట్ **(https://www.ebkray.in)** ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి **82912 20220**కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి,బయానా స్థితిని తెలుసుకొనుటకు **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ లో సంప్రదించగలరు.
ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు **https://www.ebkray.in** మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB alliance Pvt.Ltd., కి చెందిన కాంటాక్ట్ నెంబర్ : 8291220220 ను సంప్రదించగలరు.**
బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఆస్తి ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ **https://www.ebkray.in** నందు సంప్రదించగలరు.

తేది : 01-11-2024 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ఉయ్యూరు — **ఇండియన్ బ్యాంక్**

QR Code

బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఈ-వేలం వెబ్‌సైట్	ఆస్తి లోకేషన్	ఆస్తికి చెందిన వీడియోలు	ఆస్తికి చెందిన ఫోటోలు

సంప్రదించు వ్యక్తులు : 1) అధీకృత అధికారి - **మనోజ్ కుమార్ మనుజ్- 9795199711**
2) బ్రాంచి మేనేజర్ - **ఎస్.ఎల్. నారాయణ - 83740 92254**

‘ఆధార్’లో తప్పులు.. ‘అపార్’ కష్టాలు...

- విద్యార్థుల వ్యక్తిగత సమాచారంలో వ్యత్యాసాలు
- 70 శాతం వివరాల్లో తేడాలు

ప్రజాశక్తి-హిందూపురం

నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి జీవితకాల గుర్తింపు సంఖ్యతో కార్డు జారీ చేయాలని మూడేళ్ల కిందట కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆటో మేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) పేరుతో 12 అంకెల సంఖ్యతో కార్డు జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. విద్యార్థుల అకడమిక్ పురోగతిని అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వీటిని జారీ చేయాలని నిర్ణయించారు. రెండు జిల్లాల పరిధిలో సుమారు 4,21,374 మంది విద్యార్థులకు పంపిణీ చేయాల్సి ఉంది. అపార్ కార్డుల జారీకి కష్టాలు తప్పడం లేదు. కార్డుల జారీ బాధ్యతను ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. లక్ష్యం మేరకు కార్డులు జారీ చేయకపోతే తాఖీదులు ఇవ్వనుండటంతో ఉపాధ్యాయులు ఉన్నతాధికారుల ఒత్తిడికి హుకుం జారీ చేశారు. చాలా మంది విద్యార్థుల వివరాలు పాఠశాల దస్త్రాల్లో ఒక రకంగా.. ఆధార్ కార్డుల్లో మరో రకంగా ఉన్నాయి. ఇందులో ప్రైవేటు పాఠశాలల్లో ఆధార్ మేరకే 50 నుంచి 60 శాతం వరకు సరిపోతున్నాయి. అయితే చాలా ప్రభుత్వ పాఠశాలల్లో 30 శాతం వివరాలే దస్త్రాలు, ఆధార్ కార్డులతో సరిపోతున్నాయి. ఆధార్ నమోదులోనే ఎక్కువగా తప్పులుంటున్నాయి. ఒకసారి అపార్ కార్డు ఇస్తే విద్యార్థి చదువు పూర్తయ్యే వరకు ఇదే నంబరు ఉంటుంది.



తప్పులు సవరించుకుంటేనే

ఎనిమిది ఏళ్ల కిందట ఆధార్ తీసుకున్న వారి వివరాల్లో పెద్ద ఎత్తున తప్పులు ఉన్నాయి. ప్రస్తుతం అపార్ కార్డును ప్రాధాన్యతాంశంగా పరిగణించాలని చెబుతున్నారు. దీంతో ఆధార్‌లోని తప్పులను సరిచేసుకోవాల్సి ఉంది. ఇందుకోసం ఆధార్ కేంద్రాలకు వెళ్లాలి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో తల్లిదండ్రులు విద్యార్థులను పక్క గ్రామాలకు తీసుకెళ్లి ఆధార్‌లో తప్పులను సవరించుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ పనుల కారణంగా చాలామంది ఇందుకోసం సమయం వెచ్చించలేకపోతున్నారు. దీంతో పాటు ఆధార్ సవరించడానికి రూ.50 నుంచి 100 రూపాయల వరకు చెల్లించడంతో పాటు గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణానికి రావడానికి అదనపు ఖర్చు అవుతోంది. పెరిగిన ధరలతో సతమతమౌతున్న పేదలపై ఇది అదనపు భారంగా మారింది.

ఉగ్రవాదులను పట్టుకుని దాడులపై ప్రశ్నించండి

- కేంద్రానికి ఫరూక్ అబ్దుల్లా సూచన
- ఈ వ్యాఖ్యలపై కేంద్రం స్పందించాలి : శరద్‌పవార్

శ్రీనగర్ : ఉగ్రదాడులు పెరగడం వెనుక సూత్రధారులను గుర్తించడం కోసం ఉగ్రవాదులను హతమార్చడం కంటే వారిని పట్టుకోవాలని జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా సూచించారు. పట్టుకున్న ఉగ్రవాదులను విచారించడం ద్వారా ఈ దాడులు నిర్వహించే విస్తృత నెట్‌వర్క్‌లు, మాస్టర్‌మైండ్స్ గురించి తెలుస్తుందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బుద్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. జమ్ముకాశ్మీర్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. ‘ప్రభుత్వం ఏర్పడగానే ఇలా ఎందుకు జరుగుతోంది? ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించిన వ్యక్తులే ఇలా చేశారా? అనే సందేహం ఉంది. ఉగ్రవాదులను పట్టుకుంటే ఇలా ఎవరు చేస్తున్నారో తెలుస్తుంది. అందుకే వారిని చంపకూడదు. వారిని పట్టుకోవాలి. వారి వెనుక ఎవరున్నారో అడగాలి. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్న ఏజెన్సీ ఉందో లేదో చెక్ చేయాలి’ అని అన్నారు. ఉగ్రవాదుల వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందా లేదా అన్నది కూడా దర్యాప్తులో తెలుస్తుందని పేర్కొన్నారు.

ఫరూక్ వ్యాఖ్యలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలి : శరద్ పవార్

ఫరూక్ అబ్దుల్లా ప్రకటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని ఎన్‌సిపి-ఎస్‌పి చీఫ్ శరద్ పవార్ డిమాండ్ చేశారు. బారామతిలో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ‘జమ్ముకాశ్మీర్‌లో అత్యున్నత వ్యక్తి ఫరూక్ అబ్దుల్లా. జీవితమంతా అక్కడి ప్రజలకు సేవ చేశారు. ఆయన చిత్తశుద్ధి, నిజాయితీపై నాకు ఎలాంటి సందేహం లేదు. అలాంటి నాయకుడు ఏదైనా ప్రకటన చేస్తే, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా హోంమంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించాలి. ఆ పరిస్థితిని ఎలా పరిష్కరించవచ్చన్న దానిపై కసరత్తు చేయాలి’ అని అన్నారు.

కడపలో అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్/రైల్వేకోడూరు

అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు కడప ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గంజాయి ముఠా నుంచి 50 కిలోల గంజాయి, సుమో, కారు స్వాధీనం చేసుకున్నామన్నారు. రాజంపేట డిఎస్‌పి ఎన్.సుధాకర్ అధ్యర్యంలో రైల్వేకోడూరు రూరల్, అర్బన్, రాజంపేట రూరల్ సిఐలు పి.వెంకటశ్వర్లు, హేమసుందర్‌రావు, బి.వి.రమణ, ఓబులవారిపల్లి తహశీల్దార్ బి.శ్రీధర్‌రావు, పోలీసు సిబ్బందితో కలిసి గంజాయి రవాణా గురించి రాబడిన సమాచారంపై ఓబులవారిపల్లి, మంగంపేట, చెన్నకేశవగుడి సమీపంలో ఎన్‌హెచ్-716 రోడ్‌లో వాహనాలు తనిఖీ చేశారని పేర్కొన్నారు. మంగళంపల్లి నుంచి నలుగురు వ్యక్తులు కారులో తిరుపతికి తరలిస్తున్న రూ.10 లక్షలు విలువైన 50 కిలోల గంజాయిని స్వాధీనం చేనుకున్నామని తెలిపారు. వారిని అరెస్టు చేశామన్నారు. అరెస్టయిన వారిలో పుల్లంపేటకు చెందిన కల్లపల్లి నాగేంద్ర, తిరుపతికి చెందిన కె.కుమారి, కేరళ రాష్ట్రానికి చెందిన బాపురాజన్, చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన షేక్ సలీంబాషా ఉన్నారన్నారు. వారిపై ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలు

ప్రజాశక్తి- సీతానగరం

68వ రాష్ట్రస్థాయి విలువిద్య క్రీడాపోటీలు ఆదివారం నుంచి మూడు రోజులపాటు పార్వతీపురం జిల్లా సీతానరగరం మండలంలోని జోగంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో జరుగుతాయని స్కూల్ గేమ్స్ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.తిరుపతినాయుడు తెలిపారు. శనివారం జోగమ్మపేటలో పీడీలు, పిఇటిలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. అండర్-14, 17, 19 బాలురు, బాలికలకు ఈ పోటీలను నిర్వహిస్తామన్నరు. ఆదివారం జరిగే ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ హాజరవుతారని తెలిపారు.

జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 16వ తేదీ వరకూ చెన్నైలో జరిగే 14వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీల్లో పాల్గొనే ఎపి జట్టుకు ధర్మవరం క్రీడాకారులు హరీష్, వెంకటేష్‌నాయక్, రాజేష్ ఎంపికైనట్లు హాకీ ఎపి వైస్ ప్రెసిడెంట్, జిల్లా జనరల్ సెక్రటరీ బందనాథం సూర్యప్రకాష్ తెలిపారు. గత జూన్‌లో ధర్మవరంలో జరిగిన 14వ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల టోర్నమెంట్లో జిల్లా హాకీ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. అందులో ప్రతిభ కనబరిచిన ఈ ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సాధించారన్నారు. రాష్ట్ర జట్టుకు ధర్మవరం పట్టణానికి చెందిన ఎస్.హస్సేన్ కోచ్‌గా వ్యవహరిస్తారు.

గత ఐదేళ్లలో రోడ్లన్నీ అస్తవ్యస్తం

- రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం సన్నద్ధం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-గజపతినగరం (విజయనగరం జిల్లా)

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్లను అభివృద్ధి చేయడం, సక్రమంగా నిర్వహించడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం గంగచోళ్ళపెంట గ్రామంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్లను అస్తవ్యస్తంగా తయారుచేసిన వారు, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విజయనగరం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ రూ. 284.35 కోట్ల వ్యయంతో 368 రోడ్డు నిర్మాణ పనులకు ఆమోదం తెలుపగా, వాటిలో రూ.177 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. మిగిలిన పనులు నిర్మాణ దశలో ఉండగా రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2019-24 మధ్యకాలంలో 155 పనులను రూ.320 కోట్ల ఖర్చుతో పనులు మంజూరు చేసిందని తెలిపారు. అయితే వీటి నిర్మాణం కోసం ఖర్చు చేసింది కేవలం 10 కోట్లు మాత్రమేనని అన్నారు. మంజూరు చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా, రోడ్ల నిర్వహణను గాలికి వదిలేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగు నెలల కాలంలోనే విజయనగరం జిల్లాలో అత్యవసరంగా 73 పనుల కోసం రూ.10.30 కోట్ల విలువైన అత్యవసర రోడ్డు నిర్వహణ పనులను మంజూరు చేసిందని తెలిపారు. గతంలో నిధులు చెల్లించకుండా పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులు రూ.60 కోట్లను ఈ నాలుగు నెలల కాలంలోనే విడుదల చేసిందని మంత్రి వివరించారు తాము చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SMEC బ్రాంచ్, అరండల్‌పేట 18/1, 2వ అంతస్థు, గుంటూరు-522002

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) మరియు (2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (చరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, SMEC బ్రాంచ్, అరండల్‌పేట 18/1, గుంటూరు** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.19.08.2024 నాటికి EB MSME TL Stand up India A/c No.39758874683కు రూ.15,56,741/- (అక్షరాల పదిహేను లక్షల యాభై ఆరు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు: 1.శ్రీ రేటూరి పవన్ కుమార్, తండ్రి: రాంబాబు,** డి.నెం.16-20, శ్రీశైలం కాలనీ, వెంగళాయపాలెం, గుంటూరు జిల్లా-522005. **2.వనజ ఫిజియోథెరపీ & రిహాబిలిటేషన్ హాస్పిటల్స్, ప్రొ: శ్రీ రేటూరి పవన్ కుమార్,** అన్నా క్యాంటీన్ ఎదురుగా, కరెంట్ ఆఫీస్ దగ్గర, పెదపలకలూరు రోడ్డు, గుజ్జనగుండ్ల, గుంటూరు, గుంటూరు జిల్లా-522006 వారిని కోరుతూ **తేది.21.08.2024న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.
ఋణగ్రహీత సదరు డిమాండ్ నోటీసు జారీచేసిన అనంతరం ఏమియూ చెల్లించయుండలేదు తదుపరి ఋణగ్రహీత/హామీదారు **తేది.24.10.2024 నాటికి రూ.15,88,880/- (అక్షరాల పదిహేను లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే)** బ్యాంక్‌నకు బకాయి పడి వున్నారు. ఋణగ్రహీతలు మరియు హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.
ఋణగ్రహీతకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8&9 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.28.10.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.
సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.24.10.2024 నాటికి రూ.15,88,880/- (అక్షరాల పదిహేను లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మరియు వడ్డీ మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, SMEC బ్రాంచ్, అరండల్‌పేట 18/1, గుంటూరు** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.
ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

చరాస్తి వివరములు

1) Digi Computerized Continuous Passive Motion Machine-1, 2) Traction Table-1, 3) Traction Machine-1, 4) IFT-1, 5) Stimulator-1, 6) Ultra Sound-1, 7) Quadricep's Table-1, 8) Shoulder Wheel-1, 9) Shoulder Pully-1, 10) IFT with Tens & Russian Scientific-1, 11) Ankle Exerciser-1, 12) Pull Up Bar-1, 13) Shortweave Diathermy-1, 14) Wax Bath-1.

ప్రదేశం : గుంటూరు — **సం/- అధీకృత అధికారి**
తేది : 28.10.2024 — **భారతీయ స్టేట్ బ్యాంక్**

ఆకాశవాణిలో పలు పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-విశాఖపట్నం

ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగంలో క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్‌లేటర్, క్యాజువల్ బ్రాడ్‌కాస్ట్ అసిస్టెంట్‌గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగాధిపతి శ్రీసాయివెంపటి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాజువల్ న్యూస్ రీడర్ కమ్ ట్రాన్స్‌లేటర్ నియామకానికి అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీతోపాటు తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని, ఆంగ్లం నుంచి తెలుగులో తర్జుమా చేయగల నైపుణ్యం, మంచి స్వరం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అలాగే రేడియో, టివి జర్నలిజంలో అనుభవం ఉండాలని, తెలుగు టైపింగ్‌తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని తెలిపారు. అలాగే క్యాజువల్ బ్రాడ్‌కాస్ట్ అసిస్టెంట్ నియామకానికి అభ్యర్థులు రేడియో ప్రొడక్షన్లో ఏదైనా డిగ్రీ లేదా డిప్లొమా అర్హత కలిగి ఉండాలని, తెలుగు, ఆంగ్లభాషలో ప్రావీణ్యం, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని తెలిపారు. ఆడియో రికార్డింగ్, ఎడిటింగ్‌లో అనుభవం ఉండాలని సూచించారు. అభ్యర్థులు 21 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి, విశాఖపట్నం ప్రాంతంలో నివసించే వారు అర్హులని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలలో ఒకటి నుంచి ఆరు రోజులు అసైన్‌మెంట్‌లను కేటాయిస్తామన్నారు. ఈ నియామకాలు శాశ్వత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కావని, పిఎఫ్, ఆరోగ్య పథకం, క్వార్టర్స్, పెన్షన్ వంటి ప్రయోజనాలు ఉండబోవని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన జనరల్ క్యాటగిరి అభ్యర్థులు రూ.354 రూపాయలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులు రూ.266 రూపాయలు దరఖాస్తు రుసుమును అకౌంట్ నేమ్ : ప్రసారభారతి బిసిఐ ఎయిర్ విశాఖపట్నం, అకౌంట్ నెంబర్ 10428603125, ఐఎఫ్‌సిఐ కోడ్ : ఎస్‌బిఐ000772, ఎస్‌బిఐ ఎయు క్యాంపస్ బ్రాంచ్' బ్యాంక్ అకౌంట్‌కు చెల్లించాలన్నారు. చెల్లించిన రసీదును దరఖాస్తుతో జతచేసి ఈనెల 5వ తేదీలోపు ది హెడ్ ఆఫీస్, ఆకాశవాణి, సిరిపురం, విశాఖపట్నం-53003 చిరునామాకు పంపించాలని కోరారు. దరఖాస్తు కవరు పైభాగంలో అప్లికేషన్ ఫర్ ఆర్‌ఎన్‌యు అని తప్పనిసరిగా రాయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 0891- 2522020 లేదా 9440674057 నెంబర్లను సంప్రదించాలని శ్రీసాయి వెంపటి కోరారు.

Canara Bank A Government of India Undertaking — सिंडिकेट Syndicate

స్పెషాలైజ్డ్ స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
స్పెషాలైజ్డ్ స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్ - 500 003

Ref: 7619-TRANSSTROY-SALE NOTICE-2024 — **అమ్మకపు ప్రకటన** — Date : 02-11-2024

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 6(2))తో చదవగల రూల్ 8(6) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని, **కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి** ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, తరువాత **లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ నుండి స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్**కు బదిలీచేయబడినది, వాటిని **మెసర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లోన్న కంపెనీ)** రిజిష్టర్డు ఆఫీసు / అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: కార్పొరేట్ ఆఫీసు: 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్, 500073 & రిజిస్టర్డ్ ఆఫీస్: ఇ.నెం॥ం.-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, ప్లాట్ నెం 201, 202ఏ & 202బి, గుట్టల బేగంపేట్, కావూరి హిల్స్, హైదరాబాద్-500081, ప్రిన్సిపల్ ఆఫీస్: 8-2-293/82/ఏ/61/1, ప్లాట్ నెం.60 & 61, ఏ.ఆర్.నెం.5, జూబ్లీ హిల్స్, కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్-500033, శ్రీ శ్రీధర్ చెరుకూరి, (ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్వపు ఛైర్మన్ & ఎండి & హామీదారు) తండ్రి శ్రీ చెరుకూరి జగన్నాధ రావు, నివాసం: ఫ్లాట్ నెం.202, శారద రెసిడెన్సీ, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, శ్రీమతి ఆర్ లీల కుమారి మరణించినప్పటి నుండి (పూర్వపు డైరెక్టర్/హామీదారు) ఎల్ఆర్‌ల ద్వారా ఈ క్రింది వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు : శ్రీ ఆర్.సాంబశివ రావు (ఎల్ఆర్‌గా భర్త), ఇ.నెం.5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, శ్రీమతి మార్ని దేవికా రాణి (ఎల్ఆర్‌గా కుమార్తె) భర్త శ్రీ నారయ్య చౌదరి, ఇ.నెం.5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 007, శ్రీమతి ముత్తవరపు లక్ష్మి (ఎల్ఆర్‌గా కుమార్తె) భర్త శ్రీనివాస బాబు, ఇ.నెం.5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522 007, శ్రీ రాయపాటి రంగారావు (ఎల్ఆర్‌గా కొడుకు) తండ్రి శ్రీ ఆర్.సాంబశివ రావు, ఇ.నెం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007 ద్వారా తీసుకున్న రుణానికి సంబంధించి బాకీపడిన మొత్తం **రూ. 1,671,82,58,985.71/- (రూపాయలు ఒకవెయ్యి ఆరువందల డెబ్బైఒకటి కోట్ల, ఎనభైరెండు కోట్ల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఐదు & డెబ్బై ఒకటి మాత్రమే) (30.09.2024 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు) ప్లస్ 01.10.2024 నుండి లెక్కించని వడ్డీతోపాటుగా** బకాయిల రికవరీ కొరకు" **11-12-2024**న **"ఎక్కడ ఏలా ఉన్నది మరియు "అక్కడ అలాగే ప్రతిపాదికన"** ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించబడును.

వేలం తేది & సమయం : 11.12.2024ను ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గంల. వరకు
ధరావత్తును 09.12.2024న సా. 5.00 గం.లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయాలి

స్థిరాస్తికి సంబంధించి వివరాలు మరియు పూర్తి వివరణ :

లాట్ 1 : 1) పత్రం నెం.1736/02 ఆధారంగా శ్రీమతి ఆర్.లీలా కుమార్ వారి పేరునగల దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ నెం.6-3-900/6 నుండి 9 కలిగిన ఆవరణలోని 1050 చ.గ.లకుగాను 40 చ.గ.ల విస్తీర్ణపు అవిభాజ్య స్థలంతోసహా 100 చ.అ.ల విస్తీర్ణపు సెల్లార్‌లోని ఒక కార్ పార్కింగ్‌తోపాటుగా 1400 చ.అ.ల విస్తీర్ణపు వీరు క్యాస్టిల్ యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.203. **2)** పత్రం నెం.1735/02 ఆధారంగా శ్రీమతి ఆర్.లీలా కుమార్ వారి పేరునగల దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ నెం.6-3-900/6 నుండి 9 కలిగిన ఆవరణలోని 1050 చ.గ.లకుగాను 40 చ.గ.ల విస్తీర్ణపు అవిభాజ్య స్థలంతోసహా 100 చ.అ.ల విస్తీర్ణపు సెల్లార్‌లోని ఒక కార్ పార్కింగ్‌తోపాటుగా 1400 చ.అ.ల విస్తీర్ణపు వీరు క్యాస్టిల్ యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204.

రిజర్వ్ ధర : రూ. 1,89,00,000/- — **ధరావత్తు : రూ. 18,90,000/-**

లాట్ 2 : 1) పత్రం నెం.5881/ 2003 ఆధారంగా శ్రీమతి ఆర్.లీలా కుమారి వారి పేరునగల ఈస్‌మెంట్ మరియు అనుబంధపు హక్కులతోపాటుగా ఉమ్మడి మరియు హమ్మడి హక్కులతోపాటుగా గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు గ్రామంలోని డి.ఓ 7/సి, ఎక 5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌ల వద్దగల 1970 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో నాల్గవ అంతస్తులోని దక్షిణ వైపునగల ఫ్లోర్ ఏరియా 1 తో పాటుగా 1328.13చ.గ.లు లేదా 1110.38చ.మీ.లకుగాను 64 చ.గ.లు లేదా 53.51 చ.మీ.ల విస్తీర్ణపు అవిభక్త, పేర్కొనబడని మరియు విడదీయరాని వాటా భాగం. **2)** పత్రం నెం.5882/ 2003 ఆధారంగా శ్రీమతి ఆర్.లీలా కుమారి వారి పేరునగల ఈస్‌మెంట్ మరియు అనుబంధపు హక్కులతోపాటుగా హమ్మడి మరియు హమ్మడి హక్కులతోపాటుగా గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు గ్రామంలోని డి.ఓ 7/సి, ఎక 5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌ల వద్దగల 1000 చ.అ.లఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో నాల్గవ అంతస్తులోని ఫ్లోర్ ఏరియా 2 తో పాటుగా 1328.13 చ.గ.లు లేదా 1110.38 చ.మీ.లకుగాను 26 చ.గ.లు లేదా 21.74 చ.మీ.ల విస్తీర్ణపు అవిభక్త, పేర్కొనబడని మరియు విడదీయరాని వాటా భాగం. **3)** పత్రం నెం.5880/2003 ఆధారంగా శ్రీమతి ఆర్.లీలా కుమారి వారి పేరునగల ఈస్‌మెంట్ మరియు అనుబంధపు హక్కులతోపాటుగా హమ్మడి మరియు హమ్మడి హక్కులతోపాటుగా గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ [illegible]

రిజర్వ్ ధర : రూ. 2,98,00,000/- — **ధరావత్తు : రూ. 29,80,000/-**

లాట్ 3 : [illegible]

రిజర్వ్ ధర : రూ. 4,06,00,000/- — **ధరావత్తు : రూ. 40,60,000/-**

[illegible]

తేది : 02-11-2024, ప్రదేశం : సికింద్రాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇద్దరు టిఎంసి ఎమ్మెల్యేలపై.. సొంత పార్టీ వారే దాడి

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి)పై ఆ పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇద్దరు టిఎంసి ఎమ్మెల్యేలపై కార్యకర్తలే దాడి చేశారు. రెండు చోట్ల జరిగిన ఈ సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని మినాఖాన్ టిఎంసి ఎమ్మెల్యే ఉషారాణి మోండల్, ఆమె భర్త మృత్యుంజయ్ మోండల్ గురువారం కాళీ మాతా పూజా కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా పార్టీ కార్యకర్తలు దాడి చేశారు. స్థానిక టిఎంసి నాయకుడు ఖలేక్ మొల్లా నేతృత్వంలో సుమారు 30 మంది వ్యక్తులు తమ కాన్వాయ్‌ను అడ్డగించారని ఎమ్మెల్యే ఉషారాణి హరోవా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యకర్తలు తమను కొట్టారన్న ఆరోపణలను ఖండించారు.

కాగా, మరో సంఘటనలో సందేశ్‌ఖలి ఎమ్మెల్యే సుకుమార్ మహతా గురువారం రాత్రి నజత్ నుంచి తిరిగి వస్తుండగా సిములాలా గ్రామంలో కొందరు వ్యక్తులు దాడి చేశారు. స్థానిక బలమైన నేత షేక్ షాజహాన్‌తో సంబంధం ఉన్న పార్టీ కార్యకర్తలు తనపై దాడి చేశారని ఆయన ఆరోపించారు. మరో టిఎంసి నేత అబ్దుల్ కాదర్ మొల్లా మద్దతుదారులు కూడా దాడిలో పాల్గొన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల షాజహాన్ స్థానంలో సందేశ్‌ఖలీ బ్లాక్ ప్రెసిడెంట్‌గా మిజానూర్ రెహమాన్‌ను నియమించిన నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలే ఈ దాడికి కారణమని పేర్కొన్నారు. దీంతో ఈ రెండు సంఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన విద్యార్థుల గోడు పట్టదా..?

- కాకినాడలో వందలాది విద్యార్థులు
- హాస్టల్ సౌకర్యం లేక ఇక్కట్లు
- పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

ఉన్నత చదువుల కోసం జిల్లా కేంద్రం కాకినాడకు వస్తున్న గిరిజన విద్యార్థులకు వసతి కరువైంది. ఇక్కడకు అల్లూరి సీతారామరాజు, ఏలూరు, అనకాపల్లి జిల్లాల నుంచి వందలాదిగా విద్యార్థులు వస్తున్నారు. చదువుకోవడానికి ఆసక్తి ఉన్నా ప్రభుత్వం హాస్టల్స్ సౌకర్యం కల్పించక పోవడంతో అనేకమంది విద్యకు దూరమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సరిపడా వసతి గృహాలను స్థానికంగా నిర్మించాలని గిరిజన విద్యార్థులు కోరుతున్నారు. కాకినాడలో అనేక విద్యాసంస్థలు ఉన్నాయి. జెఎన్‌టియుకెతో పాటు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ), ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ వంటి ప్రముఖ కాలేజీలు ఉన్నాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన సుమారు 20 వేల మందికిపైనే ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారు. వీరితో పాటు గిరిజన గ్రామాల నుంచి ఉన్నత విద్య కోసం సుమారు 500 మంది జిల్లా కేంద్రం కాకినాడకు చదువు కోసం వస్తున్నారు. డిగ్రీ ఇంటర్‌తో పాటు వివిధ కోర్సుల్లో చేరిన వారు ఉన్నారు. అయితే జెఎన్‌టియుకె వద్ద ప్రభుత్వ బాలుర ఎస్‌టి హాస్టల్, కర్ణం గారి జంక్షన్ వద్ద ప్రభుత్వ బాలికల ఎస్‌టి హాస్టల్ ఉన్నా వాటిల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేవు. దీంతో పలువురు విద్యార్థులు ప్రయివేటు హాస్టళ్లలో ఉండాల్సి వస్తుది. స్తోమత లేని అనేకమంది ప్రభుత్వ వసతి గృహాల్లోనే ఉంటున్నారు.

హాస్టల్ ఏర్పాటుపై అనేక సార్లు వినతి

కాకినాడ శివారున ఉన్న జగన్నాథపురం ప్రాంతంలో ఆంధ్ర పాలిటెక్నిక్, ఎంఎస్ఎన్ డిగ్రీ కాలేజ్, ఎంఎస్ఎన్ జూనియర్ కాలేజ్, ఉమెన్స్ జూనియర్, ఉమెన్స్ డిగ్రీ కాలేజీలు ఉండగా వీటిల్లో దాదాపు 6 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే కర్ణంగారు జంక్షన్‌లో ఉన్న హాస్టల్ నుంచి జగన్నాథపురం వరకూ సుమారు 5 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి చదుకోవాల్సి వస్తుందని గిరిజన విద్యార్థులు తెలిపారు. దీంతో సమయం వృధా అవుతుండడమే కాకుండా తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జెఎన్‌టియుకె వద్ద ఉన్న బాలుర హాస్టల్ నుంచి పిఆర్ జూనియర్, డిగ్రీ, ఒకేషనల్, ఐడియల్, సిబిఎన్ వంటి కళాశాలలకు సుమారు 4 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తుంది. జగన్నాథపురం కేంద్రంగా పలు విద్యాసంస్థలు ఉన్న నేపథ్యంలో అక్కడ ఎస్‌టి బాలికల హాస్టల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. గిరిజన ఎస్‌టి బాలికల కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని గతంలో అనేకసార్లు భారత విద్యార్థి పెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. నేరుగా గత కలెక్టర్‌ను కలసి సమస్యలను విన్నవించారు. కానీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. భానుగుడి ప్రాంతంలో ఎస్‌టి బాలుర హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

హిందీ బలవంతంగా రుద్దడానికి తమిళనాడు వ్యతిరేకం: ఉదయ నిధి

చెన్నై: హిందీ భాషకు తమిళనాడు వ్యతిరేకం కాదని, దాన్ని బలవంతంగా రుద్దడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తుందని ఆ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. భాషను రుద్దడానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చినవే ద్రవిడ ఉద్యమాలు అని పేర్కొన్నారు. దక్షిణాది తరహాలో ఉత్తరాది రాష్ట్రాల్లో సినీ పరిశ్రమలు లేకపోవడం పెద్ద లోటని వ్యాఖ్యానించారు. ఒకవేళ ఆయా రాష్ట్రాలు తమ సొంత భాషను రక్షించుకోవడంలో విఫలమైతే.. హిందీ ఆ స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు మనోరమ డెయిలీ గ్రూప్ నిర్వహించిన ఆర్ట్ అండ్ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయవాదం, శాస్త్రీయ దక్పథాన్ని ప్రచారం చేయడానికి ద్రవిడ నాయకులైన అన్నాదురై, కరుణానిధి వంటి వారు తమిళ సాహిత్యాన్ని విస్తృతంగా వినియోగించారని ఉదయనిధి అన్నారు. తద్వారానే ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని గుర్తుచేశారు. సంస్కృతి, భాషాధిపత్యానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన ఉద్యమమే ద్రవిడ ఉద్యమమని పేర్కొన్నారు. 1930ల్లో, 1960ల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడానికి వ్యతిరేకంగా ద్రవిడ ఉద్యమాలు జరిగాయన్నారు. ఇప్పటికీ హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో హిందీని బలవంతంగా రుద్దేందుకు 'జాతీయవాదులు' ప్రయత్నిస్తున్నారని పరోక్షంగా బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. తమిళనాట మొదటి నుంచి రాజకీయ సందేశాలు సినిమాల రూపంలో వెళ్లేవని ఉదయనిధి అన్నారు. దక్షిణాదిలో తమిళ, మలయాళంతో పాటు తెలుగు, కన్నడ సినిమాలు కూడా బాగా ఆడుతున్నాయని చెప్పారు. దక్షిణాది మాదిరి ఉత్తరాదిన సినిమా పరిశ్రమ లేకపోవడంతో అక్కడ హిందీ చిత్రాలే రాజ్యమేలుతున్నాయన్నారు. స్థానిక భాషా చిత్రాల కంటే ఆయా రాష్ట్రాల్లో ఆ సినిమాలకే ఎక్కువ ఆదరణ లభిస్తోందన్నారు. ఆయా రాష్ట్రాలు తమ భాషను కాపాడుకోకపోతే సంస్కృతి, గుర్తింపు దూరమవుతాయని పేర్కొన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నికలు, ఒకే సంస్కృతి, ఒకే మతం రుద్దేందుకు బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. సొంత భాషను, సంస్కృతిని రక్షించుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

మలేరియాతో మంచం పట్టిన కాశీపట్నం

ప్రజాశక్తి -అనంతగిరి (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని కాశీపట్నం గ్రామానికి మలేరియా ప్రబలింది. ఇంటింటా మంచం పట్టిన రోగులు ఉన్నారు. అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కాశీపట్నం సబ్ సెంటర్ కాశీపట్నం గ్రామంలో గత రెండు వారాల నుండి సరైన వైద్య సేవలు అందక మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులతో ప్రతి ఇంటింటా రోగులు ఉన్నారు. వ్యాధులతో బాధపడుతున్న వారిలో రాళ్లపూడి .వెంకటరమణ, సోము దుర్గ, తాడేపుడి. రాజేశ్వరి, జర్ర లక్ష్మి, ఎల్ చంద్రయ్య, ఆర్ .యామని, పి. సింహాచలం, . ప్రశాంతి, ఆర్.సంతోషం, బి.లక్ష్మి, చిన్నలమ్మలతో పాటు పలువురు ఉన్నారు. 60 కుటుంబాలు ఉండగా ప్రతి ఇంటింటికి ఇద్దరు ముగ్గురు చొప్పున విష జ్వరాలతో తోపాటు మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మన్యంలో వలిసె అందాలు కనువిందు

- సెల్ఫీలతో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి- అరకులోయ

పర్యాటక కేంద్రమైన అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో వలిసె పూల అందాలు కనువిందు చేస్తున్నాయి. అక్టోబర్ మొదలుకొని డిసెంబర్ వరకు పర్యాటకుల మదిని దోచుకుంటుంది. ఏజెన్సీ ముఖద్వారం చిలకలగడ్డ ప్రాంతం నుంచి దారి పొడవునా వలిసె పూల అందాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. అక్టోబర్ నెలలో పసుపు పచ్చటి వలిసే పూలతో ఒకపక్క పర్యాటకులను మైమరిపిస్తుంటే, మరోపక్క వెండి మబ్బును తలపించే విధంగా ఉండే పాల సముద్రంలా ఉండే కొండలు పర్యాటకుల మదిని దోచుకుంటున్నాయి. దీంతో అరకును సందర్శించే పర్యాటకులు తీవ్ర అనుభూతికి లోనవుతున్నారు. సహజ ప్రకృతి అందాలకు నిలయమైన అరకులోయ ప్రాంత పర్యాటక కేంద్రాల్లో ఈ సీజన్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెల కొనడంతో దేశ విదేశాల నుంచి పర్యాటకులు వందల వేల సంఖ్యలో ఇక్కడికి తరలి వస్తున్నారు. చూడముచ్చటగా ఉన్న గిరిజన సంస్కతిక మ్యూజియం, పద్మావతి ఉద్యానవన కేంద్రం, బొర్రా గుహలతో పాటు చాపరాయి జలపాతంలో కలగని ఆనందం పచ్చగా పరుచుకొని ఉండే వలసే పూల వనాలు చూపరులను అమీతంగా ఆకట్టుకొని పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తుంది. అల్లూరి ఏజెన్సీలో ఏ పర్యాటకులు సందర్శించిన వలస పూల వనాల్లో కుటుంబ సమేతంగా సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడుతుంటారు.

ఇదిలా ఉండగా, పర్యాటక కేంద్రమైన ఈ ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టక పోవడంతో ఇక్కడికి సందర్శించిన పర్యాటకులు కొంత నిరాశకు గురవుతున్నారు. పర్యాటక శాఖ ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం ఒక వంతు అయితే, వలిసే పంటను ప్రభుత్వం, ఐటీడీఏ రైతులకు ప్రోత్సహించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని గిరిజన వలసే రైతులు తెలిపారు. దీనికి తోడు మన్య ప్రాంతంలో హైవే రోడ్డు పనులు జరుగుతుండటంతో రోడ్డు పక్కన ఉన్న పంట భూములు హైవే రోడ్డులో పోవడంతో వలసే పంట సాగు తగ్గిపోయింది.

అరకులోయ ప్రాంతంలో పెరుగుతున్న పర్యాటకులను దృష్టిలో పెట్టుకొని వలసే పంట సాగుపై గిరిజన రైతులకు ప్రోత్సహించాలని, ఉచితంగా విత్తనాలు రైతులకు పంపిణీ చేస్తే ఈ ప్రాంతం వలసే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా, పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

టిటిడి ఆస్తులను పందేరం చేయొద్దు

- సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను పందేరం చేయవద్దని టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంప్రదాయ బాలికల పాఠశాల ఏర్పాటు పేరిట కంచి మఠానికి అలిపిరి వద్ద ఐదు ఎకరాల స్థలాన్ని ఏడాదికి 1000 రూపాయల లీజుతో ఐదు ఎకరాలకు 5వేల చొప్పున 30 ఏళ్ల పాటు లీజుకు ప్రకటించడం సమంజసమైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కేటాయింపులు చేయడానికి అవకాశం ఉన్నా అత్యంత కీలకమైన స్థానంలో ఉన్న టిటిడి స్థలాలను కంచి మఠానికి 5 ఎకరాలు కేటాయించటం సమంజసం కాదన్నారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని కందారపు మురళి ఆ ప్రకటనలో కోరారు. గతంలో తిరుపతి ఎయిర్ పోర్ట్ వద్ద మెడికల్ కాలేజీ నిర్మిస్తామని ఎకరాల కొద్ది భూములను పొందిన కంచి మఠం వారు ఆ కార్యక్రమాన్ని అమలు చేయకపోవడంతో గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ కేటాయింపును రద్దు చేశారని గుర్తు చేశారు.

అగర్తల - సికింద్రాబాద్ మధ్య వన్ వే ప్రత్యేక రైలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పండగ సీజన్‌లో ప్రయాణికుల అదనపు రద్దీని నియంత్రించేందుకు అగర్తల నుండి సికింద్రాబాద్‌కు వన్ వే ప్రత్యేక రైలును నడపాలని రైల్వే నిర్ణయించింది. ఈ క్రమంలో 05629 అగర్తల – సికింద్రాబాద్ వన్ వే ప్రత్యేక రైలు నవంబర్ 3 ఆదివారం ఉదయం 6.20 గంటలకు అగర్తలలో బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 03.35 గంటలకు దువ్వాడ చేరుకొని మరలా 03.40 గంటలకు బయలుదేరి అదేరోజు సాయంత్రం 16.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో బాలాసోర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, దువ్వాడ మీదుగా ప్రయాణిస్తుంది.

యువత అవినీతికి దూరంగా నడుచుకోవాలి

- దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం మాజీ విసి సత్యనారాయణ

ప్రజాశక్తి-విశాఖపట్నం

యువత అవినీతికి దూరంగా నడుచుకోవాలని, తద్వారా దేశాభివృద్ధి సాధ్యపడుతుందని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ పేర్కొన్నారు. విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని ఏయు విద్య విభాగంలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఇడి, ఎంఇడి విద్యార్థులనుద్దేశించి ఆచార్య వై.సత్యనారాయణ మాట్లాడుతూ, అవినీతికి దూరంగా ఉండటం, అవినీతిని ప్రోత్సహించకపోవడం దేశభక్తిగా నిలుస్తుందని చెప్పారు. నిజాయితీతో మెలగడం వలన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు.

కమల్ హాసన్‌కు రజనీ అభినందన

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. రాజా కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మించారు. ఈ నేపథ్యంలోనే అగ్రకథానాయకుడు రజనీకాంత్‌కోసం చిత్రబృందం స్పెషల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసింది. సినిమా చూసిన వెంటనే ఆయన కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. ప్రత్యేకంగా చిత్రబృందాన్ని కలిసి, టీమ్‌వర్క్‌ని ప్రశంసించారు. నటీనటుల యాక్టింగ్, సినిమా మేకింగ్ బాగుందని చెప్పారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని ఫొటోలను షేర్ చేసింది. 2014లో జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ మరణించిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో 'అమరన్' చిత్రాన్ని తెరకెక్కించారు. వరదరాజన్‌గా శివకార్తికేయన్ నటించగా, భార్య ఇందు రెబెకా జాన్ వర్గీస్ పాత్రలో సాయిపల్లవి నటించారు.

మట్కా ట్రైలర్ విడుదల

వరుణ్‌తేజ్ హీరోగా కరుణకుమార్ దర్శకత్వంలో ఈనెల 14న విడుదల కాబోతున్న చిత్రం 'మట్కా'. వైరా ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీ ఈ ఏడాది నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. గోదావరి జిల్లా బ్యాక్ డ్రాప్‌లో గ్యాంబ్లింగ్, జూదం మెయిన్ థీమ్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంది. ఈ సినిమాలో వరుణ్ సరసన మీనాక్షి చౌదరి నటించారు. బాలీవుడ్ నటి నోరా ఫతే, సలోనితో పాటు నవీన్ చంద్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం. మేకర్లు ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. మూడు విభిన్న గెటప్‌లలో వరుణ్ కనిపించాడు.

'పుష్ప 2'లో శ్రీలీలతో సాంగ్

హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'పుష్ప 2'. డిసెంబర్ 5న విడుదల కానుంది. పుష్పరాజ్‌గా అల్లు అర్జున్, హీరోయిన్ శ్రీ వల్లి పాత్రలో రష్మికా మందన్నా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్ తెరకెక్కించారు. 2021లో విడుదలైన పుష్ప ది రైజ్ కు సీక్వెల్‌గా ఈ సినిమా వస్తోంది. పార్ట్ 2 టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల కూడా ఓ పాటలో నటించబోతున్నట్లుగా సమాచారం.

వెండితెరపై మళ్లీ దేవయాని

టాలీవుడ్‌లో ఒకప్పుడు మంచి నటిగా గుర్తింపు పొందిన హీరోయిన్ దేవయాని. 'సుస్వాగతం' సినిమాలో పవన్‌కళ్యాణ్‌కు జోడీగా ఆమె నటించారు. ఆ తర్వాత శ్రీమతీ వెళ్లొస్తా, చెన్నకేశవరెడ్డి, నాని వంటి చిత్రాల్లో నటించారు. 2001లో పెళ్లయిన తర్వాత ఆమె పెద్దగా సినిమాల్లో నటించలేదు. 2018లో అరవింద సమేత వీరరాఘవ, లవ్‌స్టోరీ మూవీలో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆమె వెండితెరపై కనిపించబోతున్నారు. దర్శన్ ఫిలిమ్స్ పతాకంపై జ్యోతి శివ నిర్మిస్తున్న 'నిళర్కుడై' అనే తమిళ ప్రాజెక్టులో నటించారు. ఈ సినిమా ద్వారా శివ ఆర్ముగం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయన దర్శకుడు కెఎస్ ఆదియమాన్ శిష్యుడు. తెలుగులో బొబ్బిలి వంశం (బాలకృష్ణ) సినిమాకు అదియమాన్ దర్శకత్వం వహించారు.

ఎవడి సినిమాకు వాడే హీరో...

శ్రీ విశాఖరత్న క్రియేషన్స్ ఆధ్వర్యంలో 'ఎవడి సినిమాకు వాడే హీరో' సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాకి నేనే హీరో అనే ట్యాగ్ కూడా ఉంది. పి.ఎ.భాస్కరరావు, పడాల నాగమణి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బోరా లక్ష్మణరెడ్డి, పునేష్ గూడెపు, శ్యామ్‌కుమార్ పి. వేణుమాధవ్, ఎస్ఎస్‌వి ప్రసాద్, సత్యద నరసింహారావు, సతివాడ శ్రీకాంత్ సహకారం అందిస్తున్నారు. ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ దుగ్గివలస దివాకర్. డాక్టర్ కుమార్ నాయక్‌తోపాటుగా పలువురు క్యారెక్టర్ ఆర్టిస్టులు ఈ సినిమాలో పలు పాత్రల్లో నటిస్తున్నారు.

రసకందాయంలో మూడో టెస్ట్

- న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్ 171/9
- జడేజాకు నాలుగు, అశ్విన్‌కు మూడు వికెట్లు

ముంబయి: భారత్–న్యూజిలాండ్ జట్ల మధ్య వాంఖడే స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్ట్ రసకందాయంలో పడింది. శనివారం ఆటముగిసే సమయానికి న్యూజిలాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. దీంతో న్యూజిలాండ్ ప్రస్తుతం కేవలం 143 పరుగుల ఆధిక్యంలో మాత్రమే ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో సత్తాచాటిన భారత స్పిన్నర్లు.. రెండో ఇన్నింగ్స్‌లోనూ రాణించారు. అశ్విన్, రవీంద్ర జడేజా స్పిన్ మయాజాలానికి కివీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. జడేజా 4 వికెట్లు పడగొట్టగా, అశ్విన్ మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆకాష్ దీప్, వాషింగ్టన్ సుందర్ తలా వికెట్ సాధించారు. క్రీజులో మాట్ హెన్రీ(10), ఓ రూర్కే ఉన్నారు. కివీస్ బ్యాటర్లలో విల్ యంగ్(51) అర్ధసెంచరీతో రాణించాడు.

ఓవర్‌నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 86 పరుగులతో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 263 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ రిషబ్ పంత్, శుభమన్ గిల్ అర్ధ సెంచరీలతో రాణించారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పంత్ కేవలం 36 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తి చేశాడు. ఓపెనర్ శుభమన్ గిల్ 90 పరుగులు చేసి సెంచరీకి చేరువలో ఔటయ్యాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీంతో రోహిత్ సేనకు 28 పరుగుల కీలక ఆధిక్యత లభించింది. కివీస్ బౌలర్ అజాజ్ పటేల్ 5 వికెట్లు తీసుకున్నాడు. తొలి రెండు టెస్టుల్లో ఓడి సిరీస్‌ను కోల్పోయిన రోహిత్ సేన ఈ మ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగింది.

స్కోర్‌బోర్డు...

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ : 235

ఇండియా తొలి ఇన్నింగ్స్ : 263

న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్: లాథమ్ (బి)ఆకాశ్‌దీప్ 1, కాన్వే (సి)శుభమన్ (బి)సుందర్ 22, యంగ్ (సి అండ్ బి)అశ్విన్ 51, రచిన్ రవీంద్ర (స్టంప్)పంత్ (బి)అశ్విన్ 4, మిచెల్ (సి)అశ్విన్ (బి)జడేజా 21, బ్లండెల్ (బి)జడేజా 4, ఫిలిప్స్ (బి)అశ్విన్ 26, ఇష్ సోధీ (సి)కోహ్లి (బి)జడేజా 8, హెన్రీ (బి)జడేజా 10, అజాజ్ పటేల్ (బ్యాటింగ్) 7, అదనం 17. (43.3ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 171పరుగులు.

వికెట్ల పతనం: 1/2, 2/39, 3/44, 4/94, 5/100, 6/131, 7/148, 8/150, 9/171

బౌలింగ్: ఆకాశ్‌దీప్ 5-0-10-1, సుందర్ 10-0-30-1, అశ్విన్ 16-0-63-3, జడేజా 12.3-2-52-4.

ఫుట్‌బాల్ ఆటకు అనాస్ గుడ్‌బై

కోల్‌కతా: భారత ఫుట్‌బాల్ జట్టు డిఫెండర్ అనాస్ ఎడతోడికా అంతర్జాతీయ మ్యాచ్‌లకు గుడ్‌బై పలికాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడిం చాడు. తాను రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయమని, సహకరించిన, మద్దతు పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.. కోచ్, సహాయ సిబ్బంది, కుటుంబ సభ్యులు, సహచర ఆటగాళ్లకు కృతజ్ఞతలు అని 37ఏళ్ల అనాస్ పేర్కొన్నాడు. 21 అంతర్జాతీయ మ్యాచుల్లో ప్రాతినిధ్యం వహించి, 172 క్లబ్ మ్యాచులు ఆడిన అనాస్.. ఎక్కడైతే ఫుట్‌బాల్ ఆటను ప్రారంభిం చానో.. అక్కడే(స్వస్థలమైన మలప్పురం) రిటైర్మెంట్ నిర్ణయం ప్రకటించడం గర్వంగా ఉందని తెలిపాడు. 2015లో తొలిసారి ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో అరంగేట్రం చేసి తొలి మ్యాచ్‌లోనే గోల్ కొట్టాడు. ఐఎస్ ఎల్ అగ్రశ్రేణి క్లబ్‌లు మోహన్ బగాన్(2017) జంషెడ్ పూర్(2017-18, 2021-22), కేరళ బ్లాస్టర్స్ (2018-19), ఎటికె(2019-20) తరఫున ఆడాడు. కెరీర్ చివరి మ్యాచ్ 2023-24లో గోకులం కేరళ తరఫున ఆడాడు. 2017లో అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున అరంగేట్రం చేసి కంబోడియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 3-2గోల్స్ తేడాతో గెలుపొందడంలో కీలకపాత్ర పోషించాడు. అలాగే 2017లో సెయింట్ కిట్స్, ట్రై నేషన్ సిరీస్, ఇంటర్ కాంటినెంటల్ కప్‌లను భారత్ గెలుచుకోవడంలో అనాస్ కీలకపాత్ర పోషించాడు.

పట్నా గెలుపు

ప్రొ కబడ్డీ సీజన్-11

హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్-11లో పట్నా పైరెట్స్ విజయం సాధించింది. శనివారం జరిగిన ఉత్కంఠ పోటీలో పట్నా 42-37పాయింట్ల తేడాతో యుపి యోధాస్‌ను చిత్తుచేసింది. ప్రతి పాయింట్‌కు ఇరుజట్లు నువ్వా-నేనా అన్నట్లు పోటీపడ్డాయి. కానీ పట్నా జట్టు సమిష్టిగా రాణించింది. పట్నా జట్టులో దేవాంక్(11), అయాన్(9) రైడ్ పాయింట్లు సాధించగా.. దీపక్(4), శుభమ్(3) ట్యాకిల్స్ పాయింట్లు సాధించాడు. ఇక యుపి యోధా జట్టులో గగన్(9), భరత్(6) రైడ్ పాయింట్లు సాధించగా.. సురేందర్(5), హితేశ్(5) ట్యాకిల్స్‌లో మెరిసారు. మొత్తమ్మీద పట్నా 21 రైడ్ పాయింట్లు సాధించగా.. యుపి 22 ట్యాకిల్ పాయింట్లు సాధించింది. ఇక ట్యాకిల్స్‌లో పట్నా(14), యుపి(9) సాధించాయి. పట్నా జట్టు 4సార్లు యుపి 2సార్లు ప్రత్యర్థి జట్లను ఆలౌట్ చేశాయి.

ఎన్‌ఆర్‌సి తుది ముసాయిదాను బహిరంగపర్చాలి

- సిఎఎ వ్యతిరేక కమిటీ డిమాండ్

గౌహతి : అస్సాంలో జాతీయ పౌరుల పట్టిక (ఎన్‌ఆర్‌సి) ఫైనల్ డ్రాఫ్ట్‌ను బహిరంగపర్చాలని సిఎఎ వ్యతిరేక కమిటీ డిమాండ్ చేసింది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)కు వ్యతిరేకంగా శనివారం గౌహతిలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. కాగా, అస్సాంలో ఎన్‌ఆర్‌సి ఫైనల్ డ్రాఫ్ట్‌ను బహిరంగపర్చాలని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ)కు గతవారంలోనే సిఎఎ వ్యతిరేక కమిటీ లేఖ రాసింది.

పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్ 6ఎ యొక్క రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత అప్‌డేట్ చేసిన ఎన్‌ఆర్‌సిను బహిరంగపర్చకుండా దాచిఉంచడం అవసరం లేదని లేఖలో కమిటీ స్పష్టం చేసింది. అస్సాంలో ఎన్‌ఆర్‌సిను అప్‌డేట్ చేయడానికి దాదాపు రూ.1,602 కోట్లను ఖర్చు చేశారని గుర్తు చేసింది. 1971 మార్చి 25 అనే కటాఫ్ తేదీ ఆధారంగా అప్‌డేట్ చేసిన ఎన్‌ఆర్‌సిను 2019 ఆగస్టు 31 ఆర్‌జిఐకు సమర్పించినా, దురదృష్టవశాత్తూ ఇంకా బహిరంగ పర్చలేదని కమిటీ తన లేఖలో పేర్కొంది. ఆర్‌జిఐకి ఈ లేఖను కమిటీ చైర్మన్ హిరెన్ గోహైన్, చీఫ్ కోఆర్డినేటర్ దేబెన్ తమూలీ పేరుతో రాసారు.

ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్టు హత్య

- యునెస్కో నివేదిక స్పష్టం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2022-23లో ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్టు మరణించాడని, జర్నలిస్టుల హత్యలకు సంబంధించి చాలా కేసులలో శిక్షలు పడటం లేదని యునెస్కో స్పష్టం చేసింది. యుఎన్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) శనివారం నివేదిక విడుదల చేసింది. జర్నలిస్టుల మరణాలు 38 శాతం పెరిగాయని, ఇది ఆందోళనకరమని, దీన్ని ఆపాలని ప్రభుత్వాలను నివేదికలో స్పష్టం చేసింది. '2022-23లో ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్టు నిజాలను వెలికితీస్తున్నందుకు, తమ కీలకమైన పనిని చేస్తున్నందుకు చంపబడ్డాడు' అని యునెస్కో డైరెక్టరు జనరల్ ఆడ్రీ అజౌలే తెలిపారు. ఈ నేరాలు తగ్గేలా మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆమె ప్రపంచ దేశాలను కోరారు. 2022-23లో సంఘర్షణలను కవర్ చేస్తూ మరణించిన వారిలో స్థానిక జర్నలిస్టులు 86 శాతం ఉన్నారు. 2023లో పాలస్తీనాలో అత్యధిక కేసులు నమోదయ్యాయి. 24 మంది జర్నలిస్టులు విధినిర్వహణలో మరణించారు. గతేడాది అక్టోబరు నుండి గాజా, ఇజ్రాయెల్, లెబనాన్‌లలో మరణించిన జర్నలిస్టుల సంఖ్య 135 కంటే ఎక్కువ. ఇజ్రాయెల్ అధికారులు గాజాలో అల్ జజీరా జర్నలిస్టులు పలువురిని హత్య చేశారు. వీరిని హమాస్ అనుబంధ సంస్థలుగా వారు ఆరోపించారు. '2022-23లో హత్యకు గురైన జర్నలిస్టుల్లో 14 మంది మహిళలు. కనీసం ఐదుగురు 15-24 మధ్య వయసులో ఉన్నవారే మరణించారు. 2006 నుంచి యునెస్కో గుర్తించిన 85 శాతం కేసులు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయి. జర్నలిస్టులను రక్షించడానికి, ప్రపంచ వ్యాప్తంగా మీడియా ఉద్యోగులపై నేరాలను పరిశోధించి, విచారించడానికి ప్రభుత్వాలు 'అత్యవసర చర్యలు తీసుకోవాలి' అని యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ పిలుపునిచ్చారు.

రుషికొండ పేలస్‌లోని అధునాతన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

పి-4తో అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

కోసం రూ.860 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం కూడలిలో శనివారం రహదారి గుంతల పనుల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.76 వేల కోట్ల విలువైన జాతీయ రహదారి పనులు రెండున్నరేళ్లలో పూర్తి కానున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏర్పడిన ప్రమాదకర గుంతలను తమ ప్రభుత్వం పూడ్చుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో సిమెంట్ రోడ్డులేని ఊరు ఉండదన్నారు. వచ్చే ఐదేళ్లలో మరో రూ.72 వేల కోట్లతో రైల్వే స్టేషన్లు, కొత్త రైల్వే లైన్లు వంటి పనులు పూర్తి చేస్తామన్నారు. నక్కపల్లి ప్రాంతంలో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు మిట్టల్ ముందుకొచ్చారని తెలిపారు. గ్రామాల్లో పంటలు, వనరుల ఆధారంగా చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. డ్రోన్లతో పంట పొలాలకు పురుగు మందులు జల్లడానికి డ్వాక్రా మహిళలకు డ్రోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. 175 ఇండస్ట్రియల్ పార్కుల్లో స్థానికులను ప్రోత్సహిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. పరిశ్రమాధిపతులు కల్పించే ఉపాధిని బట్టి వారికి ప్రోత్సాహకాలు పెంచి ఇస్తున్నామన్నారు. బాలికలపై అత్యాచారం చేసిన వారికి, ఆ రోజే చివరి రోజు అయ్యేలా చట్టాలు ఉంటాయని హెచ్చరించారు.

రుషికొండపై సిఎం ఏమన్నారంటే....

'రుషికొండపై జగన్ ప్రభుత్వం చేసిన పేలస్ నిర్మాణం అత్యంత ఖరీదైన ప్రయోగం. రూ.500 కోట్లతో ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయొచ్చు. రుషికొండపై నిర్మాణాలు చూస్తే నాకే ఆశ్చర్యం వేసింది. ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగాను. ఇలాంటి భవంతులెక్కడా లేవు. అమెరికాలోని వైట్‌హౌస్‌లోనూ ఇక్కడి కారిడార్ లేదు. సాలార్‌జంగ్ మ్యూజియం, ఫలక్‌నుమా పేలస్ అన్నీ రుషికొండ దగ్గర దిగదుడుపే. కానీ, ఇది దేనికి ఉపయోగపడుతుందో నాకైతే అర్థం కాలేదు. ప్రణాళిక లేకుండా నిర్మాణాలు జరిగాయి. రుషికొండపైకి త్వరలో ప్రజలను అనుమతించి చర్చ పెడతాం. ఈ చర్చ అభిప్రాయం కోసం కాదు.. చర్యల కోసం. ప్రజలేం శిక్ష వేస్తారు.. మా ప్రభుత్వం ఏం శిక్ష విధించాలి అనే విషయంపై ఆలోచిస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. విశాఖలోని రుషికొండపై ఏపి టూరిజం ఆధ్వర్యాన గత ప్రభుత్వం ఆధ్వర్యాన నిర్మించిన ఏడు భవనాలను శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకూ ఆయన పరిశీలించారు. కాలినడకన తిరుగుతూ కట్టడాలను చూసి ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. భవనాల పర్యటన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భోగవిలాసాలు, వ్యక్తిగత స్వార్థం కోసం జగన్ ఈ నిర్మాణం చేశారంటూ విమర్శించారు. తనతో సహా ఎవ్వరినీ అక్కడ అడుగుపెట్టనివ్వలేదన్నారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఈ నిర్మాణం చేశారని తెలిపారు. తనను విలేకరులకు ఏమైనా ప్రశ్నలుంటే రుషికొండపైనే వేయాలని, సమస్యల గురించి అడగొద్దని చంద్రబాబు డిక్టేట్ చేశారు. దీంతో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ప్రశ్నించాలని చూసిన విలేకరులకు నిరాశ ఎదురైంది.

సిఎం వెంట మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, జనార్ధన్‌రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

లెబనాన్‌పై తాజా దాడుల్లో 52 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

సుస్థిరత, స్వాంతన, పునర్నిర్మాణం వంటి అంశాలేవీ ఈ ప్రతిపాదనల్లో వుండడం లేదని హమాస్ సీనియర్ అధికారి బాసెమ్ నయీమ్ విమర్శించారు.

దీటుగా బదులిస్తాం: ఖమేనీ

తాజాగా ఇజ్రాయిల్ జరిపిన దాడికి దీటుగా బదులిస్తామనిఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమణపూర్తి దాడులు అంతకంతూ విస్తరించి, పశ్చిమాసియా ప్రాంత యుద్ధంగా దీనిని మార్చాలని అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. ఖమేని ప్రసంగ వీడియోను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. దాడి ఎప్పుడు చేసేది వెల్లడించలేదు.

దక్షిణ ఇజ్రాయిల్‌లో ఎర్ర సముద్రం తీరంలో ఇలట్ రిసార్ట్‌పై నాలుగు డ్రోన్ దాడులు జరిపినట్లు ఇరాక్‌లోని సంకీర్ణ గ్రూపులు ప్రకటించాయి. కీలకమైన లక్ష్యాలపైనే దాడి చేసినట్లు పేర్కొన్నాయి.

గాజా దాడుల్లో 20మంది మృతి

ఉత్తర గాజాలో చిక్కుకున్న 4వేల మంది గర్భిణులు

గాజాలో శనివారం తెల్లవారుజాము నుండి జరిగిన దాడుల్లో 20మంది మరణించారు. దాడుల తర్వాత విధ్వంసం చాలా తీవ్రంగా వుందని అక్కడి మీడియా బృందాలు పేర్కొన్నాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో 20మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ సైనికులు అదుపులోకి తీసుకున్నారు.

మరోపక్క ఉత్తర గాజా దిగ్బంధనం ఇప్పటికి గత నాలుగు వారాలుగా కొనసాగుతోంది. దాదాపు నాలుగు వేల మంది గర్భిణులు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయారని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి (యుఎన్‌ఎఫ్‌పిఎ) పేర్కొంది.

క్యూబాపై దిగ్బంధనం తొలగించాల్సిందే!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీలో ఓటింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత వుంది. ఆంక్షల మూలంగా క్యూబా తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీనికి తోడు హరికేన్ ఆస్కార్ బీభత్సం ప్రధాన ఆదాయ వనరు అయిన పర్యాటకాన్ని దెబ్బతీసింది. ఆంక్షల వల్ల మందులు, ఆహార కొరత వెంటాడుతోంది. ప్రతి ఏటా తీర్మానాన్ని ఆమోదించడానికి ముందు జనరల్ అసెంబ్లీలో రెండు రోజులపాటు చర్చ జరుగుతుంది. ఈ ఏడాది క్యూబా ఎదుర్కొంటున్న తీవ్రమైన ఒత్తిళ్ళ దృష్ట్యా అనూహ్యమైన రీతిలో పెద్ద సంఖ్యలో ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. ఈ తీర్మానాన్ని ఎందుకు ఆమోదించాల్సి వుందో 59మంది కారణాలు చెప్పారు. దాదాపు 30 అంతర్జాతీయ సంస్థలు లేదా కూటములు కూడా ఇవే అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. వీటిల్లో జి-77, ఆసియాన్, సెలాక్, ఒఐసి, నామ్, కారికామ్ వంటి గ్రూపులు వున్నాయి. అంతర్జాతీయ చట్టాన్ని క్యూబన్ల మానవ హక్కులను ఉల్లంఘిస్తూ అమలు చేస్తున్న ఈ ఆంక్షలను చాలా మంది తీవ్రంగా నిరసించారు. క్యూబాను తీవ్రవాద దేశంగా పేర్కొనడాన్ని ఖండించారు. ఇవన్నీ కలిసి క్యూబా అబివృద్ధిని దెబ్బ తీస్తున్నాయన్నారు. పేద దేశాల మధ్య సహకారం వుండాలని, బహుళ ధృవ ప్రపంచం నెలకొనాలని పలువురు ఉద్బోధించారు. మరికొంతమంది కరోనా సమయంలో క్యూబా అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఇదిలావుండగా, క్యూబాకు మద్దతుగా, ఆంక్షలను వ్యతిరేకిస్తూ హక్కుల కార్యకర్తలు, సంస్థలు వాషింగ్టన్, న్యూయార్క్, లాస్ ఏంజెల్స్, చికాగో వంటి ప్రధాన నగరాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. క్యూబాకు మద్దతు ప్రకటించిన వెంటనే అర్జెంటీనా విదేశాంగ మంత్రి పదవి పోయింది. మితవాద అధ్యక్షుడు జేవియర్ మిలై ఆమెను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మంకీపాక్స్ లక్షణాలతో తిరుచ్చికి వచ్చిన వ్యక్తి

- ఐసొలేషన్ వార్డుకు తరలింపు

తిరుచ్చి: షార్జా నుండి వచ్చిన 32ఏళ్ల వ్యక్తి ఎంపాక్స్ లక్షణాలతో బాధపడుతుండడంతో తిరుచ్చి ప్రభుత్వాసుపత్రిలో ఐసొలేషన్ వార్డులో వుంచారు. గురువారం తెల్లవారు జామున ఎయిర్ ఇండియా విమానంలో వచ్చిన ఆ వ్యక్తి షార్జాలో ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నాడని అధికారులు తెలిపారు. స్వల్పంగానే లక్షణాలు కనిపిస్తున్నాయని, ఆ వ్యక్తి నమూనాలను సేకరించి చెన్నైకు పరీక్షల నిమిత్తం పంపినట్లు పేర్కొన్నారు. ఇంకా ఫలితాలు రావాల్సి వుందన్నారు. అప్పటివరకు ఐసొలేషన్‌లో వుంచుతామని తెలిపారు.

ఇదిలా వుండగా కాంగో, రువాండాల్లో 50వేల మందికి మంకీ పాక్స్ (ఎంపాక్స్) వ్యాక్సినేషన్‌ను అందజేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) చీఫ్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 60లక్షల డోసులు అందుబాటులో వుంటాయని చెప్పారు. ఇప్పటివరకు ఆఫ్రికాలో 1100మందికి పైగా ఎంపాక్స్‌తో మరణించారు. జనవరి నుండి 48వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. మెజారిటీ మరణాలు కాంగోలో సంభవించాయి. దీంతో గత నెలలో ఇక్కడ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను చేపట్టారు.

ఒడిషాలో రోడ్డు ప్రమాదం

- ఆరుగురి మృతి

భువనేశ్వర్ : ఒడిషాలోని సుందర్‌ఘర్ జిల్లాలో శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. హేమగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గైకనపాలి ప్రాంతంలో నిలిపి ఉన్న ట్రక్కును ప్రయాణికులతో వెళ్తున్న వ్యాన్ వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. దట్టంగా ఉన్న పొగమంచు కారణంగా ప్రమాదం సంభవించి ఉండవచ్చునని చెప్పారు. మృతుల్ని జిల్లాలోని కందగోడ, సమర్పింద గ్రామాలకు చెందిన వారుగా గుర్తించారు. గాయపడిన వారిని సమీపంలోని స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు అధికారి తెలిపారు. బాధితులంతా కళాకారులు. ఒక సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించిన అనంతరం తమ ఇళ్లకు తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానికులు రోడ్డుపై ఆందోళనకు దిగారు.

అమెరికాలో కాల్పులు

- ఇద్దరు మృతి, ఆరుగురికి గాయాలు

ఓర్లాండో : అమెరికాలో శుక్రవారం తెల్లవారుజామున డౌన్‌టౌన్ ఓర్లాండోలో హాలోవీన్ వేడుకల సందర్భంగా వచ్చిన సమూహంపై ఒక యువకుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఇద్దరు మృతి చెందగా, ఆరుగురు గాయపడ్డారు. హాలోవీన్ ఉత్సవాల కోసం వందలాది మంది గుమిగూడిన ఏడు వేర్వేరు క్లబ్‌లతో కూడిన నైట్‌లైఫ్ ప్రాంతం వెలుపల కాల్పులు జరిగాయి. జైలెన్ డ్వేన్ ఎడ్గార్ అనే 17 ఏళ్ల యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు 2023లో గ్రాండ్ చోరీ కేసులో ఒకసారి అరెస్టయ్యాడని పోలీసులు తెలిపారు.

రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో విషవాయువు లీక్

(మొదటిపేజీ తరువాయి)

విషమంగా ఉన్న నలుగురిని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితులంతా మహిళలే.

ఎవరికీ ప్రాణహాని లేదు : కలెక్టర్

నిజాంపట్నం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికీ ప్రాణహాని లేదన్నారు. బాధితుల వైద్యానికి అయ్యే ఖర్చంతా ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని తెలిపారు. సమీపంలోని వైద్యశాలల వైద్యులు, సిబ్బందిని అక్కడికి పిలిపించారు. ప్రమాద దుర్ఘటనపై విచారణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పోలీసులూ దర్యాప్తు చేస్తారని తెలిపారు. ఆయన వెంట జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిసిహెచ్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషుబాబు, రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి, తహశీల్దార్ షాకీర్ పాష, ఎంపిడిఒ నర్రా నాగలక్ష్మి ఉన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో

కార్గోపై నీలినీడలు

- విశాఖ పోర్టుకు వచ్చే క్రూడ్ ఆయిల్ నౌకలకు ఆటంకం
- పెరుగుతున్న రవాణా ఖర్చులు, సమయం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

పాలస్తీనాపై ఇజ్రాయిల్ భీకర దాడులు, ఏకపక్ష యుద్ధం నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఆంక్షల వల్ల సముద్ర రవాణా ఖర్చులు పెరిగాయి. సూయజ్ కెనాల్ మూసివేతతో చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండడంతో మన దేశ క్రూడ్ ఆయిల్ దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖర్చు, సమయం పెరుగుతోంది. విశాఖ పోర్టుకు సముద్ర మార్గం ద్వారా గల్ఫ్ దేశాల నుంచి నిత్యం దిగుమతి అయ్యే క్రూడ్ ఆయిల్‌పై ఈ ప్రభావం తీవ్రంగా ఉంది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) పర్షియన్ దేశాల నుంచి నౌకల (ట్యాంకర్ల)లో క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుని ఇక్కడి పెట్రోల్, ఆయిల్ ఉత్పత్తులు తయారు చేస్తోంది. అందుకుగాను హెచ్‌పిసిఎల్‌కు నేరుగా విశాఖ పోర్టు నుంచి పైప్‌లైన్ కూడా ఉంది. విశాఖ పోర్టుకు గల్ఫ్ దేశాలైన ఇరాన్, ఇరాక్, సౌదీ, ఇతర పర్షియన్ దేశాల నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతి అవుతోంది. పర్షియన్ దేశాల నుంచి సూయజ్ కాలువ మీదుగా క్రూడ్ ఆయిల్‌తో ఒక భారీ నౌక మన దేశానికి వచ్చేందుకు గతంలో 12 రోజులు పట్టేది. ప్రస్తుతం సూయజ్ కాలువపై యుద్ధ వాతావరణ ప్రభావంతో ఈ మార్గంలో ఆంక్షల వల్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండడంతో 24 రోజులు పడుతోంది. 2023 అక్టోబర్ 7 నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధానికి దిగింది. కొద్ది నెలల నుంచీ సూయిజ్ కాలువ వైపుగా రవాణాకు ఆటంకాలు తీవ్రమయ్యాయి. చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండడంతో క్రూడ్ ఆయిల్ దిగుమతికి లాజిస్టిక్ ఖర్చులు పెరిగిపోతున్నాయంటూ హెచ్‌పిసిఎల్ ప్రతినిధులు ఇటీవల పోర్టు ఉన్నతాధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

వందల నాటికల్ మైళ్ల దూరం నుంచీ దేశంలోకి...

ఇరాన్, ఇరాక్, సౌదీ నుంచి విశాఖకుగానీ, దేశంలోని వివిధ పోర్టులకుగానీ క్రూడ్ ట్యాంకర్లు (షిప్‌లు) సూయిజ్ కాలువ గుండా దేశీయ సముద్ర జలాల్లోకి వచ్చేవి. కొన్ని నెలలుగా కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గంలో అంటే అరేబియా మహాసముద్రం నుంచి బంగాళాఖాతంలోకి ప్రవేశించి దేశీయ సముద్ర జలాల్లోకి షిప్‌లు రావాల్సి వస్తోంది. ఇలా వందల నాటికల్ మైళ్ల చుట్టూ తిరిగి వచ్చే సరికి సరుకు రవాణా ఆలస్యమవుతోంది. ఖర్చు కూడా పెరుగుతోంది. మనదేశం అత్యధికంగా ఇంధన అవసరాల కోసం గల్ఫ్ దేశాలపై ఆధారపడుతోంది. విశాఖ కేంద్రంగా హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ఇటీవలే ఆరు మిలియన్ టన్నుల సామర్థ్యం నుంచి పది మిలియన్ టన్నులకు విస్తరించింది. స్టోరేజీ కోసం ప్రత్యేక రిఫైనరీ హెచ్‌పిసిఎల్‌లో ఉంది. ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వులు దేశంలో రెండు ఉన్నాయి. వాటిలో ఈస్ట్‌కోస్ట్ విశాఖలో, వెస్ట్‌కోస్ట్ బెంగళూరులో ఉన్నాయి. అండర్ గ్రౌండ్ క్రూడ్ స్టోరేజీ వీటిలో ఉంది. ఇక్కడ 1.3 మిలియన్ టన్నుల చొప్పున స్టోర్ చేస్తారు. ఇది దేశీయ అవసరాలకు ఏ మూలకూ చాలదని హెచ్‌పిసిఎల్, పోర్టు అధికారులు చెబుతున్నారు. ఇది కేవలం పది రోజుల్లోనే ఖాళీ అయిపోతుందని, తర్వాత మరలా రావాల్సిందేనని అంటున్నారు. ఈ నేపథ్యంలో గల్ఫ్‌లోనూ యుద్ధ వాతావరణం కొనసాగడంతో కార్గోపై నీలినీడలు అలముకుంటున్నాయి.



అమిత్‌షాపై ఆరోపణలు

అసంబద్ధం, నిరాధారం

- కెనడా మంత్రి వ్యాఖ్యలను ఖండించిన భారత్
- హై కమిషన్ అధికారికి సమన్లు

న్యూఢిల్లీ : తమ దేశంలో ఖలిస్తాన్ వేర్పాటువాదుల హత్య వెనుక కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రమేయం ఉన్నదంటూ కెనడా చేసిన ఆరోపణలపై భారత్ నిరసన వ్యక్తం చేసింది. కెనడా హై కమిషన్‌కు చెందిన అధికారిని పిలిపించి తన నిరసన తెలియజేసింది. దౌత్యపరమైన నోట్‌ను అందించింది. ఈ వివరాలను విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కెనడా జాతీయ భద్రత స్టాండింగ్ కమిటీ సభ్యులను ఉద్దేశించి కెనడా డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మారిసన్ చేసిన వ్యాఖ్యలను భారత ప్రభుత్వం తీవ్ర పదజాలంతో నిరసిస్తున్నట్లు నోట్‌లో తెలియజేసినట్లు జైస్వాల్ తెలిపారు. కేంద్ర హోం మంత్రిని ఉద్దేశించి చేసిన అసంబద్ధమైన, నిరాధారమైన ఆరోపణలపై ఆ నోట్‌లో తీవ్ర నిరసన వ్యక్తం చేశామని చెప్పారు. అలాగే, ఈ నోట్‌లో అమిత్‌షాపై ఆరోపణలు అసంబద్ధంగా ఉన్నాయని, వాటికి ఆధారాలేమీ లేవని భారత్ స్పష్టం చేసినట్లు చెప్పారు. అలాగే, కెనడాలోని భారత అధికారులపై కెనడా ప్రభుత్వం ఆడియో, వీడియో నిఘా వేయడాన్ని భారత్ తప్పుపట్టినట్లు తెలిపారు. ఇది దౌత్యపరమైన ఒప్పందాలను 'ఖచ్చితంగా ఉల్లంగించడం'గా జైస్వాల్ అభివర్ణించారు.

నిజానికి, భారత్‌ను అప్రదిష్టపాలు చేసేందుకు, ఇతర దేశాలలో పలుచన చేసేందుకు ఉద్దేశించిన వ్యూహంలో భాగంగానే కెనడా ఇలాంటి నిరాధారమైన ఆరోపణలను అంతర్జాతీయ మీడియాకు లీక్ చేస్తోందని జైస్వాల్ మండిపడ్డారు. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన చర్యలు ద్వైపాక్షిక సంబంధాలకు తీవ్ర పరిణామాలను కలిగిస్తాయని చెప్పారు.

ఆ రూ.1.36 లక్షల కోట్లు ఇవ్వండి

- కేంద్రాన్ని కోరిన జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్

రాంచీ : తమ రాష్ట్రానికి అందాల్సిన బకాయిలు వెంటనే అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కోరారు. వాటి ఆలస్యం కారణంగా తమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాకు చేతులు జోడించి అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటించనున్న నేపథ్యంలో సోరెన్ ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు చేశారు. అలాగే ప్రధానికి రాసిన లేఖను పంచుకున్నారు. 'ప్రధాన మంత్రి, హోంమంత్రి రాష్ట్రానికి వస్తున్నారు. జార్ఖండ్‌కు రూ.1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలను క్లియర్ చేయాలని మరోసారి చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రానికి ఈ మొత్తం చాలా కీలకం. బిజెపి ఎంపిలు సైతం బకాయిలు వచ్చేందుకు కృషి చేయాలి' అని పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధానికి రాసిన లేఖను సైతం పోస్టు చేశారు. ప్రధానికి రాసిన లేఖలో.. 'బొగ్గు కంపెనీల నుంచి మాకు రూ.1.36 లక్షల కోట్లు రావాలి. చట్ట నిబంధనలు, న్యాయపరమైన ప్రకటనలు ఉన్నప్పటికీ బొగ్గు కంపెనీలు ఎటువంటి చెల్లింపులు చేయడం లేదు. రాష్ట్రం లేవనెత్తిన న్యాయమైన డిమాండ్ చెల్లింపులో ఈ జాప్యం ప్రజలకు కోలుకోని నష్టాన్ని కలిగిస్తోంది' అని పేర్కొన్నారు. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

రిపబ్లిక్ డే ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షులు?

న్యూఢిల్లీ : వచ్చే ఏడాది రిపబ్లిక్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా ఇండోనేషియా నూతన అధ్యక్షులు ప్రాబోవో సుబైంతో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు. ఇండోనేషియాలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వంతో భారత బలమైన బంధాలను నిర్మించడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. త్వరలోనే ఈ మేరకు ఆయనకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆహ్వానం పంపనుంది. అలాగే బ్రెజిల్‌లో ఈ నెలాఖరున జరిగే జి-20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ, ప్రాబోవో మధ్య సమావేశానికి సన్నాహాలు జరుగుతున్నాయని కూడా కేంద్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఇండోనేషియా అధ్యక్షులుగా అక్టోబర్ నెలలోనే ప్రాబోవో ప్రమాణస్వీకారం చేశారు. భారత రిపబ్లిక్ డే వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షులు పాల్గొనడం ఇదే మొదటిసారి కాదు. 1950లో భారత్ తొలిసారిగా నిర్వహించిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఇండోనేషియా తొలి అధ్యక్షులు సుకర్ణో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2011లో అప్పటి ఇండోనేషియా అధ్యక్షులు సుసిలో బాంబాంగ్ యుధోయోనే పాల్గొన్నారు. 2018లో అన్ని ఆసియాన్ దేశాల నాయకులతో కలిసి అప్పటి ఇండోనేషియా అధ్యక్షులు విడోడో రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరయ్యారు.

చట్ట ఉల్లంఘనగా చెప్పలేం

- అమెరికా ఆంక్షలపై విదేశాంగశాఖ

న్యూఢిల్లీ: పందొమ్మిది భారతీయ కంపెనీలపైన, ఇద్దరు వ్యక్తులపైన అమెరికా విధించిన ఆంక్షలు ఈ దేశ చట్టాలను ఉల్లంఘించడం లేదని కేంద్రం పేర్కొంది. అయితే, ఇటువంటి వాటి విషయంలో సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరముందని తెలిపింది. అంతే తప్ప అమెరికా ఆంక్షలను ఖండించే సాహసం మోడీ ప్రభుత్వం చేయలేకపోయింది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాపై తాము పెట్టిన ఆంక్షలను భారత్ ఉల్లంఘించినందునే 19 భారతీయ ప్రైవేట్ కంపెనీలపై ఆంక్షలు విధించామని అమెరికా తన చర్యను సమర్థించుకుంటోంది భారత్‌తో బాటు ఇతర దేశాలకు చెందిన 400 కంపెనీలపైనా ఇదే విధమైన ఆంక్షలు విధించింది. భారత విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఎగుమతి నియంత్రణ నిబంధనలపై కంపెనీలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. భారతీయ కంపెనీలను అమెరికా లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. 2023 నవంబరులో భారతీయ కంపెనీలపై నిషేధం విధించింది. అమెరికా ఆంక్షలను భారత్‌తోపాటు చైనా, మలేషియా, థాయిలాండ్, తుర్క్‌మెనిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సహా పలు దేశాల కంపెనీలపైన, వ్యక్తులపైన విధించింది. సిక్కు నాయకుడు గురు పట్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికా గడ్డపై కుట్ర జరిగిందని, ఆ కుట్రలో భారత్ హోం మంత్రి పాత్ర ఉందని అమెరికా కొంత కాలంగా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ కంపెనీలపై తాజా ఆంక్షలను అమెరికా ప్రకటించింది.

'యురేనియం' వద్దు!

(మొదటిపేజీ తరువాయి)

వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గాంధీ, అంబేద్కర్‌ల చిత్రపటాలు చూపిస్తూ యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. దీంతో మూడు గంటలసేపు వాహనాలు ఎక్కడికక్కడే కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్ వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. సోమవారం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. జడ్‌పిటిసి సభ్యులు కిట్టు,నెల్లిబండ, బంటుపల్లి, కరివేముల, తెర్నేకల్, కప్పట్రాళ్ల, కోటకొండ, బండపల్లి, బేతపల్లి, చెల్లెల చెలిమల, మాదాపురం, జిల్లేడు బుడకల, మాచాపురం గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భవిష్యత్తు అంధకారం : ఎమ్మెల్యే

ధర్నాలో ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ 2017లోనే ప్రజలను మభ్యపెట్టి కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ పరిధిలో యురేనియం పరిశోధనలకు తొమ్మిది బోర్ల తవ్వకాలు చేపట్టారన్నారు. యురేనియం తవ్వకాలు చేపడితే కాలుష్యంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. పచ్చని పొలాలు బీడువారుతాయన్నారు. ఫ్యాక్షనిజంతో కుదేలైన ఈ మండల ప్రజలు ఇప్పుడిప్పుడే హంద్రీనీవా కాలువల ద్వారా పొలాలను, పండ్ల తోటలను సాగు చేసుకుని ప్రశాంత జీవనం గడుపుతున్నారని, పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని తెలిపారు. యురేనియం తవ్వకాలతో వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యురేనియం తవ్వకాలపై అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

క్షమించు తల్లీ ...!

(మొదటిపేజీ తరువాయి)

నిర్ధారించుకున్న తరువాత అక్కడే పూడ్చిపెట్టి ఏమీ తెలియనట్టు ఇంటికి వెళ్లిపోయాడు. పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడు సుశాంత్ పోలీసుల అదుపులో ఉన్నాడు. ఎస్‌పి సుబ్బరాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. తిరుపతి ఆర్డీవో, వడమాలపేట తహశీల్దార్ పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు.

పది లక్షల ఆర్థిక సాయం : సిఎం ప్రకటన

ఈ అమానుష కాండపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర హోంమంత్రి బాధిత కుటుంబానికి ఈ మొత్తాన్ని అందజేస్తారని అధికారులు తెలిపారు.

పునరావృతం కాకుండా చూడండి : సిపిఎం

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం, ఐదెకరాల పొలం, ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు.

మహిళలకు రక్షణ లేదు : రోజా

ఆంధ్రాలో మహిళలకు రక్షణ లేదని మాజీ మంత్రి ఆర్‌కె రోజా మండిపడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ప్రభుత్వం స్పందించాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ప్రజాసంఘాల కొవ్వొత్తుల ప్రదర్శన

అమానుష కాండకు నిరసనగా తిరుపతిలోని పుత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్‌ఎఫ్‌ఐ, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా నిందితున్ని విచారించి కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పి సాయిలక్ష్మి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఇద్దరికి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి, సిఐటియు నేతలు వెంకటేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు వినోద్, నరేంద్ర, హర్షద్, గణేష్ పాల్గొన్నారు.

మీకోసం

క్యాలీఫ్లవర్ ఉడికిన తర్వాత కూడా తెల్లగా ఉండాలంటే దానిలో రెండు స్పూన్ల పాలు కలపాలి.

జీవన సౌరభం

అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉండడం జీవిత లక్ష్యం కాదు. అవకాశాలను కల్పించుకోవడమే కర్తవ్యం కావాలి.

తెలుగు

స్వచ్ఛమైన తెలుగు
అందమైన తెలుగు
శుభకరమైన తెలుగు
మాతృభాష తెలుగు
తల్లిపాల వంటి తెలుగు
గర్వపడే భాష తెలుగు
అందరూ ఇష్టపడే భాష
తెలుగు
సత్యమైన భాష తెలుగు
అమ్మ ఒడిలో నేర్చుకున్న
తెలుగు
సులభంగా ఉండే తెలుగు
లక్షణమైన తెలుగు
విలక్షణమైన తెలుగు
ఇదే మన అందరి తెలుగు

- ఎస్.కె.మన్హ
6వ తరగతి, అరవింద మోడల్ స్కూలు, మంగళగిరి.

తమాషా చూడండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన పదాలకు సమాన అర్థాలు ఇచ్చే పదాలను గళ్లల్లో రాయండి. తమాషా ఏంటంటే.. ఆ మూడు పదాలు అడ్డం నిలువు ఒకేలా ఉంటాయి మరి. ట్రై చేయండి చూద్దాం.

ఏనుగు	గ		
అలనాటి నటి		ము	
ఓ కూరగాయ			

నేను గీసిన బొమ్మ

గాదె రామ్‌తేజిత్‌రెడ్డి,
6వ తరగతి,
అరవింద హైస్కూల్,
కుంచనపల్లి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అందరి బంధువయా..!

'భాషలు వేరైనా, మతములు వేరైనా మనమంతా భారతీయులం' అన్న మాటలు అక్షర సత్యం చేస్తున్నాడు తమిళనాడు వెల్లూరుకు చెందిన మహ్మద్ షబీర్. ఆటోడ్రైవరుగా కొద్ది మొత్తం సంపాదనతోనే కుటుంబాన్ని పోషిస్తున్న షబీర్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, అసోం, తదితర రాష్ట్రాల నుంచి వెల్లూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు రక్తదానం అందిస్తున్నాడు. అనాథ బాలికలను సంరక్షిస్తున్నాడు. ఊరుకాని ఊరిలో ప్రాణాలు ఒదిలిన రోగులకు అంత్యక్రియలు చేస్తున్నాడు. ఇంకా అనేక సేవాకార్యక్రమాల ద్వారా అందరి బంధువు అనిపించుకుంటున్నాడు.

వెల్లూరులో చాలా కీలకమైన ప్రాంతం అరియూర్. అక్కడి ప్రభుత్వాసుపత్రికి ఉత్తరాది నుంచి అనేకమంది రోగులు వస్తారు. 'వారికి భాష రాదు. వైద్యం కోసమే వస్తారు. వారంతా పేదలే. చికిత్స కోసం తెచ్చుకున్న కొద్దిమొత్తం వైద్య ఖర్చులకు ఏమాత్రం చాలవు. వారిలో అత్యవసర చికిత్సలు కావాల్సిన వారికే మేము సాయం అందిస్తాం' అంటున్నాడు షబీర్. సాదాసీదాగా ఉండే ఈ 39 ఏళ్ల ఆటోడ్రైవరు, ఆటోస్టాండులో ఒక కంటితో ప్యాసింజర్లను, మరో కంటితో రక్తదానం కోసం తన ఫోనుకు వచ్చే సందేశాలను చూస్తుంటాడు. 'రక్తదానం చేయడం వల్ల రోగి ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు.. పడకపోవచ్చు.. కానీ ఆ క్షణంలో రోగి బంధువుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుంది. రోగికి బతుకు మీద ఆశ కలుగుతుంది' అంటున్న షబీర్ గ్రాడ్యుయేషన్ చేశాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆటోడ్రైవరుగా స్థిరపడ్డాడు.

ఇలా మొదలైంది ..!

2013 నుంచి ఆటో నడుపుతున్న షబీర్ జీవితంలో జరిగిన ఓ సంఘటన అతన్ని సేవామార్గం వైపు నడిపింది. షబీర్ తండ్రి అన్సర్ కిడ్నీ వ్యాధిగ్రస్తుడు. వెల్లూరు ఆస్పత్రిలోనే చేర్పించారు. డయాలసిస్ చేయించుకోవాల్సిన తప్పనిసరి పరిస్థితుల్లో అన్సర్‌కి రక్తం ఎక్కించాల్సి వచ్చింది. 'నాన్నకి రక్తం ఎక్కించేందుకు ఎంతో ప్రయత్నించాను. కానీ దాతలు ఎక్కడా దొరకలేదు. సకాలంలో రక్తం ఎక్కించక పోవడంతో వారం రోజుల్లోనే నాన్న చనిపోయాడు. ఆ షాక్ నుండి నేను చాలా రోజులు కోలుకోలేదు' అని చెబుతున్నప్పుడు షబీర్ కళ్లు చెమ్మగిల్లాయి. తండ్రిని కోల్పోయిన షబీర్, ఆ ఏడాది నుండే రక్తదానాన్ని ప్రోత్సహించాడు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న రోగుల కోసం రక్తదానం చేయడం ప్రారంభించాడు. ఈ సేవాప్రస్థానంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మిత్రులతో కలిసి 2019లో 'నాట్టిగల్' ట్రస్టును కూడా ప్రారంభించాడు. ఇప్పుడు ఈ ట్రస్టు ద్వారానే సేవలు చేస్తున్నాడు.

లాక్‌డౌన్ కాలంలో..

'ప్రతి రోజూ రకరకాల ఆస్పత్రుల నుండి మాకు పది ఫోన్‌కాల్స్ వస్తాయి. వాటిలో అత్యవసరమైన కేసులను పరిశీలించి సేవలు అందిస్తాం. అయితే కోవిడ్ సమయంలో మా సేవలు మరో రూపం తీసుకున్నాయి' అని ఆనాటి సంఘటనను షబీర్ గుర్తు చేసుకున్నాడు. 2020లో పశ్చిమ బెంగాల్ నుండి ఓ కుటుంబం క్యాన్సర్ చికిత్స కోసం వెల్లూరుకి వచ్చింది. భార్యకి వైద్యం చేయించడం కోసం భర్త ఊర్లో ఉన్న ఇంటిని అమ్మేందుకు వెళ్లాడు. ఈలోపే ఆమె చనిపోయింది. వెంట తన కూతురు మాత్రమే ఉంది. ఈ విషయం షబీర్‌కి తెలిసింది. 'ఆ సందర్భంలో మృతదేహం పక్కన రోదిస్తున్న కూతురుని చూసి, నాకు ఏడుపు ఆగలేదు. ఎక్కడ నుండో వచ్చారు. ఇప్పుడు ఆ భర్త ఇక్కడికి రాలేదు. తల్లి శవాన్ని దహనం చేసే డబ్బులు ఆ పిల్ల దగ్గర లేవు. తనకి ధైర్యం చెబుతూ, వాళ్ల అమ్మ అంత్యక్రియలు నేనే చేస్తానని చెప్పాను. ఆ కార్యక్రమాన్నంతా ఆ పిల్ల వీడియోలో తండ్రికి చూపించింది. అతను ఏదో మాట్లాడుతున్నాడు. నాకు అర్థం కాలేదు. కానీ భాష కంటే నాకు అతని కృతజ్ఞాతా భావం బాగా అర్థమైంది' అంటున్న షబీర్ అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు చేయడం ఇప్పటికీ కొనసాగిస్తున్నాడు.

మరిన్ని సేవలు..

అనాథ శరణాలయంలో ఉన్న ఓ ఐదుగురు బాలికల సంరక్షణను కూడా షబీర్ తన భుజాలమీద వేసుకున్నాడు. ఇక్కడితో తన సేవలు ముగిసిపోలేదు. ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకున్న ట్రాన్స్‌జెండర్లకు తన వంతు సాయం చేస్తానని ప్రకటించాడు. మతిస్థిమితం లేక వీధుల్లో తిరుగుతున్న వారి సమాచారాలు సేకరించి, కుటుంబ సభ్యుల చెంతకు చేరుస్తున్నాడు.

ఒక సాధారణ ఆటోడ్రైవరు ఇంత సేవాప్రస్థానం కొనసాగించడం ఆషామాషీ కాదు.. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, ఆర్థికంగా ఇబ్బందిపడుతూ తోటివారికి సాయం చేయాలన్న గట్టి పట్టుదల ఉన్న షబీర్ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అతని సేవల్లో భాగం కావాలనుకుంటే 93617 19520 నెంబరుకు ఫోను చేసి, అతనితో మాట్లాడవచ్చు.

సీతాఫలంతో ఎన్నో ప్రయోజనాలు

సీతాఫలం.. రుచికరమైనది మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం దగ్గర నుండి రోగ నిరోధక శక్తిని పెంచడం, జీర్ణక్రియకు సహాయపడటం వరకు ఈ పండు పోషక శక్తికి కేంద్రంగా ఉంది.

పోషకాలు పుష్కలం : సీతాఫలంలో విటమిన్ 'సి', విటమిన్ 'ఎ', ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచడానికి, వివిధ వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడానికి 'సి' విటమిన్ సహాయపడుతుంది. మంచి దృష్టి, చర్మ ఆరోగ్యానికి విటమిన్ 'ఎ' అవసరం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ సహాయపడుతుంది.

గుండె ఆరోగ్యం : సీతాఫలంను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండులో సంతృప్త కొవ్వులు తక్కువగా ఉంటాయి. ఇది గుండెకు అనుకూలమైన ఆహారంగా మారుతుంది. ఇందులోని పొటాషియం కంటెంట్ రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అదనంగా, ఫైబర్ కంటెంట్ చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది.

చర్మ ఆరోగ్యానికి మేలు : సీతాఫలంలో విటమిన్ 'ఎ' పుష్కలంగా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా, యవ్వనంగా ఉంచడానికి ఇది ఎంతో సహాయపడుతుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68